RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



29 జూన్ 2025 ఆదివారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:26

# పీజేఆర్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్






**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా.. మూడు ప్రాంతాలుగా విభజించి రాష్ట్రం సమ్మిళిత, సమగ్రాభివృద్ధి సాధించడానికి సంబంధించిన విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9 వ తేదీలోపు విడుదల చేయనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరి సహకారం ఉండాలని విజ్ఞప్తి చేశారు. గచ్చిబౌలి కూడలిలో ఆరు లేన్లతో నిర్మించిన దివంగత పి జనార్ధన్ రెడ్డి ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణను మూడు ప్రాంతాలుగా.. ఓఆర్ఆర్ లోపలి భాగంలో కోర్ అర్బన్‌గా, ఓఆర్ఆర్ అవతలి నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు సెమీ-అర్బన్‌గా, రీజినల్ రింగ్ రోడ్డు అవతలి భాగంలో గ్రామీణ ప్రాంతంగా విభజించి, ప్రాంతాల వారిగా ప్రణాళికా బద్ధమైన అభివృద్ధితో ముందుకు వెళతాం.

ఓఆర్ఆర్ ఆవలివైపున 30 వేల ఎకరాల్లో ప్రపంచ శ్రేణి భారత్ ఫ్యూచర్ సిటీని ప్రతిపాదించాం. ఇందులో క్రీడలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, నాన్-పొల్యూటెడ్ ఫార్మా రంగాలను అభివృద్ధి పరుస్తాం. ఫ్యూచర్ సిటీలో పచ్చదనం కోసం దాదాపు 15 వేల ఎకరాల్లో పార్కులను, మిగతా ప్రాంతంలో మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.

వాయు కాలుష్యంతో ఢిల్లీ, విపరీతమైన ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు, వర్షాలొస్తే వరదలతో చెన్నై నగరాలు అతలాకుతమవుతున్న పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకోవలసిన అవసరం ఉంది. హైదరాబాద్‌ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో పనిచేస్తున్నాం.

నగరంలో కాలుష్యం నివారించాలన్న లక్ష్యంతోనే ఎలక్ట్రిక్ వాహనాలపై రిజిస్ట్రేషన్ పన్నులను పూర్తిగా రద్దు చేశాం. జంట నగరాల్లో తిరుగుతున్న 3 వేల ఆర్టీసీ బస్సులను ఓఆర్ఆర్ బయటి ప్రాంతాలకు తరలించి వాటి స్థానంలో వచ్చే ఏడాది లోపు 3 వేల ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తెస్తున్నాం.

కాలుష్యాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో అనేక విధాలుగా పనిచేస్తున్నాం. నాలాలు, చెరువులు కబ్జాలు చేశారు. నీరుండాల్సిన చోట అపార్ట్‌మెంట్లు వెలువడంతో నీరు రోడ్లపైకి వస్తోంది. అందుకే నాలాలు, చెరువుల ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాం.

దీన్ని కొందరు రాజకీయం చేసి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు. అభివృద్ధిలో అందరూ కలిసి రావాలి. ఆ మధ్య కాలంలో ఎన్-కన్వెన్షన్ కూల్చివేసిన సందర్భంగా సినీనటుడు నాగార్జున గారు ముందుకొచ్చి 2 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి చెరువును అభివృద్ధి పరచడానికి సహకరిస్తామని చెప్పారు. కబ్జాలకు గురైన బతుకమ్మ కుంట 6 ఎకరాలను కాపాడగలిగాం.

జంట నగరాల అభివృద్ధికి దివంగత పీజేఆర్ అందించిన సేవలు ప్రజల్లో చిరస్మరణీయంగా గుర్తుండిపోతాయి. 1.2 కోట్ల జంట నగరాల ప్రజల దాహార్తి తీరిందంటే అది పీజేఆర్‌నాయకత్వంలో జరిగిన పోరాటాల ఫలితమే. అలాంటి పీజేఆర్ పేరును ఫ్లైఓవర్‌కు పెట్టుకోవడం ఎంతో సముచితం.

గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి ప్రపంచంలోనే ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో 85 కంపెనీలు హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయి. లక్షలాది మంది యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాయి. లక్షలాది మందికి ఉపాధి కల్పించాలన్న సంకల్పంతోనే 2.8 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడులను సాధించాం.

ఈ నగరాన్ని మరింత గొప్ప నగరంగా తీర్చిదిద్దాలి. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు. ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది.

2028 వరకు రాజకీయాలను పక్కన పెడుతాం. అభివృద్ధికి అందరూ సహకరించాలి.

ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , ప్రజా ప్రతినిధులు అనిల్ కుమార్ యాదవ్ , అరికెపూడి గాంధీ , ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి , అద్దంకి దయాకర్ గారు, బల్మూరు వెంకట్ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లతో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ ఫ్లైఓవర్‌కు దివంగత పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేసినందుకు వారి కుమార్తె విజయారెడ్డి గారితో పాటు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉద్యోగులకు త్వరలోనే నూతన ఆరోగ్య పథకం

### ఉద్యోగ జేఏసీ నేతలతో మంత్రి దామోదర



రాష్ట్రంలోని ఉద్యోగులకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ అతి త్వరలోనే నూతన ఆరోగ్య పథకాన్ని అమల్లోకి తేనున్నట్టుగా తెలిపారు. శనివారం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి సారథ్యంలో జేఏసీ నాయకులు రమేష్ పాక, ఎం.రాధ, బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, తదితరులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదరకు లచ్చిరెడ్డి పలు విషయాలను వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఉద్యోగికి క్యాష్ లెస్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని కోరారు. గతంలోనే జేఏసీ పక్షాన ఇదే పథకానికి సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను తమరికి అందచేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సరైన ఆరోగ్య పథకం అమల్లో లేదన్నారు. దీంతో ఉద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టుగా చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన డిప్యూటీ తహశీల్దార్ రాజేష్ ఖన్నా ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయి ఆస్పత్రిలో చేరడంతో అతడి కుటుంబం పడిన ఇబ్బందులను మంత్రికి లచ్చిరెడ్డి వివరించారు. జేఏసీ నాయకులుగా తాము రాజేష్ ఖన్నాకు అందించిన చేయూత గురించి మంత్రికి చెప్పారు. రాష్ట్రంలోని ఏ ఉద్యోగికి కూడా రాజేష్ ఖన్నా లాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే తక్షణమే నూతన ఆరోగ్య పథకాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెట్టి అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో త్వరలోనే ఉద్యోగులకు సరికొత్త విధానంతో ఆరోగ్య పథకాన్ని అందుబాటులోకి తెస్తున్నట్టుగా ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ఏ ఒక ఉద్యోగి బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండదన్నారు. గతంలో జేఏసీ ఏ పథకాన్ని అయితే కావాలని కోరిందో.. అదే త్వరలోనే అందుబాటులోకి రాబోతుందన్నారు.

## అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం

### హాస్యాస్పదం, సిగ్గుచేటు: కెటిఆర్



హైదరాబాద్ జూన్ 28 : అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదం, సిగ్గుచేటు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. రూ.5 భోజనం 'అన్నపూర్ణ' పథకం పేరు మార్చడంపై మండిపడ్డారు. ఢిల్లీ బాసులకు విధేయత కోసం వాళ్ల పేరును మార్చుకోవచ్చు కదా? అని ఎద్దేవా చేశారు. వాళ్ల పేరును రాజీవ్ లేదా జవహర్ గా ఎందుకు మార్చుకోకూడదు? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చాక ఈ అర్థరహిత చర్యలన్నింటినీ రద్దు చేస్తాం అని కెటిఆర్ పేర్కొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం

## డా. వకుళాభరణం అధ్యక్షతన.... కృష్ణయ్య నేతృత్వంలో బీసీ రౌండ్‌టేబుల్ సమావేశం

### 90 బీసీ సంఘాలు ఏకగ్రీవ తీర్మానాలతో డిమాండ్



హైదరాబాద్-నాంపల్లి జూన్ 28 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు హైదరాబాద్ లక్డీకపూల్‌లోని హెూటల్ అశోక్‌లోబిసి కమిషన్ మాజీ చర్మైన్ డా. వకుళాభరణం అధ్యక్షత శనివారం బీసీ అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది %వవ% సమావీశానికి మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్, సామాజిక శాస్త్రవేత్త నరగోని, వివిధ రాజకీయ పార్టి లు, 90 బీసీ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత మాత్రమే గ్రామ%-%నగర స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలన్న డిమాండ్‌ను 90 బీసీ కుల సంఘాల ప్రతినిధులు తీర్మానాల రూపంలో సమర్థించారు.ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు %=%. కృష్ణయ్య నేతృత్వం వహించగా, తెలంగాణ బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షత వహించారు. %వవ% సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ "బీసీలకు రాజ్యాంగబద్ధంగా హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ం ఇప్పటివరకు రాష్ట్రపతిని కలిసేందుకు ఒక్క అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని కూడ పంపలేదు. ఇది ప్రభుత్వ వైఖరిపై బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది," అన్నారు."ఈ దశలో గవర్నర్ కార్యాలయం తక్షణంగా స్పందించాలి. రాష్ట్రపతికి బిల్లుల సమాచారాన్ని వివరించడంతో పాటు ప్రజల అభిప్రాయాన్ని చేరవేయాలి. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా హైకోర్టు మార్గదర్శకాలను అనుసరించి ం తగిన డేటా, కమిషన్ నివేదికల తర్వాతే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాలని డిమాండ్ చేస్తాం.

ప్రభుత్వం మోసం చేస్తే ం మండల కార్యాలయాల వద్ద నిరసనలు చేస్తాం, ఎన్నికల ప్రచారం నిలిపేస్తాం. అవసరమైతే ఎమ్మెల్యేలు ఊర్లలో తిరగలేని పరిస్థితులు తలెత్తుతాయి," అని హెచ్చరించారు.అనంతరం మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "బీసీ జనాభా రాష్ట్రంలో 50 శాతం మించినా, ప్రాతినిధ్యం లేకుండా కొనసాగుతున్న తీరును ఎదుర్కోవాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగంలోని 243-%ఐ(6), 243-ు%(6) ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలవ్వాలి. ఇది అధికారమిత్రుల కృప కాదని, న్యాయమైన హక్కని గుర్తించాలి," అన్నారు. సామాజిక శాస్త్రవేత్త నరగోని మాట్లాడుతూ "బీసీలను స్థానిక ఎన్నికల వ్యవస్థ నుంచి దూరంగా ఉంచడం మాత్రమే కాకుండా ం కోట్లాది ఓటర్ల అభిమతాన్ని తక్కువ చేయడమే. రాష్ట్రంలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఉన్న బీసీ వర్గాలకు చెందిన నేతలు కూడా మౌనంగా ఉండటం బాధాకరం. ఈప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా బీసీలు తీవ్ర ఆగ్రహంలో ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిని గమనించి తక్షణంగా చర్యలు తీసుకోవాలి, లేదంటే ఇది సామాజిక స్థిరత్వాన్ని దెబ్బతీసే పరిస్థితులకు దారితీయొచ్చు," అని పేర్కొన్నారు. సభాధ్యక్షుడు డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం కమిషన్ నివేదికలు, గణాంక ఆధారాలు లేకుండా బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యపడదు. అయినా ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత చూపలేదు. బిల్లులను రాష్ట్రపతికి పంపినట్టు చెప్పి ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేస్తోంది. ఇది పూర్తిగా బీసీల హక్కులపై ఆటపడే చర్య," అన్నారు."ఈ పరిస్థితుల్లో బీసీ సంఘాల ప్రతినిధులతో కూడిన బృందం గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించనుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లిఖితపూర్వకంగా వినతిని అందించి, రిజర్వేషన్ల అమలుపై తక్షణ నిర్ణయం కోరనున్నాం. రాష్ట్రపతిని కలిసేందుకు అఖిలపక్ష బృందాన్ని ఏర్పాటు చేయాలన్న తీర్మానం కూడా ఈ సమావేశంలో ఆమోదించబడింది," అని స్పష్టం చేశారు.

ఈ క్రింది తీర్మానాలను సమావీవ్యం ఏకగ్రీవంగా తీర్మానించింది.

1. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లులపై తక్షణ నిర్ణయం వచ్చేలా గవర్నర్ కార్యాలయం తగిన చర్యలు తీసుకోవాలి.

2. రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ నివేదికలు, గణాంకాలు సిద్ధం చేసి 42 శాతం రిజర్వేషన్ల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలి.

3. ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే ం బీసీ సంఘాలు మండల, జిల్లా స్థాయిలో నిరసన కార్యక్రమాలు, ప్రచార నిర్బంధాలు ప్రారంభిస్తాయి. ఎన్నికల బహిష్కరణ అంశాన్ని సైతం పరిగణనలోకి తీసుకుంటాయి.

ఈసమావేశం లో ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలా వెంకటేష్, బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.రాజేం దర్, బిసి ఫ్రంట్ రాష్ట్ర అద్యక్షులు గొర్లె మల్లేష్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జి.అనం తయ్య,బిసిసేన రాష్ట్ర అద్యక్షులు బార్క కృష్ణ, బీసి అసంఘటిత కార్మికుల సంఘం రాష్ట్ర అద్యక్షులు చిక్కుడు బాలయ్య ముదిరాజ్ ,రాజు నేత, మణికంఠ, రామకృష్ణ, సతీష్, రామ్మూర్తి, జగన్మో హన్,షాద్నగర్ నియోజకవర్గం బిసి సేన మహిళా సంఘం అధ్యక్షులు బాస వరలక్ష్మి ,ప్రదాన కార్య దర్శి సౌజన్య,శారద, జయ,శ్రీనివాస్, విజయ చందర్, సాగర్, తిరుమలగిరి అశోక్, నారాయణ, శివకుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

29 జూన్ 2025 ఆదివారం

## విదేశీ విశ్వవిద్యాలయాలతో విద్యకు ముప్పు?

ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఐదు విశ్వవిద్యాలయాలు జాతీయ విద్యావిధానం 2020కి అనుగుణంగా, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు 2023 ప్రకారం భారతదేశంలో క్యాంపస్‌లను స్థాపించడానికి సిద్ధమవుతున్నందున, భారతీయ ఉన్నత విద్యలో పరివర్తనాత్మక మార్పు జరుగుతోంది. ఇల్లినాయిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యూనివర్శిటీ ఆఫ్ లివర్‌పూల్, విక్టోరియా యూనివర్శిటీ, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్శిటీ, ఇన్‌స్టిట్యూట్ యూరోపియో డి డిజైన్ (ఇటలీ) 2026- 2027 మధ్య కార్యకలాపాలను ప్రారంభించనున్నారు.యుజిసి ఆమోదం పొందిన మొదటి విదేశీ విశ్వవిద్యాలయంగా 2025 ఆగస్టులో గురుగ్రామ్ క్యాంపస్‌ను ప్రారంభించనున్నది సౌతాంప్టన్ విశ్వవిద్యాలయం. ఈ విదేశీ క్యాంపస్‌లు భారతదేశ విద్యారంగాన్ని మెరుగుపరుస్తాయా లేదా దాని ఉన్నత విద్యా వ్యవస్థకు ముప్పు కలిగిస్తాయా అని మేధావుల్లో చర్చకు దారితీసింది. భారతీయ విద్యార్థులకు విదేశీ విశ్వవిద్యాలయాల రాక గణనీయమైన ప్రయోజనాలను హామీ ఇస్తున్నది. అగ్రశ్రేణి సంస్థలు అధిక -నాణ్యతగల పాఠ్యాంశాలు, ప్రపంచ బోధనా పద్ధతులు, పరిశోధన అవకాశాలను అందించగలవు. భారత దేశంలో ప్రపంచస్థాయి ఉన్నతవిద్యాసంస్థల కొరతను పరిష్కరిస్తాయి. ప్రస్తుతం ఐఐటిలు, ఐఐఎంలు వంటి ఉన్నత సంస్థలు మాత్రమే ప్రపంచవ్యాప్తంగా పోటీపడుతున్నాయి. విద్యార్థులు విదేశాలలో చదువుకోవడం కంటే తక్కువ ఖర్చుతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన డిగ్రీలను పొందగలుగుతారు. ఆర్థిక భారాన్ని తగ్గిస్తారు, 2022లో 6,50,000 మంది భారతీయ విద్యార్థులు విదేశాలలో చదువుతున్నందున రూ. 1.3 లక్షల కోట్ల వార్షిక ప్రవాహాన్ని నివారిస్తారు. ఈ క్యాంపస్‌లు 2022లో దాదాపు 1 మిలియన్ భారతీయ విద్యార్థులు విదేశాల్లో చదువుతున్నందున మేధోవలస కూడా అరికట్టగలవు. 2024 నాటికి 80 బిలియన్ల డాలర్లకు చేరుకుంటాయని అంచనా వేయబడిన ఆర్థిక వనరులను నిలుపుకోగలవు. ఐఐటి ఢిల్లీ క్వీన్స్‌ల్యాండ్ విశ్వవిద్యాలయంతో భాగస్వామ్యం వంటి సహకార కార్యక్రమాలు ఆవిష్కరణను ప్రోత్సహిస్తాయని భావిస్తున్నారు. గుజరాత్‌లోని జిఐఎఫ్‌టి సిటీ వంటి కేంద్రాలు పన్ను మినహాయింపులు అందిస్తూ డీకిన్ విశ్వవిద్యాలయం వంటి సంస్థలు ఆకర్షిస్తున్నాయి. అంతేకాకుండా, విదేశీ విశ్వవిద్యాలయాలు అంతర్జాతీయ అధ్యాపకులు, పరిశ్రమ- సమలేఖన కార్యక్రమాలను అందించడం ద్వారా, ప్రపంచ మార్కెట్లకు విద్యార్థులను సిద్ధం చేయడం ద్వారా ఉపాధిని పెంచుతాయి. ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ప్రపంచస్థాయి విద్యను కోరుకునే భారతీయ విద్యార్థులకు ఇది గేమ్- ఛేంజర్. అయితే, విద్య పరిరక్షణ నేతలు, విమర్శకులు సంభావ్య ప్రమాదాల గురించి హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు రూ. 10,000, రూ. 50,000తో పోలిస్తే సంవత్సరానికి రూ. 10 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు అంచనా వేయబడిన అధిక ట్యూషన్ ఫీజులు సంపన్న విద్యార్థులకు ప్రాప్యతను పరిమితం చేస్తాయి, ప్రాథమిక, ఉన్నత విద్యను పొందేందుకు చాలా మంది కష్టపడుతున్న దేశంలో అసమానతలను తీవ్రతరం చేస్తాయి. స్కాలర్ షిప్‌లు లేదా నిశ్చయాత్మక చర్యలు లేకుండా వరుసగా 25.9%, 21.2% నమోదు రేట్లు కలిగిన షెడ్యూల్డ్ కులాలు, తెగలు వంటి అట్టడుగు వర్గాలు ఉన్నత విద్యకు దూరమవుతారు. భారతదేశంలోని విదేశీ క్యాంపస్‌లు దేశీయంగా ప్రతిభను, అలాగే వనరులను నిలుపుకునే సామర్థ్యాన్ని నొక్కి చెబుతున్నాయి. అయితే, భారతదేశంలో 40 మిలియన్ల ఉన్నత విద్య విద్యార్థులు కొంత భాగాన్ని మాత్రమే అందించే వాటి పరిమితి స్థాయి వాటి ప్రభావాన్ని పరిమితం చేయవచ్చు. భారతదేశంలో విదేశీ విశ్వవిద్యాలయాల విజయం వ్యూహాత్మక నియంత్రణపై ఆధారపడి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. నష్టాలను తగ్గించడానికి, ప్రభుత్వం అవసరాల ఆధారిత స్కాలర్‌షిప్‌లను అమలు చేయాలి. పెరిగిన నిధులతో ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయాలి. ఉన్నత స్థాయి విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యా అంతరాలను పరిష్కరించడం కూడా చాలా కీలకం. విదేశీ విశ్వవిద్యాలయాల ప్రవేశం అంతర్గతంగా ముప్పు కాదు కానీ జాగ్రత్తగా పర్యవేక్షణ అవసరం. సరైన విధానాలతో ఇది భారతీయ ఉన్నత విద్యను ప్రపంచ కేంద్రంగా మార్చగలదు. భారతదేశం ఈ విద్యాపరమైన కూడలిలో ఉన్నందున, రాబోయే సంవత్సరాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయి.

## యాదవులను అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి.

### యాదవ ఆత్మగౌరవర్యాలీ.

### జాతీయ బీసీ సంఘం కార్యదర్శి. నేటివ్ ఇండియన్ ఫోరం జాతీయ అధ్యక్షులు జి బీరయ్య యాదవ్.డిమాండ్.



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 28(ప్రజాబలం)**వికారాబాద్ జిల్లా:మోమిన్ పేట/యాదవ కులస్తులైన ముకుట్ మ ని యాదవ్, సంత్ సింగ్ యాదవ్ అనే ఇద్దరిని ఉత్తరప్రదేశ్ ఇటావా జిల్లాలో ని దాదాపూ ర్ గ్రామ బ్రాహ్మణులు తీవ్రంగా హింసించిన వారిని కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, నేటివ్ ఇండియన్ ఫోరం జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం మోమినిపేట మండలంలోని యాదవులతో మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య, మాజీ సర్పంచ్ మానేయ యాదవుల ఆధ్వర్యంలో ఒగ్గు కళాకారుల చేత డోలు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీతో పాత బస్టాండ్ వరకు యాదవులను అవమాన పరిచిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీరయ్య యాదవ్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లో యాదవులు అధిక సంఖ్యలో ఉన్నా కూడా బ్రాహ్మణ వర్గాలు యాదవుల మీద దాడులకు పాల్పడడం ధర్మం మీద దాడి చేయడం అన్నారు. బ్రాహ్మణులారా యాదవులను జాగ్రత్తగా అర్థం చేసుకొని గమనించండి యాదవులు చరిత్రహీనులు కారు చరిత్ర సృష్టిస్తారు. సనాతన హిందూ ధర్మం భ్రష్టు పట్టేందుకు బ్రాహ్మణులే కారణ మన్నారు.యాదవులు, భాగవత పురాణం ఆలపిస్తూ ప్రజలకు వివరించడం నేరమా అని ఆయన బ్రాహ్మణ కులాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేల్కొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి హిందూపైన ఉందన్నారు. ఇప్పటికైనా హిందూ సమాజం మేల్కొని అగ్రవర్ణ బ్రాహ్మణుల దుర్మార్గపు పనిని సామాజిక వర్గంతో పాటు ,హిందూ సమాజం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు బ్రాహ్మణుల కంటే మొదటి పూజారు లు యాదవులే అన్నారు అనంతరం ఆయన యాదవుల చేత కానుంచి మేము మా కులదేవతలైన, మల్లన్న స్వామి, బీరప్ప స్వామి ఎల్లమ్మ తల్లి, మైసమ్మ తల్లి వంటి దేవతలను పూజిస్తూ, ఇకనుంచి మేము ఎలాంటి శుభకార్యాలైన తప్ప బ్రాహ్మణులను పిలవమని ప్రతిజ్ఞ చేయించారు.మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య, మానయ్య యాదవులు మాట్లాడుతూ ఇప్పటికైనా యాదవులు చైతన్యవంతులై ఇలాంటి అనాగరిక చర్యలు ఎవరు చేసిన సహించే ప్రసక్తి లేదన్నారు. ఇలాంటి సంఘటనకు బాధ్యులైన వారిని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్, కఠినంగా శిక్షించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు యాదగిరి యాదవ్, బీసీ నాయకులు సాయిలు యాదవ్, మాజీ సర్పంచులు రాజశేఖర్ మాజీ ఎంపిటిసి చంద్రయ్య పెద్ద గొల్ల మల్లయ్య,అంజయ్య, ఆంజనేయులు, కంది శీను, మల్లయ్య ఎంకేపల్లి, రాజయ్య,మానయ్య సెంట్రింగ్, అంజయ్య, బిచ్చయ్య, శ్రీనివాస్, ప్రదీప్ యాదవ్,నాగన్న మల్లేష్ యాదవ్, అంజి, పాపయ్య,ఆయా గ్రామాల యాదవ సంఘం అధ్యక్షులు, యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తప్పుడు సమాచారాన్ని బయటపెట్టడం: భారతదేశంలో ఇస్లామోఫోబియా కథనాల వెనక నిజం

అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు మరియు న్యాయవాద సమూహాల నుండి భారతదేశం లో ఇస్లామోఫోబియా పెరుగుతోంధనే ఆరోపణలతో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర పరిశీలనలోకి వచ్చింది. ఈ వాదనలలో చాలా వాటిని నిశితంగా పరిశీలిస్తే, ఆశ్చర్యం, తప్పుడు సమాచారం మరియు కొన్నిసార్లు ఉద్దేశపూర్వక వక్రీకరణ యొక్క పునరావృత నమూనా కనిపిస్తుంది, వీటిని తరచుగా అధికారిక డేటా, వాస్తవ తనిఖీదారులు మరియు భారతదేశ స్వతంత్ర న్యాయవ్యవస్థ మాత్రమే ఎదుర్కొంటాయి.

జనవరి 2024లో, మానవ హక్కుల దృష్టి పత్రిక, తన దక్షిణాసియా బులెటిన్‌లో ఉత్తరప్రదేశ్‌లో ఒక ముస్లిం యువకుడు తన విశ్వాసం కోసం దాడి చేయబడ్డాడని చూపించే వీడియోను ప్రస్తావించింది. ఈ వీడియో వైరల్ అయింది మరియు అనేక అంతర్జాతీయ మీడియా సంస్థలు దీనిని ఉదహరించాయి. అయితే, ఆల్ట్ న్యూస్‌లోని ఫ్యాక్ట్-చెకర్లు ఈ ఫుటేజ్‌ను 2022లో జరిగిన ఒక రోడ్డు ఘర్షణ సంఘటనగా గుర్తించారు, దానికి ఎటువంటి మతపరమైన ఉద్దేశ్యం లేదు. ఉత్తరప్రదేశ్ పోలీసులు మతపరమైన కోణాన్ని తోసిపుచ్చుతూ అధికారిక ప్రకటన విడుదల చేశారు మరియు తప్పుదారి పట్టించే శీర్షికలతో వీడియోను వ్యాప్తి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలను బూమ్ లైవ్, ఇండియా టుడే ఫ్యాక్ట్ చెక్ మరియు పిఐబి ఫ్యాక్ట్ చెక్ ఫ్లాగ్ చేశాయి, ఇటువంటి కంటెంట్‌ను బహిర్గతం చేశాయి.

భారతదేశ చట్టపరమైన చట్రం లౌకికవాదానికి దృఢంగా కట్టుబడి ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15 మరియు 25 చట్టం ముందు సమానత్వాన్ని మరియు స్వేచ్ఛగా మతాన్ని ప్రకటించే, ఆచరించే మరియు ప్రచారం చేసే హక్కును హామీ ఇస్తున్నాయి. బాధితులకు పరిహారం చెల్లించాలని నిర్దేశించడం, స్వతంత్ర దర్యాప్తులకు ఆదేశించడం మరియు ద్వేషపూరిత ప్రసంగానికి శిక్ష విధించడం వంటి మత ఘర్షణలకు సంబంధించిన విషయాలలో న్యాయవ్యవస్థ నిరంతరం జోక్యం చేసుకుంటోంది. 2023లో, ఢిల్లీ హైకోర్టు, స్టేట్ వర్సెస్ అంకిత్ శర్మ కేసులో, 2020 అల్లర్ల సమయంలో హత్యకు పాల్పడినట్లు తేలిన వారికి జీవిత ఖైదులను సమర్థించింది, ఇందులో పాల్గొన్న వారి మతపరమైన గుర్తింపులతో సంబంధం లేకుండా బలమైన తీర్పులు ఇవ్వడానికి న్యాయవ్యవస్థ వెనుకాడదని నిరూపించింది. ఇంతలో, చట్ట అమలు సంస్థలు కూడా ద్వేషపూరిత ప్రసంగాలపై నిఘా ఉంచుతున్నాయి మరియు ఘజియాబాద్‌లోని దాస్నాకు చెందిన యతి నర్సింహానంద్ వంటి నేరస్థులపై నిష్పాక్షికంగా కేసులు నమోదు చేస్తున్నాయి, అతను ఇస్లాం వ్యతిరేక ప్రకటనల కోసం వార్తల్లో ఉన్నాడు.

డిసెంబర్ 2024లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన హోం మంత్రిత్వ శాఖ తాజా నివేదిక ప్రకారం, దేశవ్యాప్తంగా మత హింస కేసులు మునుపటి సంవత్సరంతో పోలిస్తే 12.5% తగ్గాయి. ఇంకా, మత హింస కేసుల్లో దోషులుగా తేలిన కేసులు పెరిగాయని %చీజ=దీ% గణాంకాలు ధృవీకరిస్తున్నాయి, అయితే ఇలాంటి సవాళ్లను ఎదుర్కొంటున్న ఇతర దేశాలతో పోలిస్తే నమోదైన ద్వేషపూరిత నేరాల సంఖ్య గణాంకపరంగా తక్కువగా ఉంది. చురుకైన కమ్యూనిటీ ఔట్రీచ్ మరియు పోలీసింగ్ కార్యక్రమాల కారణంగా ఈ మెరుగుదల జరిగింది.

స్వతంత్ర భారత జర్నలిస్టులు మరియు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు మతపరమైన ఉద్రిక్తతలకు సంబంధించిన నిజమైన కేసులను మరియు తప్పుడు వార్తలను బహిర్గతం చేయడంలో కీలక పాత్ర పోషించాయి.

కథనాలు. ది వైర్, %వాఎతీశీశ్రీశ్రీ.ఱఅ% మరియు ఇండియా స్పెండ్ మతపరమైన సంఘటనల వెనుక ఉన్న సామాజిక-రాజకీయ అంశాలపై విస్తృతంగా నివేదించాయి, అదే సమయంలో తప్పుడు సమాచారం వెలువడినప్పుడు దిద్దుబాట్లు లేదా వివరణలను కూడా ప్రచురించాయి. మార్చి 2024లో, ది క్వింట్ మధ్యప్రదేశ్‌లో జరిగిన "గోమాంసం హత్య" గురించి వైరల్ దావాను పరిశోధించింది, %ఖీ×=% వివరాలు మరియు ప్రత్యక్ష సాక్షుల కథనాల ఆధారంగా, ఈ సంఘటన మతానికి సంబంధం లేని ఆస్తి వివాదం అని కనుగొంది. అయినప్పటికీ, ఈ కథనం ఇప్పటికే అంతర్జాతీయ బ్లాగులు "హిందూ మూక హింస" అని ఆరోపిస్తూ ముఖ్యాంశాలతో ప్రచురించబడ్డాయి.

2023లో జరిగిన %+%20 ఇంటర్‌ఫెయిత్ డైలాగ్‌తో సహా అనేక వేదికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ అంశాన్ని ప్రస్తావించారు, అక్కడ ఆయన ఇలా అన్నారు: "భారతదేశం యొక్క బలం దాని వైవిధ్యంలో ఉంది. మన రాజ్యాంగం లేదా సంస్కృతిలో ద్వేషానికి స్థానం లేదు." అదేవిధంగా, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, అక్టోబర్ 2023లో %ఖీతీఋఅషవ%24కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, "అంతర్జాతీయ %చీ+జా%ల ఎజెండా ఆధారిత కథనాలను" విమర్శించారు మరియు "భూమిపై ఉన్న వాస్తవాలతో మరింత నిజాయితీగా పాల్గొనాలని" పిలుపునిచ్చారు. కొంతమంది విశ్లేషకులు ఈ ప్రచారాలు భౌగోళిక రాజకీయంగా ప్రేరేపించబడ్డాయని వాదిస్తున్నారు. "ఈ సమూహాలు తమ సొంత వెనుక ప్రాంగణాలలో హక్కుల ఉల్లంఘనలను విస్మరిస్తూ భారతదేశాన్ని ఎంపిక చేసుకుని లక్ష్యంగా చేసుకుంటాయి" అని ఆసియా సొసైటీ పాలసీ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన ప్రొఫెసర్ సి. రాజా మోహన్ అన్నారు. "ఇది మానవ హక్కుల గురించి తక్కువ మరియు సైద్ధాంతిక పరపతి గురించి ఎక్కువ."

భారతదేశం, ఏదైనా బహుళ సమాజం లాగానే, సంక్లిష్టమైన అంతర్-సమాజ గతిశీలతను ఎదుర్కొంటుంది. కానీ దేశాన్ని క్రమబద్ధంగా ఇస్లామోఫోబిక్‌గా చిత్రీకరించడం వల్ల అనుభవపూర్వక మద్దతు లేదు మరియు మైనారిటీ హక్కులను చురుకుగా పరిరక్షిస్తున్న రాజ్యాంగ మరియు న్యాయ విధానాలను విస్మరిస్తుంది. ఉద్దేశపూర్వకంగా లేదా నిర్లక్ష్యంగా ఉన్న తప్పుడు సమాచారం, అది రక్షించడానికి చెప్పుకునే శాంతినే బెదిరిస్తుంది. వాస్తవాలను ఆయుధంగా మార్చగల లేదా వైరల్ ఆగ్రహంలో పాతిపెట్టగల సమయంలో, ధృవీకరించే మరియు సమతుల్యం చేసే బాధ్యత దేశీయ మరియు అంతర్జాతీయ సమాజంపై ఉంది. భారతదేశం లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నందున, అది ప్రపంచాన్ని దాని సవాళ్ల నుండి దూరంగా చూడకుండా, మరింత దగ్గరగా, మరింత నిజాయితీగా మరియు మరింత న్యాయంగా చూడమని ఆహ్వానిస్తుంది.

## మాజీ ప్రధానమంత్రి, పి.వి. నరసింహారావుకు శివసేన పార్టీ ఘననివాళి



**హైదరాబాద్-నాంపల్లి జూన్ 28 (ప్రజాబలం న్యూస్ )**భారత మాజీ ప్రధానమంత్రి, భారత రత్న, పి.వి. నరసింహారావు 104 జయంతి సందర్భంగా పివి ఘాట్ లో శివసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సుదర్శన్ ఆధ్వర్యం లో నేతలు ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ పి.వి.దిలోతైన మేధస్సు, అనేక భాషల్లో ప్రావీణ్యం, కవి, రచయితగా ఆయన ప్రతిభ, అపూర్వమైన దూరదృష్టితో కూడిన రాజనీతిజ్ఞుడిగా ఆయన నిలిచారు. భారత ఆర్థిక సంస్కరణలకు శిల్పిగా, ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేసి, దేశాన్ని అభివృద్ధి మరియు వృద్ధి మార్గంలో నడిపించారు. ఆధునిక భారత పితామహుడిగా ఆయనను విశ్వవ్యాప్తంగా గౌరవిస్తారు. ఆయన నాయకత్వంలో మన దేశం ప్రపంచ ఆర్థిక శక్తిగా మారిందన్నారు.భారత మాతకి, తెలంగాణ ముద్దుబిడ్డగా, ఆయన దేశానికి చూపిన అపారమైన నిబద్ధత, స్థితప్రజ్ఞత, ధైర్యం, పట్టుదల తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. ఈ రోజు ఆయన వారసత్వాన్ని స్మరించుకుంటూ, బలమైన, స్వయం సమృద్ధి భారతదేశాన్ని నిర్మించడంలో ఆయన కలలు నెరవేర్చేందుకు మనమందరం కట్టుబడి ఉన్నామని %వవ% సందర్భంగా ప్రతిజ్ఞ చేసారు. %వవ% కార్యక్రమం లో రమ కాంతారావు, శ్రీకాంత్ రెడ్డి, లింగాల మల్లేష్ , వెంకటేష్, వీరయ్య, శివ, కార్తికేయ, తదితరులు పాల్గొన్నారు

## నిజామాబాద్ పసుపు బోర్డును ఇంకెన్నీ సార్లు ప్రారంభిస్తారు ప్రశ్నించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ జూన్ 28: నిజామాబాద్ పసుపు బోర్డును ఇంకెన్నీ సార్లు ప్రారంభిస్తారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. రేపు(ఆదివారం) కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ పర్యటన సందర్భంగా నిజామాబాద్ లో పసుపుబోర్డును ఆయన ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో శనివారం కవిత మీడియాతో మాట్లాడుతూ.. బిజెపి నాయకులపై ఫైరయ్యారు. ఇప్పటికే రెండుసార్లు పసుపుబోర్డును ప్రారంభించారని.. మూడోసారి ప్రారంభించేందుకు అమిత్ షా వస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్.. ఈ విషయం చెప్పకుండా అమిత్ షాను ఇక్కడికి తీసుకువస్తున్నారేమోనని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని పసుపు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. వెంటనే పసుపుబోర్డుకు చట్టబద్ధత కల్పించాలని కవిత అన్నారు.

# వేయి మాటలకు తత్సమానం ఒక ఫోటో మాత్రమే

ఫోటోలు తీసే సాధనాన్ని కెమెరా అన్నాం. నేడు మన స్మార్ట్‌ఫోన్‌లో కూడా కెమెరాను దాగి ఉంది. మన డ్రాయింగ్ రూమ్‌ల్లో గోడలకు వేడాడే మన చిన్నపాటి ఫోటోలు, ముఖ్య సంఘటనలను వ్యక్తం చేస్తున్న చిత్రాలు మనల్ని దశాబ్దాల వెనక్కి తీసుకు వెళతాయి, మన తీపి గుర్తులను ఆల్బమ్‌లో దాస్తూ మనకు గత స్మృతులను గుర్తు చేస్తాయి. 'ఫోటోగ్రఫీ' అనగా 'వెలుతురుతో రాయడం' అని అర్థం. అలాగే 'కెమెరా అబ్స్క్యూరా' అనగా 'చీకటి గది' అని అర్థం. ఒక్క ఫోటో తిరుగులేని సాక్షిగా నిలబడుతుంది. ఒక్క ఫోటో గత చరిత్రను కళ్లకు కడుతుంది. ఫోటోలు తీయకుండా ఏ శుభకార్యం జరగదంటే అతిశయోక్తి కాదు. నేడు మన అరచేతిలోని స్మార్ట్‌ఫోన్ కెమెరా అనుక్షణం మన నిత్య నేస్తమై, సెల్ఫీలు తీసుకునే అలవాటును చేస్తున్నది. 1825లో హెలియోగ్రాఫ్ రూపంలో 'జోసెఫ్ నైసీ' చొరవతో పోటోగ్రఫీ, కెమెరా చరిత్ర ప్రారంభం అయ్యింది. 1839లో 'లూయిస్ జాకీస్ దగ్యూరె' కృషితో వెలిసిపోని తొలి ఫోటోను తీయడం జరగడంతో ఆయన్ని 'ఫోటోగ్రఫీ పితామహుడు'గా పిలవడం జరుగుతున్నది. ఫోటోగ్రఫీ రంగంలో స్థిరమైన ఫోటోఫిలిమ్ రూపకర్తగా 'జార్జ్ ఈస్ట్‌మన్' పరిశోధనల ఫలితంగా 1888లో ప్రథమ 'కొడాక్' కెమెరా ఆవిర్భవించింది. 1936లో జపాన్‌లో 'కానన్' కెమెరా తయారు చేయబడింది. 1989లో తొలి 'డిజిటల్ కెమెరా'ను 'ఫ్యూజీ' కంపెనీ వాణిజ్యపరంగా తయారు చేసి మార్కెటింగ్ చేయడం జరిగింది. 2010లో 'డిజిటల్ వీడియో కెమెరా' అందుబాటులోకి వచ్చింది. ఫోటోల ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రపంచ పౌరసమాజం ప్రతి ఏట 29 జూన్‌న "జాతీయ కెమెరా దినోత్సవం (నేషనల్ కెమెరా డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. వేడుకల్లో సంతోష క్షణాలను బంధించడం, ప్రకృతి అందాలను దోచేసి దాచుకోవడం, నేర ఘటనలకు సాక్ష్యంగా నిలవడం, మన పూర్వీకుల ముఖాలను మనకు చూపించడం, చారిత్రాత్మక ఘటనలు ఫోటోల రూపం నిక్షిప్తం కావడం, ప్రధాన సన్నివేశాలను భావితరాలకా అందించడం లాంటి అనేక బహుళ ప్రయోజనాలను కెమెరా తీసిన ఫోటోలు కలిగి ఉంటాయి. నేడు స్మార్ట్‌ఫోన్ రాకతో కెమెరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది, ఫోటోగ్రఫీ చంటోడికి కూడా అర్థం అవుతున్నది. ఒక ఛాయాచిత్రం వేల భావాలను ప్రతిబింబిస్తుంది. కెమెరాతో ఫోటోలు తీయడం అనేది ఒక అద్భుత కళ. అలాంటి కళాకారులు తీసిన ఫోటోలకు వేల లక్షల రూపాయలు కూడా వెచ్చించి తీసుకోవడం జరుగుతుంది. నేడు డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్‌తో ఫోటోలు తీయడం, వాటికి అదనపు రంగులు అద్దడం, క్షణాల్లో సామాజిక మాధ్యమ వేదికగా వేల మందికి పంపించడా సర్వసాధారణం అవుతున్నది. జాతీయ కెమెరా దినోత్సవం వేదికగా ఫోటోగ్రఫీ పోటీపడలేదు నిర్వహణ, కెమెరా ప్రాధాన్యాన్ని వివరించడం, కెమెరా రూపకర్తల్లా స్మరించుకోవడం, కెమెరా తీసే మెలకువలు తెలుసుకోవడం, కెమెరా/ఫోటో వెనుక దాగిన చరిత్రను నెమరువేసుకోవడం లాంటి కార్యక్రమాలను చేయవచ్చు. 2017 నాటికే దాదాపు 1.2 ట్రిలియన్ల డిజిటల్ ఫోటోలు అందుబాటులో ఉండవచ్చని అంచనా. ఉత్సవాలు, పండుగలు, శుభకార్యాలు, పర్యాటక సమయాలు, ముఖ్య ఘటనలు లాంటివి జరిగినపుడు ఫోటోలు తీసుకోవడం నిత్యకృత్యం అయ్యింది. అలాంటి కెమెరాలను వాడుకుంటూ, ప్రయోజనాలను పొందుతూ, మానవాళి ప్రగతికి బాటలు వేస్తూ ముందుకు సాగుదాం. మనదైన కెమెరాకు తగు మర్యాదను ఇద్దాం.

# భారతీయ గణాంకాల పితామహుడు

ప్రశాంత్ చంద్ర మహలనోబిస్ (1893 జూన్ 29 - 1972 జూన్ 28) భారతీయ శాస్త్రవేత్త, అనువర్తిత గణాంకశాస్త్రవేత్త. భారత ప్రణాళిక వ్యవస్థకు పితామహుడు జవహర్ లాల్ నెహ్రూ అయితే, భారత ప్రణాళిక పథానికి పి.సి.మహలనోబిస్ నిర్దేశకుడిగా ప్రసిద్ధిచెందాడు. అతను గణాంక కొలత అయిన "మహలనోబిస్ డిస్టెన్స్" ద్వారా గుర్తింపబడ్డాడు. ఆయన భారతదేశ మొదటి ప్లానింగ్ కమీషన్ సభ్యుడు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ ను స్థాపించాడు. 1893లో కోల్‌కతలో జన్మించిన మహలనోబిస్ భౌతిక శాస్త్రంలో శిక్షణ పొంది, అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్ గా రిటైరైనాడు. అతనికి గణాంక శాస్త్రంలో కల ఆసక్తి కారణంగా ఆ రంగంలో నైపుణ్యం సాధించి చివరికి ఆ రంగంలోనే జగత్ప్రసిద్ధి చెందినాడు. గణాంక శాస్త్ర రంగంలో అతని సేవలకు గుర్తింపుగా లండన్ లోని రాయల్ సొసైటీ పెల్లోగా ఎన్నికయ్యాడు. 1946లో ఐక్యరాజ్య సమితి గణాంక శాస్త్ర కమిషన్ సభ్యుడిగా, 1949లో కేంద్ర మంత్రివర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహాదారుడిగా నియమించ బడ్డాడు. 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపనలో మహలనోబిస్ కీలకపాత్ర వహించాడు. 1949 జాతీయాదాయ కమిటీ చైర్మెన్ గా మహలనోబిస్ జాతీయాదాయ గణాంకాలకు ప్రాతిపదిక స్వరూపాన్ని ఇచ్చాడు. 1955 నుండి 1967 వరకు ప్రణాళిక సంఘం సభ్యుడిగా తన సేవలందించాడు. రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో అతని కృషి అనిర్వచనీయం. భారీ పరిశ్రమలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ఆ ప్రణాళిక నమూనా మహలనోబిస్ నమూనా గా ప్రసిద్ధిగాంచింది. 1893 జూన్ 29 న కోల్‌కతలో జన్మించిన మహలనోబిస్ పూర్తి పేరు ప్రశాంత్ చంద్ర మహలనోబిస్. ఆయన పూర్వీకుల స్వస్థలం నేటి బంగ్లాదేశ్ ప్రాంతం. జీవనోపాధి కోసం మహలనోబిస్ తాత కోల్‌కత ప్రాంతానికి చేరి స్థిరపడ్డాడు. మహలనోబిస్ బాల్యం, విద్యాభ్యాసం కూడా కోల్‌కత లోనే కొనసాగింది. ప్రెసిడెన్సీ కళాశాలలో ఆయనకు జగదీష్ చంద్రబోస్, ప్రఫుల్ల చంద్ర రే బోధించారు. 1912లో భౌతిక శాస్త్రం (ఆనర్స్) లో పట్టభద్రుడయ్యాడు. మహలనోబిస్ 1913 లో లండన్ బయలుదేరి కేంబ్రిడ్జ్ లోని కింగ్స్ కాలేజీలో చేరాడు. గణిత శాస్త్రం, భౌతిక శాస్త్రం అభ్యసించాడు. గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్‌ను విశ్వ విద్యాలయంలో కలిశాడు. అభ్యసనం పూర్తి కాగానే మహలనోబిస్ కోల్ కత లోని ప్రెసిడెన్సీ కళాశాలలో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా ప్రవేశించాడు. 30 సంవత్సరాల పాటు సేవలందించి చివరగా ప్రిన్సిపాల్ గా రిటైరయ్యాడు. పి.సి.ఎం గా స్నేహితులచే పిలువబడిన ఆయన... ప్రమథ నాథ్ బెనర్జీ (మింటో ప్రొఫెసర్ ఆఫ్ ఎకనామిక్స్), నిఖిల్ రంజన్ సేన్ (ఖైరా ప్రొఫెసర్ ఆఫ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్) మరియు సర్ ఆర్ఎన్ ముఖర్జీలతో కలిసి, మహలనోబిస్ 1932 లో ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ ను స్థాపించారు. ఆ సంస్థ 1959 లో జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా ప్రకటించ బడింది. 1933లో భారత గణాంక శాస్త్ర పత్రిక సాంఖ్య ప్రచురణను ఆయన ప్రారంభించాడు. 1940 లలో శాంపిల్ సర్వే మీద అతను సాగించిన పరిశోధనల ఫలితంగా 1950లో నేషనల్ శాంపిల్ సర్వే స్థాపితమైంది.

ప్రెసిడెన్సీ కళాశాల అధ్యాపకుడిగా ఉన్నపుడే గణాంక శాస్త్రజుడిగా ప్రసిద్ధిచెందాడు. అతను గణాంక శాస్త్రంలో చేసిన సేవలకు గుర్తింపుగా 1945లో లండన్ లోని రాయల్ సొసైటీ ఫెలోగా ఎన్నికయ్యాడు. 1946లో ఐక్యరాజ్య సమితి గణాంక కమిషన్ సభ్యుడిగా నియమించ బడ్డాడు.1949లో కేంద్ర మంత్రివర్గపు గణాంక శాస్త్ర గౌరవ సలహాదారుడిగా నియమించ బడ్డాడు. దీనితో దేశానికి ఆర్థిక, గణాంక సేవలందించడానికి అవకాశం లభించింది. 1950 ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అధ్యక్ష ఉపన్యాసంలో జాతీయ ప్రణాళిక విధానంలో గణాంక శాస్త్రం అంతర్భాగం అని పేర్కొన్నాడు. భారతీయ గణాంక సంస్థ (ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్) స్థాపనలో ప్రముఖ పాత్ర వహించాడు. స్థూల జాతీయోత్పత్తి, సంబంధిత ఇతర అంశాలను అంచనా వేయడం ఈ సంస్థ బాధ్యత. జాతీయాదాయ కమిటీ చైర్మెన్ గా మహలనోబిస్ జాతీయాదాయ లెక్కలకు ప్రాతిపదిక స్వరూపాన్ని రూపొందించాడు. సోవియట్ యూనియన్ ప్రణాళిక విధానానికి ప్రభావితుడైన జవహర్ లాల్ నెహ్రూ దేశంలో కూడా ఒక ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టు దశలో పి.సి.మహలనోబిస్ ప్రణాళిక విధాన రంగంలో ప్రవేశించాడు. 1950లో ప్రణాళిక సంఘం స్థాపితమైనప్పటి నుంచి గణాంక శాస్త్ర సలహాదారుడిగా సేవలందించాడు. 1955 నుండి 1967 ప్రణాళిక సంఘం సభ్యుడిగా నియమించ బడ్డాడు. ముఖ్యంగా భారీ పరిశ్రమలకు ప్రాముఖ్యం ఇచ్చిన రెండో పంచవర్ష ప్రణాళిక రూపకల్పనలో పి.సి.మహలనోబిస్ పాత్ర అనిర్వచనీయం. ఇది మహలనోబిస్ నమూనాగా ప్రసిద్ధి చెందినది. వర్తమాన ఆర్థిక వ్యవస్థకు ఉపయోగ కరమైన ప్రమాణాలను మహలనోబిస్ రెండో పంచవర్ష ప్రణాళికలో ప్రవేశ పెట్టాడు. ప్రణాళిక ఆలోచనలకు నిర్దిష్ట రూపం కల్పించడంలో మహలనోబిస్ ఎంతో సహకరించాడు. రవీంద్రనాథ్ ఠాగూర్‌కు కార్యదర్శిగా పనిచేశాడు. విశ్వ భారతి విశ్వ విద్యాలయంతో కూడా సంబంధం కలిగి ఉన్నాడు. 1944లో ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి వెల్డన్ మెడల్ పురస్కారం సొంతం చేసుకున్నాడు.1945లో లండన్ లోని ఫెలో ఆఫ్ ది రాయల్ సొసైటీ సభ్యత్వం పొందాడు.1957లో అంతర్జాతీయ గణాంక సంస్థ గౌరవ అధ్యక్షుడిగా హోదా పొందాడు.1968లో భారత ప్రభుత్వము పద్మ విభూషణ్ పురస్కారం చే గౌరవించింది. భారత ఆర్థిక వ్యవస్థకు దిశానిర్దేశం చేసిన మహలనోబిస్ తన డెబ్బై తొమ్మిదవ పుట్టినరోజుకు ఒక రోజు ముందు, జూన్ 28, 1972 న మరణించాడు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మహలనోబిస్ గౌరవార్థం జూన్ 29 ను జాతీయ గణాంక దినోత్సవంగా ప్రకటించారు.

# పౌరాణిక చిత్రాల బ్రహ్మ కమలాకర కామేశ్వరరావు

తెలుగు సినిమా ప్రపంచంలో ప్రత్యేక స్థానం కమలాకర కామేశ్వరరావు ది. పౌరాణిక సినిమాలకు కేరాఫ్ అడ్రస్ ఆయనదే. తెలుగు సినిమా ప్రేక్షకుల హృదయాలలో దైవ స్వరూపునిగా సుస్థిర స్థానం సంపాదించుకుని, పాత తరానికి చెందిన కొందరిచే చిత్ర పట పూజలు సైతం అందుకున్న ఎన్టీఆర్, పౌరాణిక హీరోగా వెలుగు వెలగడానికి కారణం కమలాకర కామేశ్వరరావు తీసిన సినిమాలే. తెలుగు పౌరాణిక చిత్రాలకు సాటి రాగల పౌరాణికాలు యావద్భారత దేశంలోనే మరే భాషలో లేవు. తెలుగు పౌరాణికాలకు ఆ ఘనతను సాధించి పెట్టిన చిత్రాలు చాలానే ఉన్నాయి. నర్తనశాల, పాండవ వనవాసం లాంటివి ఆయన దర్శకత్వ ప్రతిభకు నిదర్శనంగా మిగిలి పోయాయి. వాస్తవానికి తెలుగు ప్రేక్షకులకు తన సినిమాలతో భక్తి మార్గం పట్టించిన ఘనుడాయన. ఆయన తీసిన సినిమాలు.. ఒక్కొక్కటి ఒక్కొక్క ఆణిముత్యం. కమలాకర కామేశ్వరావు 1911 అక్టోబర్ 4న మచిలీపట్నంలో జన్మించారు. అక్కడే బి.ఎ పూర్తి చేశారు. మొదట్లో కృష్ణా పత్రికలో 'సినిఫాన్' అన్న పేరుతో సినిమా రివ్యూలు వ్రాసే వారు. విడుదలైన తెలుగు సినిమాలనుబీ న్యూ థియేటర్స్, ప్రభాత్ వారి హిందీ సినిమాలనూ కూలంకషంగా పరిశీలిస్తూ నిశితంగా విమర్శించేవారు. సినిమాల్లో కథ, కథాసంవిధానం ఎలా వున్నాయి? ఆ సినిమాలు టెక్నికల్ గా ఎలా వున్నాయి? అన్న విషయాల మీద ఆయన విమర్శలు సాగేవి. తెలుగు, హిందీ సినిమాలే గాక ఆంగ్ల చిత్రాల గురించి కూడా వ్రాసేవారు.1931లో నోబెల్ బహుమతి గ్రహీత పెరల్ బుక్ రాసిన 'గుడ్ ఎర్త్' నవలను 1937లో సిడ్నీ ఫ్రాంక్లిన్ దర్శకత్వంలో ఇర్వింగ్ తాల్ బర్గ్ సినిమాగా నిర్మించగా, అందులో పాల్‌ముని, లూసీ రైనర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఆస్కార్‌ను గెలుచుకుంది. ఈ సినిమా గురించి కమలాకర నాలుగు వారాలు సమీక్షలు రాశారు. నిశిత దృష్టితో రాసిన ఆ సమీక్షలు పాఠకులను విపరీతంగా ఆకర్షించాయి. ఆయన సినిమా విమర్శలకు ఎంతో విలువ ఉండేది. ఆ విమర్శలు విజ్ఞులందరికీ ప్రామాణికంగా ఉండేవి. ఆ విమర్శల్ని చదివి, వాటిలో 'బాగుంది' అని వ్రాస్తేనే ఆ సినిమాలను చూసేవాళ్ళు, బాగలేదని వ్రాస్తే చూడని వాళ్ళు కూడా ఉండేవారు. ఆయాన విమర్శలను నార్ల వెంకటేశ్వరరావు, గూడవల్లి రామబ్రహ్మం లాంటి ప్రముఖులందరూ ప్రశంసించారు. 'వస్త్రాపహరణం', 'మానసంరక్షణం' చిత్రాల మీద వ్రాసిన విమర్శలే కామేశ్వర రావును సినిమా రంగంలోకి అడుగులు వేసేలా చేశాయి. 1936లో ఆయన సినిమాల మీదున్న మక్కువతో మద్రాస్ చేరారు. స్క్రిప్ట్ మీదున్న పట్టువల్ల. మొదట్లో రచయితగా పని చేశారు. అదే సమయంలోనే కె.వి. రెడ్డి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశారు. ఆయనతో కలిసి అనేక సినిమాలకు స్క్రిప్ట్ వర్క్ కూడా చేశారు. వాహినీ వారి దేవత చిత్రం నుంచి కామేశ్వరరావు అసోసియేట్ గా పనిచేశారు. ఆసియాలోకెల్లా అతిపెద్ద స్టూడియోగా పేరుపొందిన వాహినీ స్టూడియోకు శంకుస్థాపన జరిగినప్పుడు మట్టి వేసిన వారిలో కామేశ్వరరావు ఒకరు. బందరులో కామేశ్వరరావుకు పింగళి నాగేంద్రరావుతో ఉన్న పరిచయంతో, కామేశ్వరరావు ఆయనను కె.వి.రెడ్డికి, బి.ఎన్.రెడ్డికి పరిచయం చేశారు. అలా తెలుగు సినిమా చరిత్రలో అత్యంత ప్రతిభా వంతమైన రచయితను పరిశ్రమకు పరిచయం చేసింది కూడా కామేశ్వరరావే. కమలాకర కామేశ్వరావు దర్శకత్వం వహించిన మొదటి సినిమా 'చంద్రహారం'. ఇది జానపద సినిమాగా తెరకెక్కింది. ఇదే సినిమాను తమిళ వెర్షన్‌లో కూడా చేశారు.ఆ తర్వాత తీసిన 'పెంకి పెళ్లాం' సినిమా చేశారు. ఎన్టీఆర్‌తో కలిసి 'పాండురంగ మహత్యం' అనే పౌరాణిక సినిమా చేసిన కామేశ్వరరావుకు ఊహించని పేరు వచ్చింది. ఈ సినిమా అప్పటి వరకు గ్లామర్ హీరోగా వెలిగిన ఎన్టీఆర్ ఈ సినిమాలో మరో కోణంలో చూపించి సక్సెస్ అందుకున్నారు. తర్వాత వరుసగా 'శోభ', 'రేచుక్క పగటి చుక్క', 'మహాకవి కాళిదాసు' 'మహామంత్రి తిమ్మరుసు' లాంటి సినిమాలు ఆయన దర్శకత్వంలో వచ్చి హిట్స్ అందుకున్నాయి. 'మహాకవి కాళిదాసు', 'మహామంత్రి తిమ్మరుసు' సినిమాలకు రాష్ట్రపతి పురస్కారం అందుకున్నారు కామేశ్వరరావు.

1962లో వచ్చిన 'గుండమ్మకథ', 'మహామంత్రి తిమ్మరుసు' వంటి వరుస సక్సెస్‌లతో బాక్సాఫిస్ దగ్గర కామేశ్వరావు పేరు మారుమ్రోగి పోయింది. 'గుండమ్మ కథ' సినిమా కుటుంబ కథా చిత్రంగా కామేశ్వరరావుకు మంచి పేరు తెచ్చుకుంది. కామేశ్వరరావు దర్శకత్వంలో వచ్చిన మరో హిట్ మూవీ 'నర్తనశాల'. ఈ సినిమాతోనే ఎస్.వి.రంగారావుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొచ్చింది. జకార్తాలో జరిగిన ఆఫ్రో ఏషియన్ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొని ఉత్తమ నటుడిగా ఎస్వీఆర్ అవార్డు అందుకున్నారు. అంతకు ముందు కమలాకర దర్శకత్వంలో వచ్చిన 'పాండవ వనవాసం' సినిమా కూడా కామేశ్వరరావుకు మంచి పేరు తీసుకొచ్చింది. పౌరాణిక సినిమాల్లో అదే ఆయన ఫస్ట్ మూవీ. ఆ తర్వాత 'శకుంతల', 'శ్రీకృష్ణ తులాభారం', 'కాంభోజరాజు కథ', 'శ్రీకృష్ణావతారం', 'కలిసిన మనసులు', 'వీరాంజనేయ' లాంటి సూపర్ హిట్ సినిమాలు దర్శకుడిగా ఆయన ఖ్యాతిని పెంచాయి. పౌరాణికాల మీదున్న పట్టుతో 1972లో కామేశ్వరరావు పిల్లలతో 'బాల భారతం' సినిమా తీసి ప్రేక్షకులను మెప్పించారు. 1970 ద్వితీయార్థానికి తెలుగులో పౌరాణికాలకు ఆదరణ పెరిగింది. ఒక రకంగా ఎన్టీఆర్ పౌరాణిక హీరోగా ఒక వెలుగు వెలగడంలో కమలకర కామేశ్వరరావు తీసిన సినిమాలే కీ రోల్ పోషించాయి. రామారావు కూడా కమలకర కామేశ్వరరావును తన గురువుగా భావించేవారు. 'కురుక్షేత్రం', అంతగా విజయవంతం కాకున్నా, తర్వాత ఆయన దర్శకత్వంలో వచ్చిన 'సీతారామ వనవాసం', 'వినాయక విజయం', 'వాసవీ కన్యకా పరమేశ్వరి మహాత్యం', 'సంతోషిమాత వ్రత మహాత్యం', 'శ్రీదత్త దర్శనం', 'అష్టలక్ష్మి వైభవం', 'ఏడుకొండల స్వామి' లాంటి పౌరాణిక సినిమాలెన్నో బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్‌గా నిలిచాయి. దర్శకుడిగా కమలాకర కామేశ్వరరావు పౌరాణిక, చారిత్రాత్మక, జానపద, సాంఘిక సినిమాలు చేసినా.. ఆయనకు పేరు సంపాదించి పెట్టినవి మాత్రం పౌరాణికాలే. అందుకే ఆయన్ని అందరు తెలుగు వెండితెర పౌరాణిక బ్రహ్మగా కీర్తిస్తారు. ఎన్నో అపురూపమైన చిత్రాలలో ప్రేక్షకుల మనసు దోచుకున్న కామేశ్వర రావు 1998 జూన్ 29న కన్ను మూశారు. గ్లాస్గో పంచె, తెల్లని మల్లెపూల వంటి జబ్బా, నెరసిన జుట్టు, నుదుట కుంకుమ బొట్టు... జీవితంలో ప్యాంటు వేయని మూర్తీభవించిన తెలుగుదనానికి ప్రతీకగా నిలిచిన కమలాకర కామేశ్వరరావు మన మధ్య లేకపోయినా. ఆయన సినిమాలతో ఇప్పటికీ ప్రేక్షకుల మదిలో చిరంజీవిగా నిలిచే ఉన్నారు.

## కమలం ఎందుకో సైలెంట్

విజయవాడ, జూన్ 28, వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్ పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిందంటున్నారు. కనీసం రాష్ట్రంలో బీజేపీ లో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు. ధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళ్లు. గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మాలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్ కు వచ్చిన సందర్భంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు. పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.. వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు. జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందాయా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్ గా ఎందుకుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

## హై లెవల్ సరే...కేడర్ సంగతేంటీ

కాకినాడ, జూన్ 28, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ మధ్య తరచూ ఒక వ్యాఖ్య చేస్తున్నారు. కూటమిని ఎవరూ విడదీయలేరంటున్నారు. తమ మిత్రత్వాన్ని చెడగొట్టే పనిచేయలేరని అంటున్నారు. కరెక్టే.. టీడీపీ, జనసేన, బీజేపీ 2029 ఎన్నికల్లో కూడా కలసి పనిచేస్తాయి. అందులో ఎవరికీ పెద్దగా సందేహం లేదు. ఎందుకంటే 2024 లో జరిగిన ఎన్నికల్లోనే వైసీపీకి 40 శాతం ఓట్లు వచ్చాయంటే వచ్చే ఎన్నికల్లో విడిపోతే పడిపోక తప్పదని ముగ్గురికీ తెలుసు. చంద్రబాబు నాయుడు కానీ, నరేంద్ర మోదీ కావచ్చు.. పవన్ కల్యాణ్ అనుకోవచ్చు. తాము ముగ్గురం కలసి ఉంటే విజయం మరొసారి ఖాయమన్న విశ్వాసం ముగ్గురిలోనూ కనపడుతుంది. అందుకే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు ఇద్దరూ మరొకసారి కలిసే పోటీ చేస్తామని చెబుతుండం, జగన్ అధికారంలోకి రానివ్వబోమని చెబుతుండటాన్ని అర్థం చేసుకోవచ్చు. అయితే ఇది వింటానికి చాలా బాగుంటుంది. పవన్ కల్యాణ్ చెప్పినట్లుగానే సినిమాల్లో ఆ డైలాగులు బాగుంటాయి. బయట అంటే తొక్కి నారతీస్తాం అని హెచ్చరించారు. అలాగే స్టేజీ పై మాట్లాడిన మాటలు బాగానే ఉంటాయి. విజయం తమదేనని, కూటమి విడిపోదని చెప్పుకోవచ్చు. కానీ వేదిక కింద పరిస్థితి ఏంటన్నది పవన్ కల్యాణ్ కు అర్థమవుతుందా? అని ఆ పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. తన సొంత పార్టీ నేతలపైనే అనుమానంతో పవన్ కల్యాణ్ ఒక కన్నువేసి ఉంచడమే కాకుండా సర్వేలు కూడా చేయించుకోవడం చూస్తుంటే ఎమ్మెల్యేలపై వ్యతిరేకత ఎంత మాత్రం ఉందో తెలుసుకునే ప్రయత్నం అయినా ఉండాలి. లేకుంటే వారి గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలన్న తపన కావచ్చు మోదీ.. పవన్... చంద్రబాబు ఈ ముగ్గురు కలసి నడుస్తారు. పోటీ చేస్తారు కూడా. అందులో వివాదమే లేదు. కానీ కిందిస్థాయి క్యాడర్ కదా కలసి నడవాల్సింది. సామాజికవర్గాలు కదా కలసి పనిచేయాల్సింది. ద్వితీయ శ్రేణి నేతలు కదా కట్టడిగా ఉండాల్సింది. కానీ ప్రస్తుతం ఏడాదిలోనే కూటమి పార్టీల్లో మూడింటిలో క్యాడర్ సంతృప్తిగా లేదు. కొద్దో గొప్పో కొంత శాతం ఎక్కువగా క్యాడర్ సంతోషంగా ఉంది తెలుగుదేశం పార్టీలోనే. ఎందుకంటే పనులు జరుగుతున్నవి వారికే. కాంట్రాక్టులు దక్కుతున్నవి వారికే. చిన్నచిన్న పనులతో పాటు నామినేటెడ్ పోస్టులు కూడా అత్యధికంగా చేజిక్కించుకుంటున్నది తెలుగు తమ్ముళ్లే. అందుకే తెలుగుదేశం పార్టీలో యాభై శాతం క్యాడర్ సంతృప్తి కరంగానే ఉంది. ఇక జనసేన విషయానికి వస్తే తాము గెలిచిన 21 నియోజకవర్గాల్లో. గెలిపించిన 154 నియోజకవర్గాల్లో సంతృప్తికరంగా లేరు. అసలు నిజం చెప్పాలంటే జనసేనఎమ్మెల్యలు ఉన్న చోట వారికంటే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జులకే పనులు ఎక్కువగా జరుగుతున్నట్లు ఆ పార్టీ నేతలే ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అని లేదు. దాదాపు 175 నియోజకవర్గాల్లో మూడు పార్టీల క్యాడర్ మధ్య సఖ్యత లేదు. కలుపుకుని పోవాలని ప్రయత్నించే నేత లేరు. అలాగే ద్వితీయ శ్రేణి నేతల్లోనూ కలసి ఉందామన్నధ్యాస లేదు. ఒకరిపై ఒకరు కసి, పగ పెంచుకునే స్థాయికి వచ్చారు. ఏడాదిలోనే ఇలా ఉంటే ఇక మీ ముగ్గురు పైన కలసి లాభమేముందయ్యా అని సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి జనసేనాని పైన.

# కాటమనేని భాస్కర్ కు స్థానచలనమేనా

విజయవాడ, జూన్ 28 ఏపీ సీఆర్డీఏ కమిషనర్‌కు స్థాన చలనం తప్పదని అధికార వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. నాలుగేళ్లలో అమరావతికి ఓ రూపునివ్వాలని భావిస్తున్న కూటమి ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సీఆర్డీఏ అధికారుల పనితీరు లేదని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఏపీ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ- సీఆర్డీఏ బాధ్యతల్ని కాటమనేని భాస్కర్‌కు అప్పగించారు. కొద్ది నెలలకే మంత్రి నారాయణతో పొసగక పోవడంతో ఆయన్ని బదిలీ చేశారు. మంత్రి నారాయణ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయక పోవడంతోనే కాటమనేని భాస్కర్‌ను సీఆర్డీఏ బాధ్యతల నుంచి తప్పించారనే ప్రచారం జరిగింది.కాటమనేని బదిలీ వ్యవహారంపై ముఖ్యమంత్రి స్థాయిలో అధికారులకు సర్ది చెప్పాల్సి వచ్చింది. కాటమనేని భాస్కర్ బదిలీ తర్వాత కన్నబాబుకు సీఆర్డీఏ కమిషనర్ పదవి దక్కింది.కమిషనర్ మారినా ఆ తర్వాత కూడా సీఆర్డీఏలో పాలనా వ్యవహారాల్లో ఎలాంటి మార్పు రాలేదనే అసంతృప్తి మంత్రి నారాయణలో ఉంది. ఈ క్రమంలో సీఆర్డీఏ సమీక్ష సమావేశాల్లో ముఖ్యమంత్రి అధికారులు, పురపాలక శాఖ మంత్రిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రాజధాని పనుల్లో వేగం లేకపోవడం, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు ముందుకు సాగక పోవడం సీఆర్డీఏ సమీక్షల్లో ప్రస్తావనకు వచ్చింది. రాజధాని పనుల విషయంలో అలసత్వాన్ని సహించేది లేదని ముఖ్యమంత్రి హెచ్చరించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారుల నుంచి తనకు సహకారం లభించడం లేదని మంత్రి నారాయణ వాపోతున్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.సీఆర్డీఏలో పనులు మందకొడిగా సాగుతుండటంపై టీడీపీ స్ట్రాటజీ బృందం కొందరు అధికారుల్ని కీలక బాధ్యతల నుంచి తప్పించాలని సూచించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం కీలక బాధ్యతల్లో ఉన్న కొందరు అధికారులు గతంలో వైసీపీ నేతలతో అంట కాగారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు అధికారుల్ని సీఆర్డీఏ నుంచి తప్పించాలని టీడీపీ స్ట్రాటజీ బృందం సిఫార్సు చేసినా కమిషనర్ వాటిని పట్టించుకోలేదని తెలుస్తోంది.మరోవైపు సీఆర్డీఏలో కీలకమైన పనులు ఏడీసీ ఆధ్వర్యంలో జరుగుతుంటే, భూసేకరణ పనులు సీఆర్డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. ఏడీసీకి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీ పార్థసారథి సారథ్యం వహిస్తున్నారు. ఏడీసీ ఏర్పాటైనప్పటి నుంచి ఆ స్థానంలో ఆమె ఉన్నారు. ఏడీసీకి రెగ్యులర్ ఐఏఎస్ అధికారి లేకపోవడంతో కింద స్థాయి సిబ్బంది ఆడింది ఆటగా సాగుతోంది. సీఎం సమక్షంలో జరిగే సమీక్షల్లో కింది స్థాయి అధికారులపై ఆధారపడాల్సి వస్తోందని అధికార వర్గాలు చెబుతున్నాయి.ఈ క్రమంలో ఏడీసీ, సీఆర్డీఏలలో ఎవరు ఏ పనిచేస్తున్నారనేది కనీసం ఆ శాఖ మంత్రికి కూడా తెలియదని, సమీక్షలో చివాట్లు మాత్రం మంత్రికి దక్కుతున్నాయని చెబుతున్నారు. ఏడీసీ-సీఆర్డీఏల మధ్య సమన్వయం లేక పోవడంతో ఎవరి దారి వారిదే అన్నట్టు ప్రస్తుతం వ్యవహారం సాగుతోంది.ఏడీసీ, సీఆర్డీఏ ఉద్యోగ నియామకాల్లో ఏమి జరుగుతుందో కూడా ఎవరికి తెలియడం లేదు. సీఆర్డీఏలో పరిమిత సంఖ్యలో శాశ్వత ఉద్యోగులు ఉండటంతో ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చిన వారితో పాటు కాంట్రాక్టు ఉద్యోగుల్ని నియమించుకున్నారు. ఈ క్రమంలో ఎవరికి నచ్చిన వారిని వారు ఉద్యోగాల్లో పెట్టేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.మరోవైపు సీఆర్డీఏలో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారి తన స్థానం మారినపుడల్లా తనతో పాటు ఆరుగురు సిబ్బందిని వెంట తీసుకు వెళ్లడం రివాజుగా మారింది. డ్రైవర్, అడెండర్, సీసీ వంటి వారిని ఎక్కడకు వెళితే అక్కడకు బదిలీ చేయించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. సాధారణంగా ఏ శాఖకు సంబంధించిన సిబ్బంది అదే శాఖలో కొనసాగాల్సి ఉన్నా సదరు అధికారి మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా రెండో దశ ల్యాండ్ పూలింగ్‌కు ఏపీ ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈ క్రమంలో 2014-16 మధ్య కాలంలో సమీకరించిన 34వేల ఎకరాలకు సంబంధించి రైతుల వాటా ఫ్లాట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. రైతులకు ఇచ్చిన ఫ్లాట్లలో మౌలిక సదుపాయాల లేకపోవడంపై వారి నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో రెండో దశ సమీకరణకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రైతుల ఫిర్యాదులను పరిసీఆర్డీఏలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి దాని బాధ్యతల్ని సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత కమిషనర్ కన్నబాబును రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యదర్శిగా నియమించనున్నట్టు వార్తలు వెలువడ్డాయి.ప్రస్తుతం గవర్నర్ కార్యదర్శిగా ఉన్న హరిజవహర్‌లాల్ జూన్ 30న పదవీ విరమణ చేయనుండటంతో ఆ పోస్టులోకి కన్నబాబును పంపే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఆయన స్థానంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి కృష్ణబాబుకు సీఆర్డీఏ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది

# యనమలకు రిటైర్మెంట్...

కాకినాడ, జూన్ 28, తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేక వ్యూహం అంటూ ఒకటి ఉంటుంది. ఆ పార్టీ విధానాలను అనుసరించి అనుకూల మీడియాలో కథనాలు ప్రచురితం అవుతాయి. ఆ సెక్షన్ ఆఫ్ మీడియాలో ప్రాధాన్యత అంశాలు మారుతుంటాయి. ప్రస్తుతం టిడిపి అనుకూల మీడియాలో లోకేష్ బృందానికి ఎక్కువగా ప్రాధాన్యత దక్కుతోంది. వారితో పోల్చుకుంటే సీనియర్లకు ఏమంత ప్రాధాన్యత లేకుండా పోతోంది. ఇటీవల పార్టీలో సీనియర్ నాయకుడు యనమల రామకృష్ణుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఎందుకనో ఆయన విషయంలో టిడిపి అనుకూల మీడియాలో పెద్దగా ప్రాధాన్యత దక్కడం లేదు. దీంతో రకరకాల చర్చ నడుస్తోంది. తెలుగుదేశం పార్టీలో యనమల రామకృష్ణుడి శకం ముగిసినట్లేనని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ ఎన్నికల్లో ఆయన కుటుంబానికి ఎనలేని ప్రాధాన్యం ఇచ్చారు చంద్రబాబు. కూతురుకు అసెంబ్లీ టిక్కెట్ ఇచ్చారు. అల్లుడికి పార్లమెంట్ స్థానాన్ని ఇచ్చారు. ఆ ఇద్దరూ గెలిచారు. అయితే ఎమ్మెల్సీగా పదవీ విరమణ చేసిన యనమల రామకృష్ణుడు కు మాత్రం ఎటువంటి చాన్స్ లేకుండా పోయింది.తెలుగుదేశం పార్టీకి అధికారంతో సంబంధం లేకుండా యనమల రామకృష్ణుడుక ఎనలేని ప్రాధాన్యమిస్తూ పదవులు ఇచ్చారు చంద్రబాబు. చివరకు 2014లో ఆయన ఎమ్మెల్సీగా ఉంటే ఆర్థిక శాఖ మంత్రిగా తన క్యాబినెట్లో చోటిచ్చారు. 2019లో పార్టీ ఓటమి చవిచూసినా.. యనమల రామకృష్ణుడు కు ఎమ్మెల్సీగా ప్రమోట్ చేశారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన తప్పకుండా మంత్రి అయ్యారు. అది కూడా కీలక పోర్టు పోలియోను దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు యనమల రామకృష్ణుడు భవిష్యత్తుపై రకరకాల చర్చ నడుస్తోంది. ఇటీవల ఆయన భారీ స్టేట్మెంట్లు ఇచ్చారు. తన జీవితంలో చివరి కోరిక మిగిలిపోయిందని.. పెద్దల సభ ద్వారా పార్లమెంట్లో అడుగు పెట్టాలని ఉందని తన మనసులో ఉన్న మాటను బయటపెట్టారు.అయితే యనమల రామకృష్ణుడు కు తప్పకుండా రాజ్యసభ పదవి కానీ.. గవర్నర్( పోస్ట్ కానీ దక్కుతుందని అంతా భావించారు. విస్తృత స్థాయిలో చర్చ కూడా సాగింది. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. ఇటీవల మహానాడులో యనమల రామకృష్ణుడు కు ప్రాధాన్యత దక్కింది. కానీ ఆయన సూచనలను పరిగణలోకి తీసుకోకపోవడంతో ఆయన అసంతృప్తికి లోనైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా లోకేష్ టీం ఎంట్రీ తర్వాత యనమల రామకృష్ణుడికి పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. తూర్పుగోదావరి జిల్లాలో సానా సతీష్ అనే యువనేత యాక్టివ్ అయిన తర్వాత.. డిప్యూటీ సీఎం గా పవన్ బాధ్యతలు తీసుకున్నాక యనమల రామకృష్ణుడిని సైడ్ చేశారన్న టాక్ వినిపిస్తోంది. ఇప్పుడు టిడిపి అనుకూల మీడియా కూడా యనమలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వకపోవడం పై.. ఆయన అనుచరుల్లోనే ఒక రకమైన బాధ వినిపిస్తోంది. ఇక మా సార్ కు రాజకీయ వీడ్కోలు తప్పదా అన్నట్టు వారు చర్చించుకోవడం కనిపిస్తోంది.

# అధికార పార్టీకి అనుకూలంగా నియోజకవర్గాలు...

విశాఖపట్టణం, జూన్ 28, ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. దేశవ్యాప్తంగా వచ్చే ఏడాది జనగణన ప్రారంభం కానుంది. దాంట్లోనే కుల గణన కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. దీంతో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కేంద్రం దృష్టి పెట్టే అవకాశం ఉంది. సాధారణంగా అధికార పార్టీ తమకు అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడంలో కొంతవరకు సక్సెస్ అవుతుంది. ప్రస్తుతం ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో కూటమికి అనుకూలంగా పునర్విభజన జరుగుతుందన్న టాక్ నడుస్తోంది. 2009లో చివరిసారిగా నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పట్లో అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగినట్లు వార్తలు వచ్చాయి. 2009లో రెండోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు పునర్విభజన దోహద పడిందన్న టాక్ నడిచింది.2014లో రాష్ట్ర విభజన జరిగింది. అప్పట్లో నవ్యాంధ్రప్రదేశ్లో నియోజకవర్గాల పునర్విభజన చేపడతామని విభజన హామీల్లో సైతం పొందుపరిచారు. అయితే జనగణనతో పాటు కుల గణన జరగకపోవడంతో నియోజకవర్గాల పునర్విభజన చేయలేకపోయారు. వాస్తవానికి 2011లో జనగణన జరిగింది. సరిగ్గా పదేళ్లకు అంటే 2021లో జనగణన జరగాల్సి ఉంది. కానీ కరోనా కారణంగా అప్పట్లో జనగణన జరగలేదు. ఇప్పుడు తాజాగా జనగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసింది. 2026లో జన గణన పూర్తి చేసి.. వెంటనే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని నిర్ణయించింది. అంటే 2029 నాటికి కొత్త నియోజకవర్గాల్లో ఎన్నికలు జరగనున్నాయి అన్నమాట.ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 25 పార్లమెంట్ స్థానాలు కొనసాగుతున్నాయి. పునర్విభజనతో 225 కు అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. పార్లమెంటు సీట్లు సైతం పెరిగే ఛాన్స్ కనిపిస్తోంది. అయితే జనగణన తరువాతే దీనిపై స్పష్టత రానుంది. ప్రస్తుతం ఉన్న 25 లోక్సభ స్థానాలను ఒక్కో జిల్లాగా మార్పు చేశారు. అయితే నియోజకవర్గాల పునర్విభజనతో ఆరు నుంచి 8 వరకు ఎంపీ స్థానాలు మహిళలకు రిజర్వ్ చేయాల్సి ఉంటుంది. మరోవైపు ఎస్సీ ఎస్టీ రిజర్వుడ్ నియోజకవర్గాలు సైతం పెరిగే అవకాశం కనిపిస్తోంది. అదే సమయంలో ఎస్సీ రిజర్వు నియోజకవర్గాలు జనరల్ కానున్నాయి.అయితే నియోజకవర్గాల పునర్విభజన తమకు లాభం అంటే తమకు లాభం అని రాజకీయ పార్టీలు చెప్పుకుంటున్నాయి. అయితే అధికార పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగే అవకాశం ఉంది. దాదాపు 50 సీట్లు పెరగడంతో కూటమి పార్టీల మధ్య సర్దుబాటు ఆ స్థాయిలో ఉండనుంది. అటు విపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం ఆశావాహులకు అవకాశాలు ఇచ్చేందుకు ఒక అవకాశంగా భావిస్తోంది.

అయితే అధికార పార్టీ కచ్చితంగా రాయలసీమ వంటి ప్రాంతాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకుంటుంది. సామాజికపరంగా పట్టున్న నియోజకవర్గాల్లో మార్పులకు ప్రయత్నిస్తుంది. 2009లో అలానే చేసింది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు అటువంటి పరిస్థితి వస్తుందని కూడా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# వదిలేది లేదంటున్న చెల్లెమ్మ...

ఏలూరు, జూన్ 28, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తనకు తాను ఏమనుకుంటుందో తెలియదు. వైఎస్ లెగసీ తనకే ఉందన్న భ్రమలో ఆమె ఉన్నట్లు కనపడుతుంది. అన్నపై పోరాటం చేయవచ్చు. ఇరువురి పార్టీలు వేరు కాబట్టి ఎవరూ వ్యతిరేకించరు. కానీ అదే పనిగా అధికార పార్టీ కంటే ఎక్కువగా సోదరుడిపైనా, ఆ పార్టీ పైన విమర్శలు చేస్తుండటం చూస్తే వైఎస్ షర్మిలలో ఫ్రస్టేషన్ పీక్స్ కు చేరకున్నట్లు కనిపిస్తుంది. ఏ చిన్న అవకాశాన్ని కూడా షర్మిల వదిలిపెట్టడం లేదు. బహుశ అధికార పార్టీ కంటే ఎక్కువగానే విమర్శలు చేస్తుండటం కొంత ఏవగింపుగా మారింది. కేవలం వైసీపీ అభిమానులకు మాత్రమే కాదు. కాంగ్రెస్ పార్టీలోని నేతలు, వైఎస్ తో సంబంధమున్న ముఖ్యమైన సీనియర్ నేతలు సయితం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.. ప్రజాసమస్యలపై పోరాటం చేసి ప్రజల్లోకి వెళ్లాలి. సోదరుడిని ఓడించాలంటే ఇది మార్గం కాదని వైఎస్ షర్మిలకు సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఎవరు చెప్పినా ఆమె ఏకైక లక్ష్యం. జగన్ తిరిగి ముఖ్యమంత్రి కాకూడదనేలా అనిపిస్తుందని వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబంలోని కొందరు చేస్తున్న వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆస్తుల వివాదాలే ఈ కక్ష్య లకు కారణం కావచ్చు. ఆస్తి పంచి ఇవ్వకపోవడం జగన్ తప్పు కావచ్చు. అయితే అది కుటుంబ పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి, సన్నిహితులు, బంధువుల మధ్య రాజీ కుదుర్చుకోవాల్సిన అన్నా చెల్లెళ్లు ఇద్దరూ ఆగర్భ శత్రువులుగా మారారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.ఇక్కడ ఉన్న వీరు కొట్లాడుకుంటూ, వీధి పోరాటాలు చేసుకుంటుంటే కొందరు ఆనందపడవచ్చేమో కానీ పైలోకంలో ఉన్న వైఎస్ ఆత్మ మాత్రం శాంతించిందనే అంటున్నారు. అసలు అధికార పార్టీ తప్పొప్పులను అప్పుడప్పుడు ప్రస్తావిస్తున్నప్పటికీ జగన్ విషయాన్ని పట్టుకుని లాగుతుండటంతో సొంత పార్టీలోనే అసమ్మతి గ్రూపులు బయలుదేరాయి. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చింది సొంత ప్రయోజనాలు కోసమే కాని, పార్టీ బలోపేతం చేయడం కోసం కాదని పార్టీలో ని ముఖ్యనేతలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. సుంకర పద్మశ్రీ వంటి వారు అయితే ఏకంగా జిల్లాల్లో షర్మిలకు వ్యతిరేకంగా సభలు పెట్టి కార్యకర్తలను ఏకం చేసే పనిలో ఉన్నారు. ఇప్పుడు వైఎస్ షర్మిల జగన్ పర్యటనలకు అనుమతి ఇవ్వవద్దంటూ ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. జగన్ ను జైల్లో పెట్టాలని కోరడం కూడా ఆమె కసికి తార్కాణమని చెప్పాలి. వివేకా ను చంపి సునీత మీద నెట్టేసినోళ్ళకు, సింగయ్యను తొక్కి చంపి ఎఐ గ్రాఫిక్స్ అనడం ఒక లెక్కనా ? అంటూ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. వివేకా హత్య విషయంలో సీబీఐ అన్ని ఆధారాలు చూపుతుంటే సునీత చంపింది అనేటోళ్లకు..టైర్ల కింద తొక్కి గ్రాఫిక్స్ అనక ఏమంటారు ? అని వైఎస్ షర్మిల నిలదీశారు. ఇలా జగన్ వెంటాడమే పనిగా పెట్టుకున్నట్లుందని సొంత పార్టీ నేతలే పార్టీ హైకమాండ్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. హైకమాండ్ కూడా వైఎస్ షర్మిలను పీసీసీ చీఫ్ గా కొనసాగించడంపై పునరాలోచనలో పడినట్లు సీనియర్ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. షర్మిల కంటే చింతామోహన్, హర్షకుమార్ లాంటి నేతలు ఎక్కువగా అధికార పార్టీ నిర్ణయాలను తప్పుపడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఒక్కటవుతున్న ఠాక్రే బ్రదర్స్...

ముంబై, జూన్ 28, (న్యూస్ పల్స్) 20 ఏళ్ల తరువాత ఠాక్రే బ్రదర్స్ ఏకమవుతున్నారు. మహారాష్ట్రలో హిందీకి వ్యతిరేకంగా ఉద్దవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే ఏకమయ్యారు. జులై 5వ తేదీన హిందీకి వ్యతిరేకంగా మహారాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చారు. శివసేన ఉద్దవ్ వర్గం, ఓటూ పార్టీలు ఉమ్మడిగా ఈ ఆందోళనను చేపట్టబోతున్నాయి. రాజకీయ ప్రయోజనాల కంటే మహారాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉద్దవ్ ఠాక్రే , రాజ్ ఠాక్రే ప్రకటించారు. మహాయుతి కూటమిపై ఠాక్రే బ్రదర్స్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు హిందీని కంపల్సరీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. మరాఠీ భాషను కాపాడుకోవడానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ఉద్దవ్ ఠాక్రే ప్రకటించారు. జాతీయ విద్యా విధానం ఔఇఖలో హిందీ తప్పనిసరి అని ఎక్కడ లేదన్నారు. ప్రతి రాష్ట్రానికి ఒక అధికారిక భాష ఉంటుందని , మహారాష్ట్రకు మరాఠీ అధికారిక భాష అన్నారు ఉద్దవ్ ఠాక్రే.తమకు మహారాష్ట్ర ప్రయోజనాలనే ముఖ్యమన్నారు ఉద్దవ్ వర్గం ఎంపీ సంజయ్ రౌత్. అందుకే మరాఠీ భాష కోసం ఇద్దరు ఏకమవుతున్నారని చెప్పారు. వాస్తవానికి జులై 7వ తేదీన ఉద్దవ్ ఠాక్రే ఆందోళనలకు పిలుపునిచ్చారని , కాని రాజ్ ఠాక్రే ఫోన్ చేసి ఐదో తేదీన ఆందోళనలు నిర్వహించాలని కోరారని చెప్పారు. మరాఠీ భాష కోసం రెండు పార్టీలు పోరాటం చేస్తున్నందున వేర్వేరుగా ఆందోళనలు చేయడం మంచిది కాదని చెప్పారన్నారు. రాజ్ ఠాక్రే విజ్ఞప్తికి ఉద్దవ్ ఠాక్రే అంగీకరించారని సంజయ్ రౌత్ వెల్లడించారు. అయితే రాజకీయ అవసరాల కోసమే ఠాక్రే బ్రదర్స్ ఏకమవుతున్నారని మహాయుతి కూటమి నేతలు విమర్శించారు. ఉద్దవ్ ఠాక్రే సీఎంగా ఉన్నప్పుడే మహారాష్ట్రలో త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారని అన్నారు సీఎం ఫడ్నవీస్.

# కాంగ్రెస్ తలనొప్పిగా మారుతున్న గొడవలు

హైదరాబాద్, జూన్ 28, పంచాయతీ ఎన్నికలు సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో తెలంగాణలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అన్ని పార్టీలు స్థానిక సంస్థలకు సమాయత్తమవుతున్నాయి. అయితే అధికార పార్టీలో మాత్రం ఈ ఎన్నికలు గుబులు పుట్టిస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరారు. ఆ నియోజకవర్గాల్లో ఇప్పుడు వర్గపోరు నడుస్తోంది. తామే ఒరిజినల్ కాంగ్రెస్ అని, వచ్చిన వారు వలస కాంగ్రెస్ నేతలు అన్న బేధాభిప్రాయాన్ని పాత కాంగ్రెస్ నేతలు తెస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టు నిలుపుకోవడానికి అటు వలస నేతలు, ఇటు ఒరిజినల్ నేతలు ఇప్పటి నుంచే పార్టీ పెద్దలపై తమ వారికే అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలా రెండు వర్గాల నుంచి వస్తోన్న డిమాండ్లతో హస్తం పెద్దలు తలలు పట్టుకుంటున్నారు. ఈ గొడవలు ఇలానే ముదిరితే పంచాయతీ ఎన్నికల్లో గెలుపుపై ప్రభావం చూపుతాయని ఆందోళన చెందుతున్నారు.కాంగ్రెస్ పార్టీలో ఈ వర్గ పోరులో ఉన్నసమస్య ఏంటంటే పార్టీలోకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈ ఎన్నికల్లో తమ బలం చూపించడం ద్వారా హైకమాండ్ మనసు గెల్చుకోవడం,తద్వారా తమ రాజకీయ భవిష్యతుకు మరిన్ని పెద్ద అవకాశాలు సృష్టించుకోవచ్చని ఆలోచిస్తున్నారు. ఈ దిశగా వచ్చే పంచాయతీ ఎన్నికల్లో తమ వ్యూహాలు, తమ బలంతో ఎక్కువ పంచాయతీలు గెల్చుకుని సత్తా చాటాలని చూస్తున్నారు. ఇక ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేతిలో దురదృష్టవశాత్తు శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయినా, తమ ప్రభుత్వం అధికారంలో ఉందన్న ఆనందంలో ఓడిపోయిన అభ్యర్థులు ఉన్నారు. ఆ ఆనందానికి గండి కొడతూ, తమపైన గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో పాత నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ చేరికలు తమ రాజకీయ భవిష్యత్తును సమాధి చేస్తుందన్న ఆందోళనలో ఉన్నారు. వలస నేతలు వచ్చి పోతారని, తాము ఒరిజినల్ కాంగ్రెస్ నేతలమని, తమకు ప్రాధాన్యత లేకపోతే ఎలాగని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారంలో లేకపోయినా నమ్మి తాము ఇన్నేళ్లు కాంగ్రెస్‌లో ఉంటే ఇప్పుడు తమ భవిష్యత్తును నాశనం చేస్తారా అని పాత నేతలు అంటున్నారు. ఇలా రెండు వర్గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పట్టు నిలుపుకునేలా, తమను నమ్ముకున్న వారికి పంచాయతీ ఎన్నికల్లో అవకాశాలు కల్పించాలన్న డిమాండ్ ను పార్టీ పెద్దల ఎదుటకు తెస్తున్నారు.తెలంగాణ కాంగ్రెస్‌లో ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరిన నియోజకవర్గాల్లో ఒరిజినల్ కాంగ్రెస్ వర్సెస్ వలస కాంగ్రెస్ నేతలు అన్న రీతిలో చీలికలు వచ్చాయి. కొత్త నేతల రాకను, పాత నేతలు, కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్సెస్ ఆపార్టీ సినియర్ నేత జీవన్ రెడ్డి మధ్య తీవ్రమైన విబేధాలు ఉన్నాయి. ఇటీవలే నియోజవర్గంలో వెలసిన ఫ్లెక్సీలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి ఫోటోలు ప్రముఖంగా పెట్టి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫోటో పెట్టకపోవడం పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ నియోజకవర్గంలోనే తాము ఒరిజినల్ కాంగ్రెస్ అని బ్యానర్లు జీవన్ రెడ్డి వర్గీయులు ఏర్పాటు చేయడం కూడా జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంజయ్ వర్గానికి ప్రాధాన్యత ఇస్తే, తాము తిరుగుబాటు చేస్తామని జీవన్ రెడ్డి వర్గీయులు ఇప్పటికే హెచ్చరికలు పంపుతున్నారు. స్టేషన్ ఘన్పూర్ లోను వర్గ విబేధాలు చోటు చేసుకున్నాయి. వరంగల్ జిల్లాలో పట్టును విడవ కూడదని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి హస్తం గూటికి చేరిన కడియం శ్రీహరి తన పట్టును కోల్పోకూడదని భావిస్తున్నారు. ఇలా రెండు వర్గాల మధ్య పోరు నడుస్తోంది. కడియం రాకను కొండా మురళి రాజకీ అవకాశవాదంగా అభివర్ణించారు. ఇక మంత్రి కొండా సురేఖ తాను మంత్రి కావడాన్ని కడియం జీర్ణించుకోలేకపోతున్నారని బహిరంగంగానే వ్యాఖ్యానించడం సంచలం సృష్టించింది. ఇలా రెండు వర్గాలు స్టేషన్ ఘన్పూర్ లో తమ రాజకీయ బలాన్ని నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ పంచాయతీ ఎన్నికల్లో తమ అనుచరులకే అవకాశాలు ఇప్పించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నాలు ప్రారంభించారు. రానున్న రోజుల్లో అంతర్గత పోరు ఎక్కడికి దారి తీస్తుందా అన్న ఆందోళనలో కాంగ్రెస్ పెద్దలు ఉన్నారు.బీఆర్ఎస్ నుంచి గెలిచిన బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హస్తం పార్టీలో చేరికతో , జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య మధ్య వర్గ పోరు ప్రారంభమైంది. కొద్ది రోజుల క్రితం మంత్రి పొంగులేటి సమక్షంలోనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, సరితకు మద్దతు ఇస్తున్న నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఉద్దేశపూర్వకంగానే అధికార కార్యక్రమాలకు జెడ్పీ ఛైర్మన్ సరితను పిలవడం లేదని మల్లు రవి ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిని వ్యతిరేకిస్తూ జెడ్పీ ఛైర్మన్ సరిత వర్గం రాజకీయాలు చేస్తోంది. ఇలా రెండు వర్గాలు ఇక్కడ తయారయ్యాయి. పంచాయతీ ఎన్నికల్లో ఎవరి వర్గం వారు వారి అనుచరులకు పంచాయతీ ఎన్నికల్లో అవకాశాల కోసం ప్రయత్నాలు ప్రారంభించారుపటాన్ చెరు నియోజవర్గం విషయానికి వస్తే ఇక్కడ మూడు వర్గాల మధ్య విబేధాలున్నాయి. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలం మధు,కటారి శ్రీనివాస్ గౌడ్ మధ్య మొదటి నుంచి విబేధాలున్నాయి. పార్టీ అవకాశాల కోసం ఇద్దరు ప్రయత్నిస్తున్నవారే. ఇలాంటి సందర్భంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో పటాన్ చెరులో ఇప్పుడు మూడు వర్గాలయ్యాయి. అయితే నీలం మధు, కటారి శ్రీనివాస్ గౌడ్ మహిపాల్ రెడ్డి తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇక కటారి అనుచరులు అయితే ఒక అడుగు ముందుకేసి మహిపాల్ రెడ్డి కార్యాలయంపై దాడి చేశారు. అక్కడి ఫర్నీచర్, కుర్చీలను ధ్వంసం చేశారు. ఈ మూడు వర్గాలు నియోజకవర్గంలో తమ పట్టుకోసం ప్రయత్నిస్తున్నాయి. తమ అనుచరులకే స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్లు ఇప్పించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ మూడు వర్గాలను సయోధ్య కుదర్చడం అంత సుళువేమి కాదని తెలుస్తోంది. ఒక వేళ ఇదే పరిస్థితి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఇబ్బందులు ఎదుర్కోవడం ఖాయం.భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆయన వర్గం తెల్లం వెంకట్రావుకు వ్యతిరేక వర్గంగా ఏర్పడింది. ఇరు నేతలు నియోజకవర్గ పట్టు కోసం ప్రయత్నిస్తున్నారు. ఇరు వర్గాల మధ్య పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకోనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ వర్గం వారికి న్యాయం చేయాలని పార్టీ పెద్దలను డిమాండ్ చేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ కాంగ్రెస్ లో అంతకు ముందు బీజేపీ నుంచి చేరిన ఏనుగు రవీందర్ రెడ్డి మధ్య వర్గపోరు నడుస్తోంది. పోచారం ఎమ్మెల్యేగా ఉండగా, ఏనుగు రవీందర్ రెడ్డి నియోజకవర్గ ఇన్ చార్జిగా ఉన్నారు. పోచారం చేరిక సమయంలోనే ఏనుగు రవీందర్ రెడ్డి తీవ్రంగా ఆక్షేపించారు. ఆ తర్వాత కూడా ఆయన పోచారం పై పలు అవినీతి ఆరోపణలు బహిరంగంగానే చేయడం జరిగింది. ఇలా రెండు వర్గాలు ఈ స్థానిస సంస్థల ఎన్నికల్లో తమ అనుచరులకే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. చెవెళ్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కాలే యాదయ్య కాంగ్రెస్ లో చేరడంతో అక్కడ పాత నేతలతో వర్గ పోరు మొదలైంది. అక్కడ బలమైన కాంగ్రెస్ నేతగా ఉన్న భీం భరత్ వర్గం కాలే యాదయ్య తీరును వ్యతిరేకిస్తోంది. కాలే యాదయ్య ను పార్టీలోకి తీసుకోవడం వల్ల పాత నేతలకు అన్యాయం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు. పాత నేతలను పక్కన పెట్టి తమ అనుచరులకే కాలే యాదయ్య ప్రాధాన్యత ఇస్తున్నారని భీం భరత్ వర్గం ఆరోపిస్తుంది. వలస వచ్చిన నేతలకు కాకుండా, పార్టీని నమ్ముకున్న విధేయులకు స్థానిక సంస్థల్లో టికెట్ ఇవ్వాలని భరత్ వర్గం డిమాండ్ చేస్తుంటే, పార్టీని నమ్ముకుని వచ్చిన తమకు అన్యాయం చేయడం సరైంది కాదని ఎమ్మెల్యే వర్గం వాదిస్తోంది.ఇలా తెలంగాణ కాంగ్రెస్ లో బీఆర్ఎస్ నుంచి చేరిన ఎమ్మెల్యే నియోజకవర్గాల్లో అంతర్గత పోరు నడుస్తోంది. ఇలా వర్గాల మధ్య సయోధ్య కుదర్చడం, రెండు వర్గాలకు న్యాయం జరిగేలా స్థానిక సంస్థల్లో వారు సూచించిన వారికి అవకాశాలు ఇవ్వడం కత్తిమీద సామే. ఎవరికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినా మరో వర్గం నుంచి సహాయ నిరాకరణ తప్పదు. ఇది స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఎన్నికల నాటికి ఈ పరిస్థితులను ఎలా మార్చుతారన్నది అటు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కు, సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ లాంటిదేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఐక్యరాజ్యసమితి ఏం చేస్తోంది

కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశాల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్షక పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఈనెలలో ఇజ్రాయెల్-ఇరాన్‌ల మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా నిలువరించే ప్రయత్నాలను ఐరాస చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి.మానవుని మనుగడ కోసం వనరులకు మరింతగా అవసరాలు తీర్చేందుకు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని గ్రహాంతరాల కు వెళ్లి మరీ ఖనిజాలు, నీటి వనరులు తదితర ప్రకృతి వనరులు కనుగొనే ప్రయత్నం చేస్తుంటే అదే పరిజ్ఞానం వినియోగించుకొని భూమండలంలో కొన్ని దేశాలు యుద్ధం పేరుతో విధ్వంసం సృష్టి స్తూ మానవ వినాశనం కోరుకోవటం క్షమించరాని నేరంఅసలు యుద్ధం అంటేనే ఒక అనాగరిక చర్య. ఇలాంటి అనాగరిక వ్యవస్థలో వున్న కొన్ని దేశాలను యుద్ధం నివారించేందుకు మరికొన్ని మా నవ సంక్షేమ కార్యక్రమాలకు భిన్నంగా మారకుండా ఉండే లక్ష్యంతో అమెరికాలోని న్యూయార్క్‌లో ఐక్యరాజ్యసమితి (యుఎన్ఓ) ఏర్పాటైంది. అయితే కొన్నేళ్లుగా ప్రపంచంలో యుద్ధాలు వివిధ దేశా ల మధ్య జరుగుతున్నా అడ్డు కోవలసిన యుఎన్ఓ అసలు పట్టించుకోకుండా ప్రేక్ష క పాత్ర వహిస్తున్నదని ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి ఇది వాస్తవం కూడా. ఇజ్రాయిల్, హమాస్, రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య సుమారు రెండేళ్లుగా జరుగు తున్న యుద్ధంలో ఆస్తి ప్రాణ నష్టాలు దా రుణంగా సంభవిస్తున్నా ఏ మాత్రం పట్టించుకోకపోగా ఈనెలలో ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య అత్యంత భయానకంగా మొదలైన యుద్ధాన్ని కూడా ఐరాస పట్టించుకు న్నట్టు కనిపించడం లేదు. పైగా రగులుతున్న రావణకాష్టంలో ఐరాసలో శాశ్వత సభ్యత్వం కలిగిన అగ్రదేశాలు మరింతగా ఆజ్యం పోస్తూ యుద్ధాన్ని ఉధృతం చేసే ప్రయత్నం చేయటం మరింత విషాదకరం. ఐక్యరాజ్యసమితి స్థాపనకు ముఖ్య కారణం పరిశీలిస్తే అసలు విషయాలు బోధపడతాయి. ఐరాస రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1945 అక్టోబర్ 24న అధికారికంగా ప్రారంభమైంది. దాని చార్టర్‌ని చైనా, ఫ్రాన్స్, సోవియట్ యూనియ న్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, ఇతర దేశాలకు సంతకం చేసి, వారు ఆమోదించిన తరువాత ఉనికిలోకి వచ్చింది.ప్రస్తుతం 75 సంవత్సరాలు గడచినా తొలుత రూపొందించిన చార్టర్ ప్రకారం అంతర్జాతీయ శాంతిభద్రతలు కాపాడటం, అవసరమైన వారికి మానవతా సహాయం చెయ్యటం వంటివాటితో పాటు మానవ హక్కులు పరిరక్షించటానికి కృషి కూడా ఐరాస ఆధ్వర్యంలో పెద్దగా జరగడం లేదు. అంతర్జాతీయ చట్టాలను నిలబెట్టే దిశగా ఆశించిన మేర ఆ సంస్థ అంతగా చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.అంతర్జాతీయ శాంతి కి ముప్పు ఉందా లేదా దురాక్రమణ చర్య ఉందా అని నిర్ణయించడానికి ఏర్పాటైన 15 మంది సభ్యులతో కూడిన భద్రతా మండలి సభ్యులు వుంటారు. అంతర్జాతీయ శాంతి భద్రతలు కాపాడటం ఈ మండలి ముఖ్య భాధ్యత. వీరంతా ఒక్కో ఓటును కూడా కలిగి ఉంటారు.వీరు ఆదేశించిన నిర్ణయాలను అన్ని సభ్యదేశాలు పాటించాల్సి వుంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ భద్రతామండలి అంతర్జాతీయ శాంతిభద్రతలను పరిరక్షించటానికి లేదా పునరుద్ధరించటానికి అంక్షలు విధించటానికి లేకుంటే బల ప్రయోగం చేసి కాపాడే అధికారాన్ని సైతం కలిగి వుంది. ఈ ఆర్థిక సంవత్సరం ఈ భద్రతామండలిలో సభ్యులుగా మనకు అత్యంత శత్రువైన పాకిస్థాన్‌తో సహా పన్నెండు దేశాలు వున్నాయి. అవి అల్జీరియా, చైనా, డెన్మార్క్, ఫ్రాన్స్, గ్రీస్, గయాన, పనామా, రిపబ్లిక్ కొరియా, రష్యా, సియెర్రా లియోన్, స్లోవేనియా దేశాలు వున్నాయి. అక్షరమాల ప్రకారం ఒక్కొక్క నెల ఒక్కో సభ్య దేశం మండలి అధ్యక్ష పదవిని నిర్వహించటం జరుగుతుంది.అయినా, ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వ త సభ్యతం కలిగిన చైనా, ఫ్రాన్స్, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్‌లు. కాగా ఈ దేశాలు అతిముఖ్య తీర్మానాలకు సంబంధించిన ఓటింగ్‌లో వీటో అధికారం కలిగి ఉన్నాయి. దాంతో ఈ ఐదు దేశాలు 'ఆడిందే అట పాడిందే పాట' అని చెప్పాలి. ఈ శాశ్వత సభ్యత్వం కలిగిన ఐదు దేశాలు రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో మిత్రదేశాలుగా ఉండి ఆ యుద్ధంలో విజేతలుగా నిలిచాయి.నాటి నుంచి ప్రపంచం లోనే అత్యంత శక్తివంతమైన సైనిక దళాలను నిర్వహిస్తున్నాయి. అలాగే, ప్రపంచం లోనే 10 అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుల జాబితాలో ఈ ఐదు దేశాలు వున్నాయి. ఇంకా అనేక మౌలిక సిద్ధాంతాలతో ఏర్పాటైన ఈ ఐక్యరాజ్యసమితిలో సుమారు పదివేల మంది ఉద్యోగులు వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. అయినప్పటికీ యుద్ధం పేరుతో రగులుతున్న పలు దేశాల్లో జోక్యం చేసుకోవటానికి ఐక్యరాజ్యసమితి ముందుకు రాలేని స్థితి. కారణం ఈ ఐదు శాశ్వత సభ్యదేశాలు 'తానా అంటే తందాన అనటమే' అనే ఆరోపణలు వున్నాయి. 2019 జూన్ 13న ఐక్యరాజ్యసమితి వచ్చే 2030 నాటికి ప్రపంచ ఆర్థిక నివేదికను సుస్థిర పరిచే అజెండాని వేగవంతం చెయ్యటానికి సంతకాలు చెయ్య టం జరిగింది. అయితే, సభ్య దేశాలు 2025 నాటికి కూడా సభ్యత్వం చెల్లింపులో జాప్యం చేసిన కారణంగా సమితి ఆర్థిక సంక్షోభంలో వుంది.వీటిలో ముఖ్య సభ్య త్వం కలిగిన యునైటెడ్ అమెరికా తరచూ కావాలని యునైటెడ్ నేషన్స్‌ని ప్రభావితం చెయ్యటానికి సభ్యత్వ చెల్లింపుల్లో ఆలస్యం చేయటంతో ఇతర దేశాలు కూడా దీన్ని అనుకరించి సభ్యత్వం చెల్లించటంలో అల క్ష్యం చెయ్యటం జరుగుతోంది. ఫలితంగా ఐక్యరాజ్యసమితి ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. చివరికి మొత్తం 193 సభ్య దేశాలకుగాను గత మే19 నాటికి కేవ లం 61 దేశాలు తమ బకాయలను పూర్తి గా చెల్లించటంతో కొంత ఆర్థిక స్థితి మెరుగయ్యింది. శాశ్వత సభ్యత్వం వున్న ఐదు దేశాలు మానవాళికి ముప్పు కలిగించే యుద్ధం సంభవించినప్పుడు దానిని నివారించేందుకు జోక్యం చేసుకోవు. కారణం వాటి ఆయుధ ఉత్పత్తుల వ్యాపారం జో రందుకోవాలనేది దాని వెనుక వున్న ప్రధాన లక్ష్యం అన్నది నిపుణుల విశ్లేషణ. ఇవి అన్నీ పరిశీలిస్తే యుద్ధాన్ని ఆపలేని ఐక్యరాజ్యసమితి చేతులు ఎత్తేసినట్టే కనిపిస్తున్నది. 'ఎవరి దారి వారి ని వారు చూసుకోమనే' ఉద్దేశ్యంతో వున్న ఆ అంతర్జాతీయ సంస్థ 'వుంటేమి లేకుంటే నేమి' అని అనేక దేశాలు ప్రశ్నిస్తున్నాయి.

# రేవంత్ బీహార్ కు రండి...

పాట్నా, జూన్ 28, ఇందులో బాగా సక్సెస్ అయింది మాత్రం ఐ ప్యాక్ అధినేత ప్రశాంత్ కిషోర్. అతని బృందంలో పనిచేసి.. ఆ తర్వాత వేరు కుంపటి పెట్టుకున్న రాబిన్ సింగ్. ప్రశాంత్ కిషోర్ మాటలన్నీ విచిత్రంగా ఉంటాయి. ఆయన వ్యూహాలు మొత్తం అత్యంత దారుణంగా ఉంటాయి. ప్రత్యర్థి పార్టీని ఇష్టానుసారంగా తిట్టడం.. దారుణంగా విమర్శలు చేయడం.. ఒక రకమైన విద్వేషాలకు పాల్పడడం వంటివి అతని రూపకల్పనలో ఒక భాగం. అయితే ఇవన్నీ కూడా విజయవంతం కాలేదు. విజయవంతమైనప్పుడు ప్రశాంత్ కిషోర్ డబ్బా కొట్టుకున్నాడు. భారీగా డబ్బులు సంపాదించాడు. క్రితం సారి బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినప్పుడు పోటీలో ఉంటానని చెప్పి ఆ తర్వాత యూటర్న్ తీసుకున్నాడు.ఇప్పుడేమో ఒక రాజకీయ పార్టీని పెట్టి.. బీహార్ ఎన్నికల్లో ప్రచారం చేస్తానని చెబుతున్నాడు. అంతేకాదు తను బీహార్ ఎన్నికల్లో గేమ్ చేంజర్ అవుతానని చెప్పుకుంటున్నాడు. ఇందులో భాగంగానే తనకు మాత్రమే సాధ్యమైన విమర్శలు చేస్తున్నాడు. అంతేకాదు విద్వేషాలు రగిలించే విధంగా కామెంట్లు చేస్తున్నాడు. ఇక ఇటీవల కాలంలో పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలలో పాల్గొంటూ నెత్తికి అరికాలికి సంబంధం లేని వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రముఖంగా ప్రచారంలో ఉంటున్నాడు. వాస్తవానికి ప్రశాంత్ కిషోర్ కు తెలిసింది అది మాత్రమే. సోషల్ మీడియాలో ఎంత రచ్చ లేపాలో ప్రశాంత్ కిషోర్ కు తెలుసు. అందువల్లే అతడు విద్వేషాన్ని రగిలించే విధంగా వ్యాఖ్యలు చేస్తూ ఉంటాడు.ఒక పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ప్రశాంత్ కిషోర్.. బీహార్ ఎన్నికలపై విచిత్రమైన వ్యాఖ్యలు చేశాడు. అసలు బీహార్ రాష్ట్రానికి సంబంధం లేని రేవంత్ రెడ్డి పేరు ప్రస్తావించాడు. కాంగ్రెస్ పార్టీ బీహార్ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో విజయం సాధిస్తుందని అనుకుంటున్నదని.. కానీ అది సాధ్యం కాదని ప్రశాంత్ కిషోర్ చెప్పాడు. అంతేకాదు ఒకవేళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి కనుక తీసుకొస్తే అది ఇబ్బందికరమవుతుందని వ్యాఖ్యానించాడు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని.. ఇక్కడ మొత్తం పరిస్థితి విచిత్రంగా ఉందని ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యానించాడు.ఎప్పుడైతే ప్రశాంత్ కిషోర్ ఆ వ్యాఖ్యలు చేశాడో.. కోతికి దొరికింది కొబ్బరి చిప్ప అన్నట్టుగా గులాబీ పార్టీ సోషల్ మీడియాను పర్యవేక్షించేవారు రెచ్చిపోవడం మొదలుపెట్టారు. చూశారా రేవంత్ రెడ్డి పరిస్థితి ఎలా ఉందో.. చివరికి ప్రశాంత్ కిషోర్ కూడా విమర్శలు చేస్తున్నాడు. బీహార్ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో ప్రచారానికి రేవంత్ రెడ్డి గనక వెళితే వచ్చేది 0 ఫలితమే అన్నట్టుగా గులాబీ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని పర్యవేక్షించేవారు ఆరోపిస్తున్నారు.. రేవంత్ రెడ్డి కనీసం ఎన్నికల ప్రచారానికైనా వెళ్తున్నాడు. గులాబీ పార్టీ నాయకులకు ఆమాత్రం కూడా లేదు కదా.. దేశంలో చక్రాలు తిప్పుతానని వ్యాఖ్యానించిన కేసీఆర్ ఇప్పుడు వ్యవసాయ క్షేత్రానికి మాత్రమే పరిమితమయ్యాడు కదా.. మరి ఆ విషయం గులాబీ నాయకులకు తెలియదా.. తెలిసిన కూడా తెలియనట్టు నటిస్తున్నారా?

# జూరాల ప్రాజెక్టుపై నీలినీడలు

మహబూబ్ నగర్, జూన్ 28, జూరాల ప్రాజెక్టులోని ఇనుప తాళ్లు (రోప్‌లు) తెగిపోయాయి. మరోవైపు భారీగా వరద నీరు తరలివస్తోంది. అయితే 12వ నంబరు గేటు నుంచి నీళ్లు లీకవుతున్నాయి. దీంతో ప్రాజెక్ట్ గేట్ల నిర్వహణపై విమర్శలు వినిపిస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు.కృష్ణా బేసిన్‌లోని జూరాల ప్రాజెక్ట్ భద్రతపై నీలినీడలు అలుముకుంటున్నాయి. తాజాగా నాలుగో గేట్ ఇనుప రోప్(తాళ్లు) తెగిపోవడంతో గేట్ల నిర్వహణపై ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు ఎగువ నుంచి భారీ వరద తరలివస్తోంది. దీంతో ప్రాజెక్ట్ భద్రతపై వెంటనే చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

జూరాల ప్రాజెక్ట్ – ముఖ్యమైన అంశాలు:

కృష్ణా బేసిన్ లోని తెలంగాణ పరిధిలో ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్(ఆత్మకూరు– గద్వాల మధ్య) ఉంటుంది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఈ ప్రాజెక్ట్ జలప్రదాయినిగా నిలుస్తోంది.

ఈ జూరాల ప్రాజెక్ట్ 1997లో వినియోగంలోకి వచ్చింది. మొత్తం 67 రేడియల్ గేట్లు ఉన్నాయి. ఇందులో కొన్నిగేట్ల రోప్‌లు నీటి తాకిడితో తుప్పుపట్టాయి. అంతేకాకుండా కొన్ని గేట్ల నుంచి నీటి లీకేజీ సమస్య ఉంది. గేట్ల మరమ్మత్తుల కోసం 2022లో రూ.11 కోట్లతో టెండర్లు పిలించారు. ఈ పనులు ప్రారంభయ్యాయి. అయితే అనుకున్నంత పురోగతి కనిపించటం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ప్రస్తుతం రోప్‌ల మార్పిడి పనులు జరుగుతున్నాయి. అయితే తాజాగా నాలుగో గేట్ ఇనుప రోప్ తెగిపోవడంతో ప్రాజెక్ట్ గేట్ల నిర్వహణపై ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు ఎగువ నుంచి లక్ష క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. 12 గేట్ల ద్వారా అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలుగా ఉంటుంది. దీని కింద 1.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది.

తాజా పరిస్థితులపై అధికారులు స్పందిస్తూ? మరమ్మతు పనులు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. అయితే ముందస్తుగా వరద రావడం ఆటంకంగా మారిందని అంటున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు వచ్చిన ముప్పు ఏమీ లేదని అభిప్రాయపడుతున్నారు.

జూరాల ప్రాజెక్టులోని గేట్ రోప్ తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ప్రాజెక్టు నిర్వహణ కూడా రాకపోవడం వల్లే ఇవాళ జూరాల ప్రాజెక్టు డేంజర్ లో పడిందని విమర్శిస్తోంది. జూరాలకు క్రమంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తోంది.

ప్రభుత్వం వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు, ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్ ఫ్లో ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూరాల ప్రాజెక్టుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు.

# కొడుకు, కూతురు మధ్య బాపు



హైదరాబాద్, జూన్ 28, బీఆర్ఎస్ లో ఏదో బయటకు కనపడని రాజకీయం నడుస్తుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితల మధ్య అంతర్గత వార్ నడుస్తున్నట్లే కనిపిస్తుంది. అన్న నాయకత్వాన్ని కవిత అంగీకరించినట్లు కనిపించడం లేదు. అందుకోసమే తెలంగాణ జాగృతి సంస్థను తిరిగి యాక్టివ్ చేశారు. అన్నివిభాగాలను నియమించారు. తానే జాగృతి చీఫ్ అని ప్రకటించుకున్న కవిత తనంతట తానే కార్యక్రమాలను డిజైన్ చేసుకుంటున్నారు. కేసీఆర్ కు లేఖ బహిర్గతమయినప్పుడు, కేటీఆర్ పై ఆఫ్ ది రికార్డులో కవిత కేటీఆర్ పైవిమర్శలు చేసినప్పుడు ఆయన హైదరాబాద్ లో లేరు. విదేశాల్లో ఉన్నారు. విదేశాల నుంచి వచ్చిన కేటీఆర్ కవిత వ్యాఖ్యలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు కాని దూరం మాత్రం పెరిగినట్లు కనిపిస్తుంది.ఈ నెల 11న కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ఎదుటకు విచారణకు వస్తున్న సందర్భంలో కవిత ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కు వెళ్లారు. అక్కడ కవిత ఉందనేమో తెలియదు కానీ కేటీఆర్ మాత్రం నాడు ఫామ్ హౌస్ కు వెళ్లలేదు. కేసీఆర్ వెంట కమిషన్ ఎదుటకు కూడా కేటీఆర్ వెళ్లలేదు. మరొకవైపు కేటీఆర్ ను ఫార్ములా ఈరేసు కేసులో ఈనెల 16వ తేదీన ఏసీబీ అధికారులు విచారణకు పిలిచినప్పుడు అందరు నేతలు కేటీఆర్ వద్దకు వచ్చారు. అయితే ఆరోజు కవిత జగిత్యాల పర్యటనకు వెళ్లడం కూడా ఇద్దరి మధ్య దూరం కొనసాగుతుందన్న విషయం కనపడుతుంది. ఎందుకంటే కేటీఆర్ తనను అరెస్ట్ చేయవచ్చని నాడు చేసిన వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలందరూ వచ్చినా కవిత మాత్రం రాకపోవడం పార్టీలోచర్చనీయాంశమైంది. సొంత కార్యక్రమాలతో కవిత... దీనికి తోడు కల్వకుంట్ల కవిత గత కొన్ని రోజుల నుంచి తెలంగాణ భవన్ కు దూరంగానే ఉంటున్నారు. పైగా కేసీఆర్ నుకమిషన్ విచారణకు పిలిచిందని ఇందిరాపార్కు వద్ద ధర్నా చేస్తే బీఆర్ఎస్ నేతలు ఎవరూ అక్కడకు హాజరు కాలేదు. ఇప్పుడు కవిత ఏకంగా తనంతట తాను సొంతంగా కార్యక్రమాలను డిజైన్ చేసుకుంటూ పిలుపునిస్తుండటం చర్చనీయాంశమైంది. బీసీల రిజర్వేషన్లపై పోరాటానికి కవిత సిద్ధమయ్యారు. జులై 17వ తేదీన రైల్ రోకోకు పిలుపు నిచ్చారు. అంతే కాదు అవసరమైతే ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తామని కూడా తెలిపారు. ఇలా మరొక వైపు కేసీఆర్ రైతులకు అనుకూలంగా కొన్ని ఆందోళన కార్యక్రమాలు చేయాలని కార్యక్రమాలకు పిలుపు నిచ్చారు. ఇందుకోసం కేటీఆర్ పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు కేటీఆర్ కార్యక్రమాలు మరొకవైపు... ఇలా అన్న కేటీఆర్ ఒక వైపు వేరేలా కార్యక్రమాలను రూపొందించుకుంటుంటే...మరొకవైపు సోదరి కవిత మరొక అంశాన్ని తీసుకుని జనంలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇద్దరివీ వేర్వేరు దారులన్నది స్పష్టంగా తెలుస్తోంది. తాను కేసీఆర్ నాయకత్వాన్ని తప్పించి మరొకరి నాయకత్వాన్ని అంగీకరించబోనని కవిత తేల్చి చెబుతుండగా, కేటీఆర్ మాత్రం కవిత కార్యక్రమాలకు ఎవరూ వెళ్లవద్దంటూ బీఆర్ఎస్ నేతలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జోక్యం చేసుకోవాల్సిన కేసీఆర్ మాత్రం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఇలా అన్నా చెల్లెళ్లు కారు స్టీరింగ్ ను చెరొక చేతుల్లోకి తీసుకోవడంతో అది ఎటువైపు పయనిస్తుందన్నది క్యాడర్ లో మాత్రం అయోమయం నెలకొంది. మొత్తం మీద బీఆర్ఎస్ లో ఏదో జరుగుతుంది. అది కేసీఆర్ కు తెలిసి జరుగుతుందా? తెలియక జరుగుతుందా? అన్నది మాత్రం భవిష్యత్ లో తేలనుంది.

# మొహర్రం ఉత్సవాలు ప్రారంభం

అదిలాబాద్, జూన్ 28, మొహర్రం ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. కుల, మత భేదాలు, చిన్నా పెద్ద తేడాలేకుండా అంతా భక్తి శ్రద్ధలతో మొహర్రం నిర్వహించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో మతసామరస్యానికి ప్రతీకగా ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో హుస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో పీరీల ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తువస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో ఇప్పటికే నిర్వాహకులు పీర్ల బంగ్లాలను శుభ్రం చేయడం, విద్యుత్తు దీపాల అలంకరణ పనుల్లో నిమగ్నమయ్యారు. పదిరోజుల పాటు నియమనిష్ఠలు, హిందూముస్లింలు ఐక్యతతో వీటిని నిర్వహిస్తారు.రయ్యాడి అంటేనే పీర్ల పండుగ స్పెషల్ అని అందరు అంటుంటారు. ఇక్కడ మొహర్రం సందర్భంగా జరిగే ఉత్సవాలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్, పక్కనున్న మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. హుస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో పీర్లనూ దర్శించుకొని తమ మొక్కులు చెల్లిస్తారు. రాష్ట్రంలోనే పేరుగాంచిన రుయ్యాడి హుస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో మోహర్రం సందర్భంగా ఆలయ కమిటీల నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం ఉత్సవాలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లోను ఆదివాసులు సైతం ఘనంగా జరుపుకుంటారు. హుస్సేన్ హుస్సేన్, డోలా, సవారీ, పులిఖేల్ తదితర పీర్ల పేరిట ఈ ఉత్సవాలను జరుపుకుంటారు. సాంప్రదాయ డప్పు చప్పులతో రకరకాల వాయిద్యాలు వాయిస్తూ పది రోజులపాటు గ్రామాల్లో ఎంతో సందడిగా ఈ మొహర్రం ఉత్సవాలను జరుపుకుంటారు. పది రోజుల మొహర్రం ఉత్సవాలలో ప్రతి రోజు ప్రారంభించే ముందు పీర్లకు ప్రత్యేకంగా దేవ్ కా బాజా అనేది ఉంటుంది. దీన్ని "ధనక ధద్దన్ ధన్...ధనక ధద్దన్ ధన్" ఇలా ఈ వాయిద్యాన్ని వహిస్తారు.అనంతరం మిగతా అన్ని రకాల వాయిద్యాలు వాయిస్తారు. ఇందులో ధూలే, గోండీ, పర్ధాని, రుమాలీ, తీన్ పావులీ, ఘోడాఖేల్, తదితర రకాల వాయిద్యాలను వాయిస్తూ ఈ మొహర్రం ఉత్సవాలను సంబరంగా జరుపుకుంటారు. ప్రస్తుతం ఆదివాసి గ్రామాల్లో ఆకాడి పండుగలను ఆదివాసీలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఆకాడి పూజల తర్వాతే ఆదివాసీలు డప్పు చప్పులను వాయించడం మొదలుపెడతారు. నేటి నుంచే గ్రామాల్లో మొహరం ఉత్సవాలు ప్రారంభం కావడంతో, మొహర్రం ఉత్సవాలు నిర్వహించే గ్రామాలలో ముందుగా ఆకాడి పండుగలను జరుపుకుంటున్నారు. తర్వాత పీర్ల పండుగలను పది రోజుల పాటు ఘనంగా నిర్వహించుకోనున్నారు





# బల్కంపేట్ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి మందకృష్ణ కు ఆహ్వానం

**హైదరాబాద్ జూన్ 28 : (ప్రజాబలం న్యూస్ )**బీబల్కంపేట్ శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణానికి రావలసిందిగా ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత రత్న పొలిమేర సంతోష్ కుమార్ మాదిగ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్బంగా మంద కృష్ణ కు పద్మశ్రీ వచ్చినందుకు శాలువాతో ఆయనను సత్కరిస్తూ శుభాకాంక్షలు తెలిపారు%వవ% కార్యక్రమం లో నారాయణ సతీష్ రామేశ్వరం రమేష్ రాములు మరియు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు

# ఇవాళే పసుపు బోర్డు ప్రారంభం

నిజామాబాద్, జూన్ 28, కేంద్ర హోంమంత్రి అమిత్ షా జూన్ 29న నిజామాబాద్‌లో పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు దేశవ్యాప్తంగా ఉన్న పసుపు రైతులకు ఒక చారిత్రక మైలురాయి అని, తెలంగాణకు గర్వకారణమైన క్షణం అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అభివర్ణించారు.జూన్ 29న జరగనున్న భారీ కిసాన్ సభ కోసం నిజామాబాద్‌లో జరుగుతున్న ఏర్పాట్లను మంత్రి కిషన్ రెడ్డి పరిశీలించారుకేంద్ర హోంమంత్రి అమిత్ షా పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభిస్తారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కూడా అయిన కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడు ధర్మపురి అరవింద్, ఇతర పార్టీ నాయకులు కూడా హాజరయ్యారు.'బోర్డు ప్రారంభం అనంతరం కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అమిత్ షాతో పాటు ఇతర మంత్రులు, అధికారులతో కలిసి తదుపరి కార్యాచరణపై చర్చలు జరుపనున్నారు. పసుపు ధరలు పెరిగేలా, వ్యాల్యూ యాడెడ్ ఉత్పత్తుల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటాం. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు గౌరవం పెరగాలన్నదే ఉద్దేశ్యం.నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుచేయడం ప్రధాని మోదీ పాలనలో తెలంగాణ రాష్ట్రానికి లభించిన ఒక అద్భుత బహుమతి..' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.'మాజీ ఎంపీ ధర్మపురి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. వారి జీవితంలో చివరి దశలో బీజేపీ కి దగ్గరయ్యారు. డీఎస్ ప్రథమ వర్ధంతి జూన్ 29న జరగనుంది. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాను అభ్యర్థించారు. అమిత్ షా ఈ అభ్యర్థనను పెద్ద మనసుతో అంగీకరించారు. జూన్ 29న రైతు సభకు ముందు క్రమంలో డి.శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుంది..' అని వివరించారు.c

పసుపు బోర్డుతో ఏం ఉపయోగం?

దేశవ్యాప్తంగా పండే కీలకమైన పంటలపై పరిశోధనలు, దిగుబడి పెంచడం, మార్కెటింగ్ వంటి అంశాలను అధ్యయనం చేసేందుకు, రైతులకు సలహాలు సూచనలు ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఆయా పంటలకు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేస్తుంది.అలా పసుపు సహా 52 సుగంధ ద్రవ్యాలకు కలిపి జాతీయ సుగంధ ద్రవ్యాల (స్పైసెస్) బోర్డు ఒకటి 1987లో ఏర్పాటు చేశారు.కేరళలోని కొచ్చిలో దీని ప్రధాన కార్యాలయం ఉంది.దీనికి 2010 నుంచి గుంటూరు, వరంగల్‌లో ప్రాంతీయ కార్యాలయాలు పెట్టారు. నిజామాబాద్, పాడేరు, ఖమ్మం, వరంగల్, హైదరాబాద్‌లలో స్పైస్ బోర్డుకు సంబంధించిన వివిధ కార్యాలయాలు ఉన్నాయి.నిజామాబాద్ దగ్గరలో ఉండే స్పైసెస్ బోర్డు కార్యాలయం పసుపు పంటపై పనిచేస్తుంది.అయితే నిజామాబాద్ ప్రాంతీయ కార్యాలయం కాకుండా పూర్తిస్థాయిలో పసుపు కోసమే బోర్డు కావాలన్నది స్థానిక రైతుల డిమాండ్.

'టీ బోర్డు, పొగాకు బోర్డులాగా పసుపు బోర్డు ఉంటే రైతులకు లాభం. స్పైసెస్ బోర్డులో పసుపు పంటకు ప్రాధాన్యం లేదు. ప్రత్యేకంగా బోర్డు ఉంటే రైతులకు నమ్మకం ఉంటుంది. అందుకే మేం బోర్డు విషయంలో ఒత్తిడి చేస్తున్నాం." పసుపు బోర్డు కోసం పోరాడుతోన్న సమయంలో చెప్పారు నిజామాబాద్‌కు చెందిన రైతు నాయకుడు ఉప్పల ప్రభాకర్."అన్ని సుగంధ ద్రవ్యాలపై కాకుండా కేవలం పసుపుపైనే పనిచేసే ఈ కొత్త బోర్డు పసుపు పంటపై పరిశోధన, మార్కెట్ పెంచడం, కొత్త మార్కెట్ సృష్టించడంపై పనిచేస్తుంది." అని భారత ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.కొత్త వంగడాలు కనిపెట్టడం, తెగుళ్ల నివారణకు పనిచేయడం, యాంత్రీకరణ, రైతులకు సూచనలు, మార్కెటింగ్ పెంచడం, నాణ్యత పెంచడం వంటి పనులపై ఈ బోర్డు శ్రద్ధ పెడుతుంది.ఇప్పటికే నిజామాబాద్ (కమ్మరపల్లి)లో పసుపు పరిశోధన కేంద్రం విషయంలో రైతులకు అవగాహన పెరిగింది.వారి పరిశోధనల ఫలితాలు, కొత్త వంగడాలు రైతులకు చేరుతున్నాయి.కానీ అది బోర్డులో భాగమైతే మరింత లాభదాయకంగా ఉంటుందంటున్నారు స్థానికులు.2017 ఆగస్టులో అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవిత పసుపు బోర్డు ఏర్పాటు కోసం ప్రధాని మోదీని కలిశారు. 2018లో సురేశ్ ప్రభు స్పైసెస్ డెవలప్‌మెంట్ పార్క్ ప్రకటించారు. 2018లో పసుపు బోర్డు ఎన్నికల అంశంగా మారింది.

టీఆర్ఎస్ తరపున లోక్‌సభకు పోటీ చేసిన కవితకు వ్యతిరేకంగా 178మంది రైతులు ఎంపీ స్థానానికి నామినేషన్లు వేశారు. కాశీలోనూ మోదీపైనా పలువురు నామినేషన్లు వేశారు."బీజేపీ ఎంపీగా గెలిచిన తరువాత పసుపు బోర్డును తీసుకురాకపోతే రాజీనామా చేస్తా" అని బాండు పేపర్ పై రాసి హామీ ఇచ్చిన ధర్మపురి అరవింద్ ఆ ఎన్నికల్లో గెలిచారు.కానీ ఆ తరువాత ఆయన (2019 ? 2024) హయాంలో పూర్తి స్థాయి పసుపు బోర్డు ఏర్పాటు చేయలేకపోయారు.కానీ, దానికి సంబంధించిన ఇతర కార్యాలయాలు వచ్చాయి.

మద్దతు ధర కావాలి

2020 జనవరిలో నిజామాబాద్‌లో స్పైసెస్ బోర్డు రీజినల్ ఆఫీసు ఏర్పాటు చేశారు.ఇందులో పసుపు, మిర్చి రెండు పంటలకు సంబంధించిన వ్యవహారాల పర్యవేక్షణ ఉంటుంది.అంతే కాకుండా రైతులకు అందే పాలిష్లు, బాయిలర్ల సంఖ్య గతంకంటే గణనీయంగా పెరిగింది. రాయితీ ధరపై వీటిని ఇస్తున్నారు.తరువాత కూడా ఈ అంశం రగులుతూనే ఉంది.2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ పాలమూరు ప్రజాగర్జనలో పసుపు బోర్డు గురించి ప్రకటించారు.ఆ తరువాత 2023 అక్టోబరులో ప్రభుత్వం గెజిట్ ఇచ్చేసింది.ఇన్నాళ్లకు మళ్లీ నిజామాబాద్ కేంద్రంగా తాత్కాలిక కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా హడావుడిగా ప్రారంభోత్సవం చేస్తున్నారు."నిజామాబాద్ పసుపు బోర్డు ప్రయత్నిస్తామని చాలాసార్లు అన్నారు మొత్తానికి ప్రకటించారు. అది రైతులు ఎప్పటినుంచో కోరుతున్నది. అయితే బోర్డు ప్రకటించడమే కాదు దానికి తగినన్ని నిధులు ఇవ్వాలి. అలాగే పసుపుకి మద్దతు ధర లేదు. పసుపుకి మద్దతు ధర వచ్చేలాగా ఈ బోర్డు ప్రయత్నం చేయాలి. దీంతోపాటు జీడి, కొబ్బరి, కాఫీ బోర్డులు, ఆయా పంటల ధరలు తగ్గినప్పుడు అవే స్వయంగా పంటను కొని అంతర్జాతీయ మార్కెట్లోకి ఎగుమతి చేసే పరిస్థితి ఉంది. పసుపు విషయంలో ఈ బోర్డు కూడా అలా చేస్తే మంచిది. దీంతోపాటుగా పరిశోధన మరింత పెంచి రైతుకు ఉపయోగ పడాలంటున్నారు రైతు స్వరాజ్య వేదికకు చెందిన కన్నెగంటి రవి.

భారత్‌లో పసుపు ఎందుకు ప్రత్యేకం?

భారతదేశంలో పసుపు హిందూ సంప్రదాయంతో ముడిపడి ఉంది. అంతే కాకుండా ఆహార పదార్థాలు, సౌందర్య సాధనాలు, ఔషధాల్లోనూ పసుపును ఉపయోగిస్తారు.భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు కూడా.2022-23 సంవత్సరంలో 11.61 లక్షల టన్నులతో ప్రపంచంలో మూడింట రెండో వంతు పసుపు భారత్ ఉత్పత్తి చేయగా, పసుపులో ప్రపంచ వాణిజ్యంలో భారత్ కు 62% వాటా ఉంది.2022-23లో భారత్ నుంచి వివిధ దేశాలకు 1.534 లక్షల టన్నుల పసుపు, పసుపు ఆధారిత ఉత్పత్తులు ఎగుమతయ్యాయి.దేశంలోని 20 రాష్ట్రాల్లో పసుపు పండించినా, ఎక్కువగా మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో ఉత్పత్తి అవుతోంది.అధ్యక్ష, పదవితోపాటు ఆయుష్ మంత్రిత్వ శాఖ నుంచి సభ్యులు, కేంద్ర ప్రభుత్వ ఔషధాలు, వ్యవసాయం ఽ రైతు సంక్షేమం, వాణిజ్యం ఽ పరిశ్రమల శాఖలు, అలాగే మూడు రాష్ట్రాల నుంచి సీనియర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు (రొటేషన్ ప్రాతిపదికన), అలాగే పరిశోధనలో నిమగ్నమైన ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు, పసుపు రైతులు, ఎగుమతిదారులు సభ్యులుగా ఉంటారు.ఇక దీని కార్యదర్శిని వాణిజ్య శాఖ నియమిస్తుంది.ఈ సంస్థ కింద ప్రాంతీయ, డివిజినల్, ఫీల్డు కార్యాలయాలు ఉంటాయి.పసుపు బోర్డుకు కూడా ఇలాంటి బ్రాంచి కార్యాలయాలు దేశంలో పసుపు పండించే ఇతర ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

## రియల్ ఆపడం ఎవరి తరం...

హైదరాబాద్, జూన్ 28, హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగానికి ఎప్పటికీ కొదవలేదు. ఎప్పటికప్పుడు కొత్త ప్రాజెక్టులు ఊరిస్తుంటాయి. హైదరాబాద్ నగరం పెరగటమే కాని, నగరంలో రియల్ ఎస్టేట్ తగ్గిన కాలం అస్సలు లేదనే చెప్పాలి. 1990వ దశకం నుంచి ప్రారంభమయిన ఈ ఉధృతి అలాగే కొనసాగుతుంది. పాలకులు, వారి పాలసీలతో సంబంధం లేకుండా పెరిగే ఏకైక నగరం హైదరాబాద్ మాత్రమే. బెంగళూరుకు మించి హైదరాబాద్ నగరం విస్తరించింది. అందుకే మౌలిక సదుపాయాల కల్పనలో ఏ ప్రభుత్వమయినా కోట్ల రూపాయల నిధులను కేటాయిస్తుంది. ఇక మంచి వెదర్ తో పాటు కాస్మోపాలిటన్ సిటీగా మారడం, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే నగరం హైదరాబాద్ మాత్రమే.అందుకే ఏ ప్రభుత్వం వచ్చినా హైదరాబాద్ నగరం విస్తరణకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. పాలసీలను రూపొందించుకోవాల్సి ఉంటుంది. అందరికీ తాగు నీటిని అందించేలా ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక మెట్రో రైలు, ప్లై ఓవర్లతో ట్రాఫిక్ చిక్కులకు చెక్ పెట్టే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫోర్త్ సిటీని కూడా అభివృద్ధి చేయడం ప్రారంభించింది. తాజాగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో నియో పాలిస్ మరో భారీ ప్రాజెక్టును నిర్మిస్తుంది. దీని విలువ 3,169 కోట్ల రూపాయలుగా అంచనా. దీనికి కాస్ కేడ్స్ నియోపోలిస్ పేరుతో నిర్మిస్తున్నట్లు నిర్మాణ సంస్థ ప్రకటించింది. మొత్తం ఐదు బ్లాక్ లలో ఆరు అంతస్తులను నిర్మిస్తున్నట్లు ప్రకటించింది. మొత్తం 1,189 ఫ్లాట్లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది. చదరపు గజం పది వేల రూపాయలుగా చెబుతోంది. ఇక అదనంగా పార్కింగ్, ఇతర సదుపాయాల కోసం అదనపు మొత్తాన్ని వసూలు చేస్తారు. దీంతో పాటు ట్రంప్ సంస్థ నిర్మించే మరో భవనాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ లో ట్రంప్ టవర్ అందుబాటులోకి వస్తే నగరం రూపురేఖలే మారనున్నాయి. అత్యంత ఎత్తైన ఈ టవర్ల నిర్మాణపనులు ప్రారంభ కానున్నాయి కోకాపేట్ లో నిర్మాణమయ్యే ట్రంప్ టవర్ కూడా ఏర్పాటయితే ఇక హైదరాబాద్ అభివృద్ధిని ఎవరూ అపలేరన్నది వాస్తవం. . కోకాపేట లోని నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ట్రంప్ టవర్స్ ను నిర్మించనున్నారు. వీటిని ట్రిబెకా డెవలపర్స్ నిర్మిస్తున్నట్లు ఇప్పటికే రియల్ ఎస్టేట్ రంగంలో జోరుగా ప్రచారం జరుగుతుంది. ట్రంప్ టవర్స్ అంచనా వ్యయం మూడు వేల ఐదు వందల కోట్ల రూపాయలు అని చెబుతున్నారు. మొత్తం నాలుగు వందల వరకూ లగ్జరీ ఫ్లాట్లను నిర్మించనున్నారు. ఒక్కొక్క ఫ్లాట్ ధర ఐదు కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని ప్రాథమిక అంచనా. ... ఇక మధ్యతరగతి ప్రజల కోసం కూడా అనేక అపార్ట్ మెంట్లు నగరానికి నాలుగువైపులా నిర్మాణమవుతున్నాయి. ఇటు మేడ్చల్, హయత్ నగర్, సాగర్ రోడ్డులో చాలా వరకూ నిర్మాణాలు ఊపందుకున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేయతలపెట్టిన ఫోర్త్ సిటీలో కూడా భూముల ధరలు పెరిగాయి. ఎంతగా అంటే ఇప్పుడు అక్కడ సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేయలేనంతగా పెరిగిపోయాయి. అక్కడకు మెట్రో రైలు ప్రతిపాదనను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తుంది. అది పూర్తయిందంటే అక్కడ కూడా అభివృద్ధిని ఆపడం ఎవరి తరమూ కాదు. ఇటు ధనిక, అటు మధ్యతరగతి ప్రజలకు అనుగుణంగా నివాస భవనాలు రెడీ టూ ఆక్యూపైకి సిద్ధంగా ఉండటంతో హైదరాబాద్ మరో ఏడాదిలో మరో పది లక్షల జనాభా పెరుగుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది.

## మరో వివాదాన్ని లేపిన రేవంత్



హైదరాబాద్, జూన్ 28,పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వాలు రేషన్ కార్డులపై ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నాయి. గతంలో రూ.2 కిలో బియ్యం ఇవ్వగా, తర్వాత రూ.5 తీసున్నారు. వైఎస్సార్ హయాంలో రూపాయికి కిలో ఇచ్చారు. ప్రస్తుతం మోదీ ప్రభుత్వం ఉచితంగా ఇస్తోంది. ఇక రేషన్ కార్డు లేని పేదల ఆకలి తీర్చేందుకు తమిళనాడులో మాజీ సీఎం జయలలిత అమ్మ క్యాంటీన్లు ప్రారంభించింది. దాని స్ఫూర్తితో ఏపీలో అన్న క్యాంటీన్లు, తెలంగాణలో అన్నపూర్ణ క్యాంటీన్లు ప్రారంభించారు. అయితే ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇందిర క్యాంటీన్లు తెరవడం వివాదానికి తెరతీసింది.తెలంగాణలో అన్నపూర్ణ కేంద్రాలను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చడం రాజకీయ చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చర్యగా, తమిళనాడులోని అమ్మ క్యాంటీన్లు, ఆంధ్రప్రదేశ్‌లోని అన్నా క్యాంటీన్ల నమూనాల స్ఫూర్తితో రూపొందింది. అయితే, ఈ పేరు మార్పు తెలంగాణ ఉద్యమ చరిత్రతో ముడిపడిన సున్నితమైన అంశాలను లేవనెత్తి, విమర్శలను రేకెత్తించింది.2014లో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అన్నపూర్ణ కేంద్రాలను ప్రారంభించింది. ఈ కేంద్రాలు పేదలకు రూ.5కే భోజనం అందించే లక్ష్యంతో రూపొందాయి, హైదరాబాద్‌లో 150కి పైగా కేంద్రాల ద్వారా రోజుకు 40 వేల మందికి ఆహారం అందుతోంది. ఇటీవల, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఈ కేంద్రాలను ఇందిరా క్యాంటీన్లుగా పేరు మార్చడానికి నిర్ణయించింది. అదనంగా, రూ. 5కే బ్రేక్‌ఫాస్ట్ను ప్రవేశపెట్టడం, 11 శాశ్వత నిర్మాణాలను పునరుద్ధరించడం, 139 కొత్త స్థానాల్లో క్యాంటీన్ల నిర్మాణం చేపట్టడం వంటి ప్రతిపాదనలు ఆమోదం పొందాయి. పాత అన్నపూర్ణ కేంద్రాలకే ఇందిర క్యాంటీన్లుగా పేరు మార్చాలని నిర్ణయించింది.ఇందిరా క్యాంటీన్ పేరు మార్పు నిర్ణయం తెలంగాణలో తీవ్ర విమర్శలను ఎదుర్కొంటోంది. ఇందిరా గాంధీ, 1969లో తొలిదశ తెలంగాణ ఉద్యమాన్ని, జై ఆంధ్ర ఉద్యమాన్ని అణచివేసిన నాయకురాలిగా చరిత్రలో నమోదైన వ్యక్తి. ఆమె హైదరాబాద్‌ను ఫ్రీ జోన్‌గా ప్రకటించడం ద్వారా తెలంగాణ ఆకాంక్షలకు వ్యతిరేకంగా వ్యవహరించినట్లు విమర్శకులు ఆరోపిస్తున్నారు. ఈ చారిత్రక నేపథ్యం కారణంగా, ఇందిరా పేరును క్యాంటీన్లకు ఉపయోగించడం తెలంగాణ సెంటిమెంట్‌కు వ్యతిరేకమని బీఆర్ఎస్ వంటి విపక్షాలు వాదిస్తున్నాయి.బీఆర్ఎస్ నాయకురాలు కవిత, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం పేర్లు మార్చడంపై దృష్టి సారిస్తూ, తెలంగాణ సిద్ధాంతాలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. అన్నపూర్ణ అనే పేరు దేవతామూర్తిని సూచిస్తూ, పేదలకు ఆహారం అందించే ఉద్దేశానికి ప్రతీకగా ఉందని, ఇందిరా పేరు రాజకీయ కుటుంబాన్ని గుర్తు చేస్తుందని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ "గరీబీ హటావ్" నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన నాయకురాలిగా ఈ పేరు సముచితమని వాదిస్తున్నారు. క్యాంటీన్ల లక్ష్యం పేదలకు సరసమైన ధరల్లో ఆహారం అందించడమే కాబట్టి, ఇందిరా పేరు ఈ ఉద్దేశానికి తగినదని వారి భావన. అదనంగా, ఈ నిర్ణయం కాంగ్రెస్ పార్టీకి రాజకీయ లబ్ధిని చేకూర్చే ప్రయత్నంగా కనిపిస్తుంది.పేరు మార్పు కంటే, క్యాంటీన్ల నాణ్యత, సౌలభ్యం, విస్తరణపై దృష్టి సారించడం ద్వారా పేదలకు మరింత ప్రయోజనం చేకూరవచ్చు. ఇందిర పేరు చారిత్రక వివాదాలతో ముడిపడి ఉండటం వల్ల, స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించే పేరును ఎంచుకోవడం లేదా అన్నపూర్ణ వంటి తటస్థమైన పేరును కొనసాగించడం రాజకీయ వివాదాన్ని తగ్గించవచ్చు. ప్రభుత్వం ఈ క్యాంటీన్ల ద్వారా సేవలను మెరుగుపరచడంపై దృష్టి పెడితే, ప్రజల ఆదరణను పొందే అవకాశం ఉంది.

## ఇక మీసేవలో ఇసుక బుకింగ్

అదిలాబాద్, జూన్ 28, ఇసుక సరఫరా విధానంపై తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవా కేంద్రాల్లో బుకింగ్ చేసుకునే విధానాన్ని ప్రారంభించింది. వినియోగదారులు తమకు కావాల్సిన ఇసుకను నచ్చిన స్టాక్‌యార్డ్ నుంచి బుకింగ్ చేసుకోవచ్చు.రాష్ట్ర ప్రజలకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. మీసేవలో ఇసుక బుకింగ్ చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. అంటే ఇసుక అవసరం ఉన్న వాళ్లు? నేరుగా మీసేవ కేంద్రాలను సందర్శించవచ్చు. ప్రాథమిక వివరాలతో సులభంగా బుకింగ్ చేసుకోవచ్చు.ఈ కొత్త విధానం ద్వారా సులభంగా నమోదు చేసుకోవచ్చు. ప్రజలు వారి సమీపంలోని మీసేవ కేంద్రాన్ని సందర్శించాలి. మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఉండాలి. ఆ తర్వాత ఇతర వివరాలను ఎంట్రీ చేస్తారు. ఏ ప్రాంతానికి ఇసుక కావాలనే వివరాలను స్పష్టంగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో జిల్లా, మండలం, గ్రామం, ల్యాండ్ మార్క్ తో పాటు పిన్ కోడ్ వివరాలను నమోదు చేయాలి. వీటితో పాటు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజును చెల్లిస్తే బుకింగ్ ప్రాసెస్ పూర్తవుతుంది.ఈ ఆన్ లైన్ విధానంలో తమకు కావాల్సిన ఇసుకను నచ్చిన స్టాక్‌యార్డ్ నుంచి బుకింగ్ చేసుకోవచ్చు. ఏ వెహికల్ లో కావాలంటే అందులో తెప్పించుకోవచ్చు. మీసేవా బుకింగ్ ద్వారా ఇసుక సరఫరా విధానంలో మరింత పారదర్శకత కూడాపెరిగే అవకాశం ఉంది. ఎలాంటి అక్రమాలకు అవకాశం లేకుండా? ఖజానకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

## సైడు కాల్వలోకి దూసుకుపోయిన బస్సు ప్రయాణికులకు గాయాలు

అమరావతి : గుంటూరు జిల్లా పెద్దకాకాని సర్వీస్ రోడ్ లో బస్సు ప్రమాదం జరిగింది. సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న సైడ్ కాల్వలోకి ప్రేవేట్ ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లింది. ఘటనలో పలువురు యాత్రికులకు స్వల్ప గాయాలు అయ్యాయి, ఇద్దరి పరిస్థితి విషమంగా వుంది. డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమని ప్రయాణీకులు అంటున్నారు. యాత్రికులు రావుల పాలెం నుంచి అరుణాచలం వెళ్తున్నారు. క్షతగాత్రులను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెద్దకాకాని పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## తలరసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ఆకస్మిక తనిఖీ



పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరు పట్టణంలోని తలరసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో శనివారం ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు తనిఖీ చేశారు. హాస్టల్ వసతి గృహాల్లో గిరిజన విద్యార్థులు ఉంటున్న గదులను ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వర రాజు స్వయంగా చూసి చలించిపోయారు. పాఠశాలలో సుమారు 432 మంది గిరిజన విద్యార్థులు ఉన్నారని కానీ వారికి ఎటువంటి మౌలిక వసతి సదుపాయాలు లేవన్నారు. విద్యార్థులు ఉంటున్న గదులు చూస్తే పందులు కూడా అసహ్యించుకొని నిద్రపోవన్నారు. పూర్తిగా తలుపులు కిటికీలు లేక హాస్టల్ మొత్తం అధ్వాన్నంగా ఉందని, భవనం పూర్తిగా శిథిలదశకు చేరిందని అన్నారు. ప్రతి రోజు విద్యార్థులు నిద్రిస్తున్న సమయంలో భవనం పెచ్చులూడి పడుతుందన్నారు. జిల్లా అధికారులు రోజు ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారని కానీ లోపల విద్యార్థులు పడే బాధలు తెలుసుకోలేకపోవడం తీవ్ర విచారకరమన్నారు. ఇంత దారుణంగా జిల్లా కేంద్రంలోని ఓ గిరిజన సంక్షేమ వసతి గృహం పరిస్థితి ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. జిల్లా కేంద్రంలోని వసతి గృహం పరిస్థితి ఇలా ఉంటే మారుమూల ప్రాంతంలో గిరిజన సంక్షేమ వసతి గృహాల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. కాలం చెల్లిన భవనాల్లో విద్యార్థులను ఉంచటం సరైన పద్ధతి కాదన్నారు. విద్యార్థులకు ఏదైనా జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి విద్యాభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు పాఠశాలను తనిఖీ చేసిన సంగతి తెలుసుకున్న సంక్షేమ శాఖ డీడీ రజని పాఠశాలను సందర్శించారు. పాఠశాల మరమ్మతులకు గతంలోనే రూ. 75 లక్షల నిధులు మంజూరు అయిందని టెండర్లు పూర్తయిన తర్వాత ప్రారంభిస్తామని ఆమె ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే వెంట వైయస్ఆర్ సీపీ ఎస్టీ సెల్ పాడేరు నియోజకవర్గం అధ్యక్షుడు సరభ సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ మినుముల కన్నా పాత్రుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# యాంకర్ ఆత్మహత్య

హైదరాబాద్ ఒకప్పటి టీవీ9 న్యూస్ ప్రెజెంటర్, ప్రస్తుతం టీ న్యూస్ లో పనిచేస్తున్న స్వేచ్ఛ వోటార్కర్ (40)ఆత్మహత్య చేసుకుంది. చిక్కడపల్లి పోలీసు పరిధిలోని జవహర్ నగర్ లోని తన ఇంట్లో ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు ఆమె మృతదేహాన్ని గాంధీ మార్చురికి తరలించారు. మృతురాలి ఆమె తల్లి శ్రీదేవి తండ్రి తెలంగాణ శంకర్. స్వేచ్ఛకు పెళ్లయి ఒక కూతురు కుడా వుంది. విభేదాల కారణంగా భర్తతో విడిగా వుంటోంది.

## నా కూతురు చనిపోవడానికి కారణం అతనే: స్వేచ్ఛ తండ్రి

హైదరాబాద్ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్యకు పూర్ణచంద్రరావు అనే వ్యక్తి కారణమని స్వేచ్ఛ తండ్రి ఆరోపించాడు. భర్తతో విడిపోయాక స్వేచ్ఛ పూర్ణచంద్రరావుతో ఉంటోందన్నారు. స్వేచ్ఛ, పూర్ణచంద్రరావు మధ్య విబేధాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. పూర్ణతో కలిసి ఉండలేను నాన్న అని తనకి జూన్ 26న ఫోన్ చేసిందన్నారు. ఈ విషయంలోనే నా కూతురు మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుంది. నా కూతురు ఆత్మహత్యకు కారణమైన పూర్ణను కఠినంగా శిక్షించాలని తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు.

# తాటికల గ్రామంలో అమానుషం

## మహిళను వివస్త్రను చేసి..జననాంగంలో జీడిరసం పోసిన గ్రామస్తులు

హన్మకొండ వివస్త్రను చేసి.. జననాంగంలో జీడిపోసినా ఘటన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ధర్మసాగర్ మండలం తాటికల గ్రామంలో చోటుచేసుకుంది.హనుమకొండ జిల్లా ధర్మసా గర్ మండలం తాటికాయల గ్రామంలో ఐదు రోజుల కిందట జరిగిన ఓ అమానవీయ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివాహేతర సంబంధం కొనసాగిస్తోందం టూ కొందరు వ్యక్తులు ఓ వివాహితను వివస్త్రను చేసి జననాంగంలో జీడిరసం పోసి విచక్షణారహితంగా దాడి చేశారు. విశ్వసనీయంగా తెలిసిన సమాచారం ప్రకా రం.. తాటికాయల గ్రామానికి చెందిన ఓ యువతిని పదేళ్ల క్రితం ములుగు మండలం బోలోనిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. వారికి ముగ్గురు పిల్లలు. అయితే సమీప బంధువైన ఓ వివా హితతో అతను వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్నాడు. సుమారు పది రోజులు ఆమెతో కలిసి గ్రామం విడిచి వెళ్లిపోయాడు. దీంతో అతని భార్య స్వగ్రామమైన తాటి కాయలకు వచ్చి తల్లిదండ్రులకు విషయం చెప్పింది. దీంతో వారు ఆ ఇద్దరినీ వెతికి పట్టుకొని ఐదు రోజుల క్రితం తాటికాయల గ్రామానికి తీసుకువచ్చి విచక్షణారహితంగా దాడి చేశారు. ఇద్దరికీ గుండు గీయించారు. ఆ మహిళను ఓ మంచానికి కట్టేసి వివస్త్రను చేసారు. జననాంగంపై జీడి రసం పోశారు. 'తప్పు చేశా ను.. క్షమించండి' అంటూ బాధిత మహిళ వేడుకున్నా వినకుండా దాడి చేశారు. జన నాంగంలోనుంచి తీవ్ర రక్తస్రావమవుతున్నా వదల్లేదు. ఆ తరువాత ఆ ఇద్దరినీ ఏం చేశారో ఇప్పటివరకు ఆచూకీ తెలియడం లేదు. ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్నా పోలీసులకు సమాచారం లేదని తెలిసింది. అసలు ఆ ఇద్దరూ ప్రాణాలతో ఉన్నారో, లేదో తెలియని పరిస్థితి నెలకొంది.

# మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) భేటీ

## క్రీడాభివృద్ధి లక్ష్యంగా మంత్రిఎంపీ భేటీ

విజయవాడ, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు మెరుగైన క్రీడా అవకాశాల కల్పనపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) మరియు ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) కార్యకలాపాల సమన్వయంపై విస్తృతంగా చర్చ జరిపారు. రాష్ట్రంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు గల అవకాశాలపై ఇద్దరు నేతలు సమాలోచించారు.

# కరీంనగర్ లో ట్రాఫిక్ రూల్స్ పై పోలీసుల నిఘా...

## అధిక శబ్దం వచ్చే 243 బైక్ ల సైలెన్సర్లను ద్వంసం చేసిన పోలీసులు

కరీంనగర్లో ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే వారిపై పోలీసులు కొరఢా ఝుళిపిస్తున్నారు. జరిమానా విధించడంతోపాటు కేసులు నమోదు చేసే పనిలో నిమగ్నమయ్యారు. కరీంనగర్ లో ట్రాఫిక్ రూల్స్ ను పకడ్బందీగా అమలు చేసే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. అధిక శబ్దంతో తిరిగే 243 బైకులను గుర్తించి సైలెన్సర్లను తొలగించి రోడ్డు రోలర్ తో ధ్వంసం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాహనదారులపై జరిమానాలు విధించడంతోపాటు కేసులు పెడతామని సిపి గౌస్ ఆలం హెచ్చరించారు. ఇకనుంచి కరీంనగర్ లో 750 సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్-సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ వంటి నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రయోగాత్మకంగా ఒక్కరోజు పరిశీలిస్తేనే 2500 బైక్ లు వాహనాలు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించాయని తెలిపారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని సిపి గౌస్ ఆలం కోరారు.

# పివి ఆర్థిక సంస్కరణలు ఆదర్శనీయం

హైదరాబాద్ మాజీ ప్రధాని భారత రత్న పీవీ నరసింహారావు 104 వ జయంతి సందర్భంగా పీవీ జ్ఞానభూమి లో పీవీ కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. తరువాత ఉచిత ఐ స్క్రీనింగ్ క్యాంప్ ను ప్రారంభించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మాజీ భారత ప్రధాని పీవీ నరసింహారావు 104 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తున్న. వారు దేశానికి అనేక సంస్కరణలు చేశారు. మానవ వనరులకు సంబంధించిన విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తెచ్చారు.. నవోదయాలు, గురుకులాలు తెచ్చారు.. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చారని అన్నారు.

దేశం తన కాళ్ళ మీద తను నిలబడేలా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగర లో జన్మించారు. వంగర లో స్మృతి వనం పూర్తి చేసే కార్యాచరణ తీసుకున్నాం. వచ్చే జయంతి వరకు మెమోరియల్ సెంటర్ మ్యూజియం తో పాటు అన్ని బాగుండేలా ఏర్పాటు చేస్తాం. మా గురువు చొక్కారావు కి అత్యంత సన్నిహితంగా ఉండేవారు. యువత కు పీవీ నరసింహారావు జయంతి స్ఫూర్తి..కింది స్థాయి నుండి ప్రధాని వరకు ఎదిగిన ఒదిగిన వ్యక్తి పీవీ నరసింహారావు. ఆయన ఆర్థిక సంస్కరణలు ,విద్యా వ్యవస్థలో చేసిన మార్పులు ఆదర్శమని కొనియాడారు

# ఎమ్మెల్సీ కవితతో సీపీఐ రాజ్యసభ సభ్యుడు సందోష్ భేటీ

## తెలంగాణ జాగృతితో సాంస్కృతిక అంశాల్లో కలిసి పని చేస్తామని హామీ



హైదరాబాద్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కేరళకు చెందిన సీపీఐ రాజ్యసభ్యుడు సందోష్ కుమార్ భేటీ అయ్యారు. శనివారం ఉదయం బంజారాహిల్స్ లోని తన నివాసానికి వచ్చిన సందోష్ తో ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై చర్చించారు. సీపీఐకి చెందిన సాంస్కృతిక యువ కళావాహిని వివిధ దేశాల్లో తెలంగాణ జాగృతితో కలిసి సాహిత్య, సాంస్కృతిక అంశాల్లో పని చేస్తుందని సందోష్ తెలిపారు.

# హుస్నాబాద్ లో నలుగురు మంత్రుల పర్యటన

## నవ్వుల పాలు: మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**హుస్నాబాద్ బిఆర్ఎస్ హయాంలో తాము ప్రతిపాదనలు చేసి మంజూరూ చేసిన పనులకు శంకుస్థాపనలు చేయడం గొప్పనా**

**గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు 30 లక్షలు ఇప్పిస్తానని 19 లక్షలకు పరిమితం చేసింది ఎవరు?**

**గౌరవెల్లి ప్రాజెక్టుపై గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించింది ఎవరు.. కేసు వేసిన వ్యక్తి నేటి వరకు మంత్రికి ఎందుకు చిక్కడం లేదు.**

**కొత్తపల్లి, హుస్నాబాద్ నాలుగు లైన్ల రహదారికి మంజూరే రాలేదు**

గడచిన 10సంవత్సరాలలో హుస్నాబాద్ రూపు రేఖలను మార్చి 100% అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లిన బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడానికి, అభివృద్ధి పనుల పేరిట హుస్నాబాద్ కు వచ్చి, ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, అవాకులు చవాకులు పేల్చి, ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేక, నలుగురు మంత్రులు నవ్వుల పాలయ్యారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధ్వజమెత్తారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నలుగురు మంత్రుల పర్యటన కొత్త సీసాలో పాత సారాయిని పోసినట్లు, పేలవంగా చెప్పగా సాగిందని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపాదనలు పంపిన పనులకు మంజూరు వస్తే అట్టి మంజూరైన పనులకు శిలాఫలకం పెట్టుకొని అభివృద్ధి పేరిట శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ కపటనాటకానికి కేరాఫ్ అడ్రస్ గా చరిత్రలో నిలిచిపోతుందని ఎద్దేవ చేశారు. 2023 ఎన్నికల సమయంలో హుస్నాబాద్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీలు ఏ మాత్రం అమలు కాకపోగా అభివృద్ధి పేరిట మంత్రుల పర్యటనను పెట్టుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు 30 లక్షల రూపాయలు ఇప్పిస్తానని డాంబికాలు పలికిన పొన్నం ప్రభాకర్ మంత్రి అయ్యాక సైతం ఇచ్చిన హామీ అమలు చేయకుండా కేవలం 19 పరిహారం మాత్రమే అందించి నిర్వాసితుల జీవితాలతో పరిహాసమాడాలని మండిపడ్డారు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి కాకుండా నాడు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయించింది ఇప్పుడున్న ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ అని కేసు వేసిన సర్పంచ్ రాజిరెడ్డి అనే వ్యక్తి ఇప్పుడు ఇదే పొన్నం ప్రభాకర్ ను విమర్శిస్తూ మంత్రికి దొరకకుండా చిక్కకుండా తిరుగుతున్నాడని ఇది పొన్నం ప్రభాకర్ పని తీరని ఎద్దేవా చేశారు. కొత్తపల్లి చిగురుమామిడి హుస్నాబాద్ నాలుగు వరసల రహదారికి ఎలాంటి మందులు రాకపోగా మంజూరు చేయించామని గొప్పలు చెప్పి శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం తగదన్నారు ఇది హుస్నాబాద్ ప్రజలను మసిపూసి మారేడు కాయ చేయడమేనని విమర్శించారు ప్రస్తుతం ఉన్న రహదారి టిఆర్ఎస్ పార్టీ హయాంలోని నిర్మించినామన్నారు మెడికల్ కళాశాలనే రాలేదని పీజీ కాలేజీ పెట్టడం ఎలా సాధ్యమో మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలియాలని దుయ్యబట్టారు ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసం ఉంటున్న ఎమ్మెల్యే గెస్ట్ హౌస్ తోపాటు బాలికల జూనియర్ కళాశాల భవనం మాతా శిశు 100 పడకల ఆసుపత్రి గౌరవెల్లి ప్రాజెక్టు 90% వరకు పనులు పూర్తి చేశామని పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం ఎస్సీ ఎస్టీ గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించామని బీసీ మైనార్టీ గురుకులాలను హుస్నాబాద్ కు తీసుకొచ్చామని చెప్పారు ఇవన్నీ బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో ముఖ్యమంత్రి ఆనాడు కెసిఆర్ మంజూరు చేసినవి కాదా తాను ఎమ్మెల్యేగా తీసుకొచ్చినవి కాదా అని ప్రశ్నించారు కేవలం కొత్తగా తాను మంజూరు చేయించిన మాత శిశు ఆసుపత్రిలో అదనంగా 100 పడకల మంజూరు మాత్రమే పొన్నం ప్రభాకర్ తీసుకొచ్చాడని, నేడు ఇంజనీరింగ్ తరగతుల నిర్వహణకు తాము కట్టించిన పాలిటెక్నిక్ కళాశాల భవనమే గత్యైందన్నారు. సమీకృత కార్యాలయాల మినీ కలెక్టరేట్ తోపాటు ఏసీ?

# కరీంనగర్ జిల్లా బోర్నపల్లి లో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ...

## రోడ్లన్ని జలమయం... ఇబ్బంది పడ్డ స్థానికులు

కరీంనగర్ జిల్లా హుజరాబాద్ సమీపంలోని బోర్నపల్లిలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకై స్థానికులను ఆందోళన గురిచేసింది.

పైప్ లైన్ లిక్ అయి నీరంతా వృధాగా పోయింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వెంటనే స్థానికులు పైప్ లైన్ లీక్ అయిన విషయాన్ని సంబధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సకాలంలో స్పందించలేదు. హుజూరాబాద్ - సైదాపూర్ రోడ్డు పై భారీగా నీరు చేరి బోర్నపల్లిలో పలు ఇళ్లలో నీళ్ళు చేరాయి. రోడ్డుపై భారీగా నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాత్రిపూట పైప్ లైన్ లీక్ కావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రెండు గంటల తర్వాత సంబంధిత సిబ్బంది రావడంతో అప్పటికే రోడ్లన్నీ జలమయమై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాత్కాలిక మరమ్మతులు చేసి నీరు లీక్ కాకుండా చర్యలు చేపట్టారు.

# వనమహోత్సవ కార్యక్రమంలో లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలి

## సిద్దిపేట జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమ ముందస్తు కార్యచరణ

జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు

శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, గ్రామపంచాయతీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాలకు ఇచ్చిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ ద్వారా గుర్తించిన వివిధ ప్రాంతాల్లో ఫిట్టింగ్, ప్లాంటింగ్ చేయాలన్నారు. ప్లాంటింగ్ చేయగానే టీజీఎఫ్ఎంఎస్ సైట్ లో అప్లోడ్ చెయ్యాలి. సంరక్షణ బాధ్యతలు తీసుకున్న ఏజెన్సీలు సకాలంలో పర్టిలైజర్, నీటిని అందిస్తే మొక్కలు ఏపుగా పెరిగే ఆస్కారం ఉందని, పెట్టిన ప్రతి మొక్క బ్రతకాలని, అధికారులు తరచూ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. వేప, రావి, మర్రి, చింత, నేరేడు లాంటి మొక్కలు ఎక్కువ శాతం పెట్టాలని ప్రతి మండలం లో విఐపి ప్లాంటేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రాంతాలలో ఆయా మండల ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం చెయ్యాలని తెలిపారు. ఉద్యానవన శాఖలో 1335 ఎకరాల టార్గెట్ కి గాను ఇప్పటి వరకు 428 రైతులు 748 ఎకరాల్లో పలు రకాల తోటల పెంపకం కి ఐడెంటిఫై చేసినట్లు మిగతా టార్గెట్ సైతం ఆగస్టు లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈత, మునగ తోటకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని మామిడి, జామ, సీతాఫలం, నారింజ, కొబ్బరి తోటలు పెట్టాలని ఇదివరకు తోటల పెంపక రైతులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి తోటల పెంపకంపై రైతులను ప్రోత్సహించాలని తెలిపారు.

ఎన్ఆర్ఈజీఎస్ కూలీల శాతం పెంచాలని, నిర్మాణం చేపట్టిన సిసి రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు ఇంజనీరింగ్ అధికారులు తరచు పర్యవేక్షణ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తయ్యాలా చూడాలని అయినా పనులకు ఎస్టిమేట్ జనరేట్ చేసి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.

జిల్లా గ్రామపంచాయతీ శాఖ లో ముఖ్యంగా పన్ను వసూలు, మిషన్ భగీరథ తాగునీటి పైన దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. పన్ను వసూలు వేగవంతం చేయాలని ఆదేశించారూ. మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంకులు సకాలంలో తప్పనిసరిగా శుభ్రం చేయాలని ఎల్లప్పుడూ నీటి షాంపిల్స్ ని ల్యాబ్ కు పంపించాలని, నీరు శుభ్రంగా ఉంటే ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఎక్కువ శాతం అరికట్టవచ్చని, అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త, డ్రైనేజీలు పొంగడం లాంటిది ఉన్నట్లయితే వెంటనే చర్యలు తీసుకోవాలని, క్రమం తప్పకుండా శానిటేషన్ చేయాలని గ్రామపంచాయతీ అధికారులకు తెలిపారు. గ్రామపంచాయతీ ఎలక్షన్ లకు ముందస్తు ప్రిపరేషన్ లో ఉండాలన్నారు.

# దర్గాగా పార్క్ కబ్జా .రంగంలోకి హైడ్రా

## మూడు గంటల్లో పార్క్ ను కాపాడిన వైనం

మేడ్చల్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల లో సర్వే నెంబర్ 218, 214లో ఉన్న రుక్మిణి ఎస్టేట్స్ కు చెందిన పార్కు 1200 గజాలలో వుంది. దాంట్లో సగానికి పైగా కబ్జా అయిపోయింది. తప్పుడు పత్రాలతో కబ్జా చేసారని స్థానికుల ఆరోపణ. చ ఈ కబ్జాలు తొలగించాలని కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన జరిగింది, అటునుంచి నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కలసి ఇదే విషయాన్ని ఫిర్యాదు చేసారు.అయన వెంటనే జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఫోన్ చేసి ఆక్రమణలు తొలగించాలని సూచించారు. మున్సిపల్ సిబ్బందితో కలసి రంగంలోకి దిని హైడ్రా గి ఆక్రమణలను తొలగించింది. పిర్యాదు అందిన మూడు గంటల్లో కూల్చివేతలు జరగడంలో స్థానికులు సంబరపడ్డారు.

### ఇయ్యాల్టి నుంచి తరాశ్ జ్యూయలరీ ఎగ్జిబిషన్

హైదరాబాద్ జ్యూయలరీ బ్రాండ్ ది హౌస్ ఆఫ్ ఎంబీజే సంస్థ, రాజస్థాన్ పోల్కీ, వజ్రాభరణాలను ప్రదర్శించేందుకు "తరాశ్" పేరుతో ఈ రెండు రోజులు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ హోటల్లో ఎగ్జిబిషన్ ను నిర్వహించినట్లు తెలిపింది. రాబోయే వివాహ సీజన్ దృష్టిలో ఉంచుకుని, ప్రతి నగనూ ప్రత్యేకమైన డిజైన్తో, అత్యుత్తమ నైపు ణ్యంతో, మాణిక్యాలతో తయారు చేయించా మని ఎగ్జిబిషన్ నిర్వాహకులు గౌతమ్ సోని, అభిషేక్ సోని మీడియాకు తెలిపారు. తాము హైదరాబాద్లో గత 13 సంవత్సరాలుగా ప్రదర్శన నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

## కడప నగర ఎన్నికలపై కాంగ్రెస్ శ్రేణులు సిద్ధమవ్వాలి

## ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్ళీ తొలగిపోయింది..

**భారత మాజీ ప్రధాని, స్వర్గీయ పి.వి. నరసింహారావు 104 వ జయంతిని ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు ×ఎన్.డి. విజయజ్యోతి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు**



బద్వేలు ఉకడప నగరంలోని 50 వార్డులపై కాంగ్రెస్ పార్టీ విజయాన్ని సాధించి మేయర్ పదవిని కైవసం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి పిలుపునిచ్చారు. శనివారం ఆమె కడపలోని ఇందిరాభవన్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న కడప నగర వార్డు సభ్యుల పదవీ కాలం 13-03-2026తో ముగియనున్నట్లు తెలిపారు. ఇంకా సుమారు తొమ్మిది నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది కనుక కాంగ్రెస్ పార్టీ నేతలంతా ఇప్పటి నుండే నగర ఎన్నికలపై దృష్టి పెట్టాలని సూచించారు. వార్డుల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ, పార్టీ బలాన్ని పెంచే చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రతి వార్డులో కాంగ్రెస్ విజయాన్ని సాధించి కడప మేయర్ స్థానం కాంగ్రెస్ పార్టీకి దక్కేలా అన్ని శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు.

ఆర్ఎస్ఎస్ ముసుగు మళ్ళీ తొలగిపోయింది..

ఆర్.ఎస్.ఎస్. ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబోలె గురువారం ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ సామ్యవాదం(సోషలిస్ట్), లౌకిక వాదం (సెక్యులరిజం) అనే పదాలను తొలగించాలని కోరారు. బిజెపికి రాజ్యాంగం అవసరం లేదని మనుస్మృతి కావాలని విజయజ్యోతి మండిపడ్డారు. సంవిధానం వీరికి అసహనంగా ఉంటుంది, ఎందుకంటే అది సమానత్వం, లౌకికత్వం, న్యాయం గురించి మాట్లాడుతుంది. ఆర్ఎస్ఎస్-బీజేపీకి అవసరం ఉన్నది భారతీయ రాజ్యాంగం కాదు, మనుస్మృతి. వీరు బహుజనులు మరియు పేదల హక్కులను హరించి, వారిని మళ్లీ గులాములుగా మార్చాలనుకుంటున్నారు. సంవిధానం వంటి శక్తివంతమైన ఆయుధాన్ని వారి నుండి తిసుకోవడం వీరి అసలైన అజెండా. ఆర్ఎస్ఎస్ కలలు నిజం కావు ? మేము వారిని ఎప్పటికీ విజయవంతం కాకుండా అడ్డుకుంటాం. ప్రతి దేశభక్తుడు చివరి శ్వాస వరకు రాజ్యాంగాన్ని రక్షించేందుకు పోరాడతాడు.

భారత మాజీ ప్రధాని, గొప్ప రాజకీయ విద్యావేత్త పి.వి. నరసింహారావు

భారత మాజీ ప్రధాని, గొప్ప రాజకీయ విద్యావేత్త స్వర్గీయ పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి హాజరై, పి.వి.గారి చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ?1991 నుండి1997 వరకు 6 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీకి సేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున 20 సంవత్సరాలు శాసన సభ్యునిగా ,రాష్ట్ర మంత్రిగా,ముఖ్య మంత్రిగా సేవలందించారు. దక్షిణ భారతదేశం నుండి తొలి భారత ప్రధాని పీవీ. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న ఆర్థిక సంస్కరణలు దేశాభివృద్ధికి మలుపు తిప్పినవని, దేశ భద్రత, విదేశాంగ విధానాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. పార్టీలో పలు స్థాయిలలో పనిచేసిన నాయకులకు పి.వి.గారి జీవితం ప్రేరణగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు.

డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నీలం, రఫీ ఖాన్ స్టేట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి, సుశీల్ కుమార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మామిళ్ళ బాబు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు, ముబారక్, కడప నగర మైనార్టీ అధ్యక్షులు, శీలం గంగయ్య, సద్దాం, సిద్ధిక్, సయ్యద్ షామీర్ హుస్సేన్, యూసుఫ్, హమీద్, కరిముల్లా ఫజులుల్లా, పాలెం హరిప్రసాద్, పాలగిరి శివ, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కాదు. అన్నదాత దుఃఖీభవ

**సూపర్ సిక్స్ హామీలకు అన్నింటిలో కోతలే**

**43 లక్షల మంది రైతులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు**

**రాష్ట్రంలో బాబు,జగన్,పవన్ బీజేపీకి తొత్తులే**

**ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి**

కాకినాడ సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్. అన్నదాత సుఖీభవ పథకాన్ని దుఃఖీభవ చేస్తున్నారు. రాష్ట్రంలో 93 లక్షల మందికి పైగా రైతులు ఉన్నారు. అర్హత పేరుతో సగానికి సగం మంది రైతులకు కోత పెట్టారని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి విమర్శించారు. 47 లక్షల మందికే పథకం వర్తింప జేస్తారట. ఇది 43 లక్షల మంది మిగతా రైతులకు చేస్తున్న అన్యాయం. వడపోత పేరుతో తీవ్ర అన్యాయం జరుగుతుంది. సూపర్ సిక్స్ పథకాలకు కోత పెట్టడం ఏంటి ? హామీలు ఇచ్చే ముందు ఎందుకు కోత పెడతాం అని చెప్పలేదు ? - తల్లికి వందనం పథకం కింద కోతలే. 87 లక్షల మంది విద్యార్థులు ఉంటే..67 లక్షల మందికే ఇచ్చారని అన్నారు.

20 లక్షల మందికి మోసం చేశారు. మహాశక్తి పథకాన్ని మోసం చేశారు. ఎన్నికల ముందు 15 వందలు ఖ4 కింద లింక్ పెడతాం అని ఎందుకు చెప్పలేదు ? ఇంత వరకు మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు కాలేదు. ప్రజల పక్షాన వైకాపా చేసేది నిజమైన ఉద్యమం కాదు. జగన్ కి పనికి వచ్చే ఉద్యమాలు మాత్రమే తీసుకుంటారు . బీజేపీ మీద విమర్శ చేసే ఉద్యమాల జోలికి వెళ్ళరు . బీజేపీ మీద జగన్ ఈగ వాలనీయడు. కాంగ్రెస్ ఒక మహా సముద్రం . పిల్ల కాలువలు అన్ని సముద్రంలో కలవాల్సిందే. కాంగ్రెస్ లో సీనియర్లు ఎవరు కూడా నిరుత్సాహం గా లేరు. ఎటువంటి వర్గ పోరు లేదు. అందరికి కలుపుకొని పని చేస్తున్నాం. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరిస్తాం. రాష్ట్రానికి బీజేపీ తీవ్ర అన్యాయం చేస్తుంది. విభజన హామీలను విస్మరిస్తుంది. పోలవరం ప్రాజెక్ట్ కు అన్యాయం చేశారు. ఎత్తు తగ్గించి ప్రాజెక్ట్ ను వినాశనం చేస్తున్నారు. ప్రాజెక్ట్ 45 మీటర్ల ఎత్తులో కడితేనే ప్రయోజనం వుంటుందని అన్నారు.

41 మీటర్ల ఎత్తులో కడితే అది ప్రాజెక్ట్ కాదు..బ్యారేజ్ మాత్రమే. ఇంత అన్యాయం జరుగుతున్నా రాష్ట్ర ఎంపీలు పట్టించుకోవడం లేదు. బీజేపీకి బాబు,పవన్,జగన్ గులాం గిరి చేస్తున్నారు. రాజధాని కి నిధులు కేంద్రం ఇవ్వాలి. కానీ అప్పులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఇదెక్కడి అన్యాయం ? ఇంత మోసం జరుగుతుంటే కూటమి కట్టి బీజేపీ కి మద్దతు ఇవ్వడం దారుణం. రాష్ట్రానికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ తోనే విభజన హామీలు సాధ్యం. పోలవరం పూర్తి చేయాలి అంటే కాంగ్రెస్ రావాలి . రాజధాని కట్టాలి అంటే కాంగ్రెస్ రావాలి. పార్టీ బలోపేతం కోసమే జిల్లాల పర్యటనలు చేస్తున్నాం. ప్రజల పక్షాన పోరాటాలు ముమ్మరం చేస్తాం. ఈ రాష్ట్రంలో బీజేపీ నీ ఎదిరించే దమ్మున్నది ఒక్క కాంగ్రెస్ కి మాత్రమే. అధికార,ప్రతిపక్షాలు అన్ని బీజేపీ తొత్తులే. ప్రజల గురించి పోరాటం చేసేది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే నని అన్నారు.

## వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి పార్థసారథి

విశాఖపట్నం గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆయనకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, సహాయ కార్య నిర్వహణ అధికారులు ఆనందకుమార్, రమణమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు నాదస్వర వేదమంత్రా ల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా మంత్రి స్వామివారి కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. తదుపరి నాదస్వరలతో వేదమంత్రాల నడుమ బేడా మండపం ప్రదక్షిణ చేసి స్వామివారి అంతరాలయ దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం తీసుకున్నారు. ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి ఆనంద్ కుమార్ మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించి, ప్రసాదం అందజేశారు.

## ఆ పేరు మారిస్తే అందోళన కు దిగుతాం

### మాజీ మంత్రి తలసాని

హైదరాబాద్ జంట నగరాలకు ఎంతో మంది వస్తుంటారు. అలాంటి వారికి కడుపునిండా అన్నం పెట్టాలని అన్నపూర్ణ క్యాంటీన్ ల పథకం కేసీఆర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.అన్నపూర్ణ పేరు మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. పేరు మార్చాలని ఉదేశ్యం ఉంటే జీహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ప్రజలకు ఇచ్చింది. 6 గ్యారెంటీలకు నచ్చిన పేరు పెట్టుకోండి..మాకు అభ్యంతరం లేదు. అన్నపూర్ణ పేరు మార్పు మంచి పద్దతి కాదు. ఆరోగ్య శ్రీ తెచ్చిన రాజశేఖర్ రెడ్డి పేరే మేము కొనసాగించడం జరిగింది. అన్నపూర్ణ అనగానే అమ్మవారు గుర్తు వస్తారని అన్నారు.అన్నపూర్ణ పేరు మార్చాలని ప్రభుత్వానికి ఉద్దేశ్యం ఉంటే కౌన్సిల్ సమావేశంలో చర్చ పెట్టీ, ఓటింగ్ పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. ఈరోజు పిజేఆర్ ఫ్లై ఓవర్ ఓపెన్ చేస్తున్నారు.. మరి అది కట్టింది ఎవరు. తిమ్మిని బొమ్మిని చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటే. పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.

## వైకాపావి అసత్య ప్రచారాలు

తిరుపతి వైసిపి నాయకులు మాపై అసత్య ప్రచారాలు చేస్తూ తమ ఉనికిని కాపాడుకోవాలని ప్రయత్నంలో అభాస పాలవుతున్నారని తిరుపతి నగర డిప్యూటీ మేయర్ మునికృష్ణ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. తిరుపతిలో శుక్రవారం జరిగిన వైసిపి సభలో పెద్దిరామచంద్రారెడ్డి మరియు కరుణాకర్ రెడ్డి టిడిపి పార్టీ పై దుష్ప్రచారంశ్రీ చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదంటూ టిడిపి పార్టీ పై ఆరోపణల చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలులో ఉన్న వైసిపి నాయకులు గ్రహించలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## స్వేచ్ఛ వోటార్కర్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి కోమటి రెడ్డి

హైదరాబాద్ సీనియర్ మహిళా జర్నలిస్ట్, టీవీ యాంకర్ స్వేచ్ఛ వోటార్కర్ మరణం పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పని చేసిన స్వేచ్ఛఅకాల మరణం బాధాకరం అన్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకున్నారు. స్వేచ్ఛ కుటుంబానికి మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## సకాలంలో సహకార రుణాలు చెల్లించాలి



రాయచోటి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని కడప డిసిసి బ్యాంక్ డిప్యూటీ రిజిస్టర్, ప్రత్యేక విధుల అధికారి బి. గుర్రప్ప కోరారు. శనివారం సంబేపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో గుర్రప్ప ఆధ్వర్యంలో సహకార సంఘం అధికారులు ,సిబ్బంది మొక్కలు నాటారు. స్వచ్ఛ ఆంధ్ర మరియు అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గుర్రప్ప మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల అభ్యున్నతికి మార్గదర్శకాలుగా నిలవాలని సూచించారు .సహకార సంఘాల పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉండేలా చూడాల్సిన బాధ్యత సంఘాల అధికారులు, సభ్యులదేనని తెలిపారు. సహకార సంఘాల బలోపేతానికి సంఘ సభ్యులు, రైతులు, అధికారులు కృషి చేయాలని కోరారు. సహకార సంఘాలు రైతుల పరపతిని పెంచే బ్యాంకులని వివరించారు. రైతులు కూడా తీసుకున్న రుణాలను వెంటనే చెల్లించాలని సూచించారు. వాయిదాలు మీరిన బకాయిల పై సెక్షన్ 71 సదస్సు నిర్వహించి 22 కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కడప డిసిసి బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి. చంద్రశేఖర్, మేనేజర్ ఆంజనేయులు సంబేపల్లి సహకార సంఘం సీఈవో సాబ్ జాన్, సూపర్ వైజర్ ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సహకార సిబ్బంది సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కాలేజీలో జాబ్ మేళ పాల్గోన్న ఎమ్మెల్యే ముప్పిడి



కొవ్వూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అయన మాట్లాడుతూ... కొవ్వూరులో సంవత్సరకాలంలో మూడోసారి జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, దాదాపు ఇప్పటి వరకు 1200 మంది ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. ఈరోజు కొవ్వూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో దాదాపు 400 నుండి 500 మంది ఉద్యోగాలకు కలిగే అవకాశాలు ఉన్నాయని కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తుందని నిరుద్యోగులు అందరు కూడా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్పర్సన్ భావన టుమెన్ కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ , మాజీ చైర్ పర్సన్ చిన్ని మరియు జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు , బీజేపీ నాయకులు ఃఎ ముత్యాలరావు , ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మురళి , ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ పావని , లోకల్ కోఆర్డినేటర్ సస్య తదితరులు పాల్గొన్నారు.



## బంధువుల నుండి చట్టబద్ధమైన దత్తత: కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన రెండు కుటుంబాల్లోని పిల్లలు లేని వారు వారి బంధువులు, రక్తసంబంధీకుల నుండి చట్టబద్ధమైన దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దత్తత ఉత్తర్వులను దత్తత తల్లిదండ్రులకు అందజేశారు.కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. బంధువులు రక్తసంబంధీకుల నుండి దత్తత తీసుకోదలిస్తే జిల్లా పరిషత్ కార్యాలయం లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్, ఎల్.సి.పి.ఓ రాజు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు ఎల్లవేళలా వైకాపా అండ



రాయచోటి , కార్యకర్తలు ,నాయకులకు వైఎస్ఆర్ సిపి ఎల్లవేళలా తోడుంటుందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బెయిల్ పై విడుదల అయిన లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డిని లక్కిరెడ్డిపల్లె లోని ఆయన నివాసంలో మాజీ ఎంఎల్ఏ మోహన్ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ఎదుర్కొంటున్న ఏ కష్ట నష్టాలలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వారికి ఎల్లవేళలా తోడుంటుందన్నారు.సమస్యలు ఎదురైనప్పుడు పరిష్కారమే లక్ష్యంగా ,ఒక కుటుంభంలాగా ఒకరికొకరం తోడుగా నిలుద్దామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గడికోట ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి జల్లా సుదర్శన్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.టపాసులు సంఘటన కేసులో లక్కిరెడ్డిపల్లి లో అక్రమంగా నమొదయిన 19 మంది వైఎస్ఆర్ సిపి నేతలకు శుక్రవారం విజయవాడ హైకోర్టు తో పాటు లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.కేసులో రిమాండ్ లో వున్న అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు, లక్కిరెడ్డిపల్లి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి గారితో పాటు మరో వ్యక్తి మండ్ల సుబ్బరాయుడు కి లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. వీరితోపాటు కేసులో ఉన్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి గారి తో పాటు 15 మందికి శుక్రవారం విజయవాడ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

అక్రమ కేసుల్లో భాగంగా ప్రభుత్వం అడ్డగోలుగా పోలీసులను వాడుకుని ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నీ అరెస్ట్ చేయడం తో కోర్ట్ బెయిల్ మంజూరు చేయడంతో ప్రజాక్షేత్రంలో న్యాయమే గెలిచిందని పలువురు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని,తప్పుడు కేసులు పెట్టీ భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం వారి చేతగానితనంగా అభివర్ణించారు.ప్రజలు కు ఇచ్చిన హామిలు నెరవేర్చడంలో దృష్టి సారించాలని యిలా తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని పలువురు వైఎస్ఆర్సీపీ నేతలు పేర్కొంటున్నారు.

# రూ. 20 లక్షల విలువైన 24 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## ఒకరు అరెస్టు
## రవాణాకు ఉపయోగించిన కారు స్వాధీనం
## రంగంపేట వద్ద సంఘటన




తిరుపతి రంగంపేట మార్గంలో అక్రమ రవాణా చేస్తున్న 24 ఎర్రచందనం దుంగలతో పాటు, వాటిని తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకుని, ఒకరిని టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆర్ ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ లింగాధర్ టీమ్ శుక్రవారం నుంచి భాకరాపేట సెక్షన్ నాగపట్ల బీటు పరిధిలో కూంబింగ్ చేపట్టారు. శనివారం తెల్లవారుజామున రంగంపేట - శ్రీనివాస మంగాపురం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా వేగంగా వచ్చిన ఒక కారు పోలీసులను చూసి కారు ఆపి ఒక వ్యక్తి దిగి పారి పోతుండగా అతనిని చుట్టుముట్టి అరెస్టు చేశారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. కారులో 24ఎర్రచందనం దుంగలు ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 20 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. దుంగలు సహా అరెస్టు అయిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీ శ్రీనివాస రెడ్డి అతనిని విచారించగా, ఎస్ ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్... తప్పుడు కథనాలంటూ దాడి

హైదరాబాద్, జూన్ 28 : హైదరాబాద్ జుబ్లిహిల్స్ లో ఉన్న మహా న్యూస్ టీవీ చానల్‌పై భారత రాష్ట్ర సమితికి చెందిన కార్యకర్తలు దాడి చేశారు. కేటీఆర్ కు వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో అభ్యంతరకర వార్తలు ప్రసారం చేస్తున్నారని బీఆర్ఎస్ కార్యకర్తలు ఆరోపించారు. ఆఫీసు ఎదురుగా ఉన్న కార్లతో పాటు .. కార్యాలయం లోపలుకు చొచ్చుకు వెళ్లి దాడి చేశారు. రిసెప్షన్ తో పాటు స్టూడియోను కూడా ధ్వంసం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు హఠాత్తుగా దాడితో ఉద్యోగులంతా భయాందోళనకు గురయ్యారు. ఫోన్ ట్యాపింగ్ అంశంలో కేటీఆర్ పై మహాన్యూస్ లో అభ్యంతరకర విషయాలు వస్తున్నాయని..తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్నారని ఈ దాడి చేసినట్లుగా ప్రకటించుకున్నారు. దాడి సమయంలో మహా న్యూస్ స్టూడియోలో హీరో సూహాస్ ఉన్నారు తన కొత్త సినిమా ఉప్పుకప్పురంబు సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇంటర్వ్యూ ఇచ్చేందుకు వచ్చారు. దాడులతో ఆయన ఆందోళనకు గురయ్యారు. స్టూడియో ఎదురుగా ఉన్న ఆయన కారును కూడా బీఆర్ఎస్ కార్యకర్తలు ధ్వంసం చేసినట్లుగా తెలుస్తోంది. దాడి తర్వాత ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. దాడి చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పై మండిపడ్డారు. అంతకు ముందు ట్యాపింగ్ వ్యవహారంలో తనతోపాటు పార్టీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్న వారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరికలు జారీ చేశారు.

అబద్ధాలు అసత్యాలు దురుద్దేశపూర్వక ప్రచారాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. కొంతమంది వ్యక్తులు మీడియా ముసుగులో కావాలనే ఇలాంటి నీచమైన దుష్ప్రచారం చేస్తున్నారు. కావాలని కొన్ని మీడియా సంస్థలు మరియు కొంతమందితో జట్టు కట్టి ఒక ముఠాగా మారి చేస్తున్న దుష్ప్రచారంపై చట్టపరంగా తగిన సమాధానం చెబుతాము. గత కొన్ని నెలలుగా కొంతమంది విలేకరుల వేషం వేసుకున్న కొంతమంది మీడియా సంస్థల యజమానులు నా పైన వ్యక్తిగతంగా, మా బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. పదేపదే వీరు చేస్తున్న వ్యక్తిత్వ హననం వలన మా కుటుంబ సభ్యుల పైన తీవ్రమైన దుష్ప్రభావం చూపిస్తున్నాయన్నారు. మీడియా రూపంలో వీరు చేస్తున్న దాడులు నా శ్రేయోభిలాషులు, పార్టీ నాయకులను, పార్టీ శ్రేణులను బాధ కలిగిస్తున్నాయన్నారు. కేటీఆర్ ఇలాహెచ్చరికలు జారీ చేసిన కాసేపటికే మహా న్యూస్ పై కార్యకర్తలు దాడులు చేశారుఈ దాడి కేవలం ఒక భవనం మీద జరిగింది కాదని, ఇది నేరుగా పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడి అని బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ జర్నలిజం గురించి గొప్పగా మాట్లాడుతుందని, కానీ ఇప్పుడు ఏకంగా ఒక మీడియా కార్యాలయంపైకి తమ మనుషులను పంపి ధ్వంసం చేయించడం వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తోందని విమర్శించారు. "మీరు అధికారంలో ఉన్నప్పుడు మీ మద్దతుదారులు ఎంతోమందిపై సామాజిక మాధ్యమం వేదికగా అసత్య ప్రచారాలు చేశారు, దూషించారు. అప్పుడు మేము మీ ఇళ్ల మీదకు దాడులకు దిగామా?" అని ఆయన ప్రశ్నించారు.

ఇటీవల ఒక టీవీ యాంకర్ ఆత్మహత్య చేసుకున్న ఘటనలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరిపై ఆత్మహత్య ప్రేరణ ఆరోపణలు వచ్చాయి. ఈ కేసు నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీఆర్ఎస్ ఈ దాడికి పాల్పడిందని ఆయన ఆరోపించారు. తమపై ఉన్న ఆరోపణలను కప్పిపుచ్చుకోవడానికి, భయానక వాతావరణం సృష్టించి మీడియా గొంతు నొక్కాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఒకప్పుడు బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచిన మహా న్యూస్ ఛానెల్‌పైనే ఇప్పుడు దాడికి దిగడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.

నిజాన్ని ఆపలేరంటూ హెచ్చరిక

"మీరు కెమెరాలను పగలగొట్టగలరు కానీ నిజాన్ని కాదు. గొంతులను మూయించగలరు కానీ ప్రశ్నలను ఆపలేరు. ఒక ఛానెల్‌పై దాడి చేయగలరు కానీ జర్నలిజాన్ని అంతం చేయలేరు" అంటూ హెచ్చరించారు. ఇది కేవలం తప్పిదం మాత్రమే కాదని, చట్ట ప్రకారం నేరమని స్పష్టం చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సాక్షాత్కార వైభవోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



తిరుపతి,ఉత్తేజిత ప్రతినిధి, జూన్28 శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 30 నుండి జూలై 02 తేదీ వరకు మూడు రోజుల పాటు సాక్షాత్కార వైభవోత్సవాలు నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టారు. వాహనసేవల కోసం పెద్దశేష, హనుమంత, గరుడ వాహనాలను సిద్ధం చేశారు.

మొదటి రోజు 30వ తేదీ రాత్రి 7 గంటలకు పెద్దశేష వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. రెండో రోజు జూలై 01వ తేదీ హనుమంత వాహనంపై, మూడో రోజు జూలై 02వ తేదీ గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

జూలై 03న పార్వేట ఉత్సవం

జూలై 03వ తేదీన ఉదయం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర, అనంతరం ఉదయం 07 ? 11 గం.ల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 ? 02 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా జూన్ 30వ తేదీ నుండి జూలై 03వ తేదీ వరకు నిత్య కళ్యాణోత్సవం, తిరుప్పావడ సేవ, జూలై 01వ తేదీ స్వర్ణపుష్పార్చన, జూలై 02వ తేదీ అష్టోత్తర శతకలశాభిషేకం సేవలను రద్దు చేశారు.

# తిరుపతిలో ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి రెండు రోజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం : జిల్లా కలెక్టర్

## జిల్లా స్థాయి లోనే రెన్యువల్ , రీ రిజిస్ట్రేషన్ సేవలు: ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు



తిరుపతి,జిల్లా స్థాయిలో డాక్టర్ల రిజిస్ట్రేషన్ మరియు రీ రిజిస్ట్రేషన్ సేవలు శాశ్వత రిజిస్ట్రేషన్ కు తప్పు మిగిలిన అన్నీ రకాల సేవాల కోసం విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లాలోనే తిరుపతిలో ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి ఆద్వర్యంలో రెండు రోజుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని దీనిని జిల్లాలోని సీనియర్ వైద్యులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.

శనివారం ఉదయం స్థానిక ఎస్. వి. వైద్య కళాశాల సామాజిక విభాగం నందు ఆంధ్ర ప్రదేశ్ వైద్య మండలి ఆద్వర్యంలో డాక్టర్ల రిజిస్ట్రేషన్ మరియు రీ రిజిస్ట్రేషన్ సేవలు కోసం ఏర్పాటు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డా. దగ్గుమాటి శ్రీ హరి రావుతో కలసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో డాక్టర్ల రిజిస్ట్రేషన్ మరియు రీ రిజిస్ట్రేషన్ సేవలు శాశ్వత రిజిస్ట్రేషన్ కు తప్పు మిగిలిన అన్నీ రకాల సేవాల కోసం విజయవాడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మొదటిసారి జిల్లాల వద్దే అందించాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ వారు ప్రతి శనివారం, ఆదివారం మునుపటి జిల్లాల ఆధారంగా సేవలు అందించడం కోసం తీసుకున్న నిర్ణయం అభినదనీయం అని అన్నారు. ఈ యొక్క రిజిస్ట్రేషన్ తిరుపతిలో మొట్టమొదటిసారిగా ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. ఈ సేవలను జిల్లాలోని సీనియర్ వైద్యులు, వైద్యులు, వైద్య విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియకు మక్కువ చూపించడంతో ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు మొట్టమొదటిసారిగా ఇక్కడ ప్రారంభించడం రిజిస్ట్రేషన్ కొరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ వైద్య మండలి చైర్మన్ డా. దగ్గుమాటి శ్రీహరి రావు మాట్లాడుతూ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించేముందు మరియు తరువాత నేను 2025 మార్చి 23న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే 6మందిలో ఒకరిగా ఏపీఎంసీ సభ్యుడిగా నియమించబడ్డానని తెలిపారు. ఏప్రిల్ 1న ఏపీఎంసీ కార్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం క్యాంపస్, విజయవాడలో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశాను. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇదివరకే స్లాట్ యందు నమోదు చేసుకున్న వారికి వైద్యుల యొక్క డిగ్రీ రిజిస్ట్రేషన్, రీ-రిజిస్ట్రేషన్, మరియు రెన్యువల్స్, ఎన్ ఓ సి లు, జారీ చేయడం కోసం రాష్ట్రంలో ప్రతి శని, ఆదివారాలలో సేవలు అందించాలనే ఉద్దేశంతోలో భాగంగా నేడు రేపు తిరుపతిలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. సీనియర్ సిటిజెన్లు మరియు ఇతర డాక్టర్లు తమకు సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ సేవల కోసం విజయవాడ వరకు రావాలిసిన అవసరం ఉందని దీని ద్వారా ఇబ్బందులు ఎదుర్కునే వారని ఈ ఇబ్బందలు తగ్గించడం కోసం మెడికల్ కౌన్సిల్ ఆద్వర్యంలో జిల్లా స్థాయిలోనే రెన్యువల్ , రీ రెన్యువల్ తదితర సేవలు అందించడం కోసం పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. మే 7న ఎ.పి. మెడికల్ కౌన్సిల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించాను. గతంలో నేను 2014 నుండి 2019 వరకు సభ్యుడిగా మరియు వైస్ చైర్మన్ గా పనిచేశాను.

# పీవీ.. మనకు ఠీవీయే

హైదరాబాద్, జూన్ 28 ప్రధాని ఇందిరాగాంధీ తీసుకువచ్చిన భూ సంస్కరణలను ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అమలు చేసిన సంఘసంస్కర్త పివి నరసింహారావు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. నెక్లెస్ రోడ్ లోని పీవీ ఘాట్ వద్ద శనివారం ఆయన నివాళులు అర్పించిన అనంతరం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. మాజీ ప్రధాని, భారతరత్న, ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ మన రాష్ట్రంలో జన్మించడం అందరికీ గర్వకారణం అన్నారు.రాష్ట్రంలో మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానిగా ఆయన తీసుకువచ్చిన అనేక సంస్కరణలు సమాజానికి గొప్ప మేలు చేశాయి అన్నారు. అందరికీ ఒకే రకమైన విద్యాబోధన ఉండాలని ఈ దేశ మొట్టమొదటి మానవ వనరుల శాఖ మంత్రిగా ప్రజాస్వామ్య భావనకు పునాదులు వేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. పివి ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి దేశం ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో ఉందని, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ఆయన ఈ దేశ ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను గాడిలో పెట్టారని తెలిపారు.తాకట్టులో ఉన్న దేశ బంగారాన్ని విడిపించి ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో భారతదేశం ఒక బలమైన దేశంగా నిలబెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పాలన కాలంలో 24 లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేసాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలో పేదలకు పంపిణీ చేసిన భూములను గత 10 సంవత్సరాలు పరిపాలించిన వారు ధరణి పేరుతో రకరకాల ఇబ్బందులకు గురిచేసి పేదల భూములను అన్యాక్రాంతం చేశారని విమర్శించారు. నాడు పంచిన భూములను తిరిగి స్వాధీనం చేసుకొని పేదల అస్తిత్వాన్ని, హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని వివరించారు. పీవీ నరసింహారావు మార్గాన్ని ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ తూచా తప్పకుండా అమలు చేస్తుందని, ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.మాజీ ప్రధాన మంత్రి , భారతరత్న పి.వి.నరసింహారావు జయంతి సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడి గా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా తెలుగు వ్యక్తి అయిన పీవీ దేశానికి ఎనలేని సేవలను అందించారని రేవంత్ రెడ్డి కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి మట్టా రాగమయి ,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# సురక్షా 360 కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత

విజయవాడ సురక్షా 360 కార్యక్రమాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత శనివారం ప్రారంభించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిదిలోని ప్రతి ఆలయం, చర్చి, మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా సురక్ష డివైన్ ఏర్పాటు చేసారు. 28 స్టేషన్ అధికారులకు సురక్షా డివైన్ కిట్ అందజేసారు.మంత్రి మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం 321 గ్రామాలు, 20 మండలాలు, 4 మునిసిపాలిటీలు, ఒక నగరపాలక సంస్థ, 64 వార్డులు మొత్తం 1211 చ.కిలోమీటర్లు అంతా నిరంతర సి.సి.కెమెరాల పర్యవేక్షణలో సి.సి.కెమెరాల ఏర్పాటుకు సహకరించి అంధరికి ధన్యవాదాలు. సురక్షా 360 అనేది పోలిసింగ్ లో ఒక నూతన అధ్యాయం కొత్త ఒరవడి . ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ భద్రత అంటే కేవలం భరోసా కాదు నిరంతర పర్యవేక్షణ కూడా అందుకే మొదటి సారి నగరాల నుండి గ్రామాల వరకు 100 శాతం సి.సి.కెమెరాల కవరేజ్ విజయవంతంగా చేసిందని అన్నారు.

# వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యత

## -అధికారుల సహకారంతోనే సాధ్యమైంది

## అక్షరాస్యులకు మూల్యాంకనం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 28:** వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యతపై నూతన అక్షరాస్యులకు మూల్యాంకనం కార్యక్రమాన్ని శుక్రవారం కాసిపేట మండల కేంద్రంలోనీ ముత్యంపల్లి, ధర్మారావు పేట గ్రామపంచాయతీలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చాతరాజుల దుర్గాప్రసాద్ హాజరై ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి అజ్మీరా పురుషోత్తమ్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఈడి చాతరాజుల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గిరిజన మండలం అయిన కాశీపేట మండలాన్ని 100 రోజుల్లో 100 శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. అక్షరాస్యత కార్యక్రమంలో పాల్గొని అక్షరాస్యులుగా పరీక్ష రాయడం చాలా సంతోషమని అన్నారు. వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించి రాష్ట్రస్థాయిలో మంచిర్యాల జిల్లాకు పేరు తీసుకొచ్చారని ఆయన అభినందించారు. జిల్లా వయోజన విద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ కాసిపేట మండల యంత్రాంగం సహకారంతో వంద రోజుల్లో 100 శాతం అక్షరాస్యతను సాధించగలిగామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మండల గ్రామీణాభివృద్ధి, అంగన్వాడి, గ్రామ పంచాయతీ కార్యదర్శులను దేవాపూర్ సిమెంట్ యాజమాన్యంను ఆయన అభినందించారు. కాసిపేట మండలంలోని 22 గ్రామపంచాయతీలకు చెందిన 3462 మంది వయోజనులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ బోజన్న, ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, లీడ్ బ్యాంకు మేనేజర్ కె. తిరుపతి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణమూర్తి, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డి, ఏపిఎం వెంకటేష్, ఎంపీఈఓ షేక్ సఫ్దర్ అలీ, మండల డిఆర్పి బి. శాంకరి, లక్ష్మీనారాయణ, కొండు జనార్ధన్, అశోక్ రావు తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి కుటుంబానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరామర్శ



**పరకాల నియోజకవర్గ ప్రతినిధి (ప్రజా బలం) జూన్ 28 :** పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి తల్లి కట్కూరి సమ్మక్క మృతి చెందిన విషయం తెలిసి శనివారం టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య గారితో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు నాగారం లోని వారి ఇంటికి వెళ్లి సమ్మక్క పార్థిహదేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కట్కూరి దేవేందర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను వారు ఓదార్చి మనో ధైర్యం కల్పించారు.

## రోడ్డు త్రవ్వడం మళ్లీ వేయడంలో ఘనత వహించిన మణికొండ



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 28 జూన్ 2025** ఘనత వహించిన మణికొండ మున్సిపాలిటీ కౌన్సిల్ సమయంలో 13 డిసెంబర్ 2024 రోజున ఫ్రెండ్స్ కాలనీలో రోడ్డు వేయడానికి ప్రార్భోత్సవం గావించడం తూతూ మంత్రంగా నాసిరకంగా రోడ్డు వేయడం అది కాస్త నెలలు గడవక ముందే పాడవడం అట్టి రోడ్డును మళ్లీ త్రవ్వడం, కొత్తగా వేయడానికి పూనుకోవడం ప్రత్యేకతగా ఉన్నదని స్థానిక భారత రాష్ట్ర సమితి మణికొండ మునిసిపాలిటీ నాయకులు తెలుపుతూ గడిచిన 6 నెలల కాలంలో డ్రైనేజ్ కవర్ లు పాడైపోవడం తిరిగి కొత్తవి వేయడం రెండు మూడు పర్యాయములుగా అవుతున్నాయని స్థానికలు పిర్యాదు చేస్తున్నారు. ఈ



కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, బుద్ధోలు బాబు, మహేశ్వరం బాబు రావు, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, భాను చందర్, మాల్యాద్రి నాయుడు, బిట్లోగు రాజు, శ్రీనివాస చారి, గోరుకంటి విఠల్, బొడ్డు శ్రీధర్, రమణ మూర్తి, శేఖర్ తది తరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## - టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు

## - జిల్లా కలెక్టర్ కు టీడబ్ల్యూజేఎఫ్ నేతల వినతి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 28** జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసి అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం బాపురావు మాట్లాడారు. జిల్లాలో జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఓడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారన్నారని తెలిపారు. అద్దే ఇండ్లలో ఉంటూ దుర్భర జీవితాలు గడుపుతున్న జర్నలిస్టులు చాలామంది ఉన్నారని, జర్నలిస్టుల దయనీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ నివేషణ స్థలాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కరీంనగర్ జిల్లా కేంద్రం తో పాటు హుజురాబాద్ లో జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వెంటనే వారికి నిర్మాణ అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్ రావు, అధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య (ఇంచార్జి), జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ వెంకట్ రాజు, అతికం రాజశేఖర్, జిల్లా నాయకులు ఆర్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఘన సన్మానం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినందుకు చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మల్లాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడి కె. రామారావును, ఉపాధ్యాయులను జ్ఞాపకతో, మెడల్స్ తో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాఠశాలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు కూడా జ్ఞాపకతో పాటు మెడల్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ చెన్న మాధవుని రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యంత నిష్ఠాత్తులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేయడం వల్లనే పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నూటికి నూరు శాతం ఫలితం సాధించడం జరిగిందని ఆయన అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, బావి జీవితం ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామరాజు సతీమణి లక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయుడు శ్రీహరి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, చంద్ర, ఎం. ఎం. శ్రీనివాస్, ఆర్. జీవన్ సాయి, గంగ, విజయ మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తవ్వకాలపై వేములవాడ పట్టణ, టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు.

## 10 టిప్పర్లు,02 హిటాచి జెసిబి లు, ఒక కారు స్వాధీనం.

## నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవు.

## మట్టి త్రవ్వకాలు, రవాణా, నిలువలపై చట్ట ప్రకారం సంబంధిత శాఖ అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి. జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ పట్టణ పరిధిలోని కోడి ముంజ గ్రామ శివారులో గల రామప్ప ఆలయం నుండి నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వి తరలిస్తున్నరన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, జిల్లా టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్ ఆధ్వర్యంలో పోలీసులు సంయుక్తంగా దాడులు చేయగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా, 10 టిప్పర్లు,02 హిటాచి జెసిబి లు, ఒక కారు స్వాధీనం చేసుకొని స్టేషన్ తరలించి విచారణ అనంతరం ముగ్గురు వ్యక్తులు అయిన 1), ఉత్తమ్ కరుణాకర్,2), భువనగిరి మహేష్,3), లంబ ప్రశాంత్ లపై కేసు నమోదు చేయడం జరిగింది.

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మట్టి త్రవ్వకాలు జరిగిన, రవాణా చేసిన కేసులు తప్పవని, జిల్లాలో ఎక్కడైనా మట్టిని తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయాలంటే ముందస్తుగా సంబంధించిన శాఖ నుండి అనుమతి పొందాలని, లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా అక్రమంగా మట్టిని తరలించిన, త్రవ్వకాలు చేసిన, నిలువ చేసిన సమాచారం అందించాలని తెలిపారు.

## ఎం జె పి బాలుర డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 28 :** మహాత్మ జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (బాలురు)మంచిర్యాల 2025- 2026 విద్యా సంవత్సరానికి మంచిర్యాల లో గల మహాత్మ జ్యోతిబాపూలే(బాలుర)గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైనప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎం జె పి గురుకులాల సమన్వయకర్త సేరు శ్రీధర్,ప్రిన్సిపల్ డాక్టర్ బట్టు విజయకుమార్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ అర్హత పొందిన విద్యార్థులు జూన్ 27 నుంచి 30 వ తేదీ వరకు లక్షెట్టిపేట లోని మహాత్మా జ్యోతి బాపూలే కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.వివిధ కోర్సులలో ఉన్న ఖాళీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులకు ఉచిత భోజనం వసతితో పాటు యూనిఫామ్,టెక్స్ట్ బుక్,నోట్ పుస్తకాలు,షూస్,ట్రాక్ షూట్, బెడ్ షీట్స్అందజేస్తామని తెలిపారు.మరింత సమాచారం కోసం 9603705803, 9505520097 నెంబర్ల కు సంప్రదించాలన్నారు.

# కిష్టంపేటలో తేలు కాటుతో బాలిక మృతి.

**ఆర్.ఎం.పి వైద్యం వికటించడం తోనే బాలిక మృతి చెందిందని తల్లిదండ్రులు ఆవేదన.**

**అడిషనల్ ఎస్పీ ఏరియా ఆసుపత్రిలో బాలిక మృతదేహాన్ని పరిశీలించారు.**


**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లోని కిష్టంపేట గ్రామంలో వైద్యం విఫలమై ఓ 8 ఏళ్ల బాలిక మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. కిష్టంపేట గ్రామానికి చెందిన కూదురిక మహాళ (8) అనే బాలిక ఈనెల 19వ తేదీన తేలుకు కాటుకు గురి





అయినట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. బాలిక ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో తల్లిదండ్రులు ఆర్ఎంపీ డాక్టర్ సంజీవ్ ను ఫోన్ ద్వారా సంప్రదించగా, ఆర్ఎంపీ డాక్టర్ సంజీవ్ వెంటనే వచ్చి బాలికకు రెండు కాళ్లలో రెండు ఇంజక్షన్లు వేశారు. ఏమి కాదు త్వరలో నయం అవుతుంది అంటూ ఇంటికి వెళ్లిపోయినట్టు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అయితే మరుసటి రోజు ఉదయం మహాళ అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో డాక్టర్ సంజీవ్, సూచన మేరకు బాలికను వేములవాడలోని ఓ పిల్లల ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిస్థితిని గమనించి, నాడీ వ్యవస్థ బలహీనమైందని గుర్తించారు. వెంటనే మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించారు. ప్రతిమ ఆస్పత్రిలో మహాళ ను వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించినప్పటికీ, ఆరోగ్యం క్షీణించి శనివారం ఉదయం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య వేములవాడలో బాలిక మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆయన వెంట సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ ఉన్నారు. ఆర్ఎంపీ డాక్టర్ నిర్లక్ష్యమే బాలిక మృతికి కారణమా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# భారత మాజీ ప్రధాని పివికి ఘన నివాళులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సరళీ కృత విధానాలతో ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించి, నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు శత జయంతిని పురస్కరించుకొని ఆయన చేసిన సేవలనుస్మరించుకుంటూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్ ఘనంగా నివాళులు అర్పించారు.

ఆర్థిక సంస్కరణలకు ఊతమిచ్చి భారతదేశంలో అన్ని రంగాలలో ప్రగతి పథంలో నడిపించి, విప్లవాత్మక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత మన తెలంగాణ ముద్దుబిడ్డ స్వర్గీయ పీవీ నరసింహారావుకు దక్కుతుందని పొలాస నరేందర్ ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

# వేములవాడ అర్బన్ మండల బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శనివారం రోజున వేములవాడ అర్బన్ మండలం సంకేపల్లి, ఆరేపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, ప్రతి కార్యకర్త గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని, కార్యకర్తలకు అండగా వేములవాడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటారని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ అర్బన్ సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, వేములవాడ అర్బన్ మాజీ జెడ్పీటిసి మేకల రవి, హరికృష్ణ, అభిమన్యు యాదవ్, మచ్చ బుచ్చయ్య, బండారి శ్రీనివాస్, గడ్డం నరేష్, మారలేని మల్లేశం, పెరుగు బాలయ్య, రెడ్డి వేణి పరశురాం, పెరుగు ఎల్లయ్య, నాగుల రామ్, పెరుగు పరుశురాం, జింక శ్రీధర్, మార వేణి మహేష్, పోచంపల్లి కనకరాజు, జింక నాగరాజు, జింక రమేష్, మారలేని గంగయ్య, మారవేణి మహేష్, నాంపల్లి నాగరాజు, పోచంపల్లి సతీష్, జెట్టి కనకరాజు, జింక అశోక్, జెట్టి అజయ్,, గుండె కార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి భావన పనులును పరిశీలించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 28 :** మంచిర్యాల నియోజకవర్గం లక్షెట్టిపేటలోని మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి భవన పనులను పరిశీలించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ...జూలై 3వ తేదీన ప్రారంభిస్తాం అనుకున్న ఆసుపత్రి అనివార్య కారణాల వల్లన జూలై 10వ తేదీన లేదా 12వ తేదీన ప్రారంభిస్తామని చెప్పారు.అనంతరం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలను సందర్శించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తాజా మాజీ ప్రజాప్రతి నిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేయాలి.

**గ్రామాలలో ఉన్న కొంతమంది అసలు లబ్ధిదారులను రెచ్చగొట్టి, మండల కేంద్రాలకు తీసుకొచ్చి మాట్లాడించారు.**

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి.**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇల్లంతకుంట మండల ప్రజలకు ఒక నిజం తెలియాలి కాబట్టి ఈరోజు ఇక్కడ ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాని నిరుపేదలు చాలామంది ఉన్నారు వారి అందరికీ ఇల్లు కేటాయించాలి, మీరు ఇస్తామనే ఇందిరమ్మ ఇండ్లు పూర్తిస్థాయి నిరుపేదలకు అందడం లేదు, నిరుపేదలను వదిలి ఇండ్లు, భవంతులు, వ్యవసాయ స్థలాలు, ఉద్యోగాలు ఉన్నవారికి కూడా చాలామందికి అందించారు అలాంటి వారికి కాకుండా నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని రసమయి బాలకిషన్ ధర్నా చేపడితే అసలు విషయం బయటపడితే ఇబ్బంది అవుతుందని అని అక్కడ ధర్నా చేపట్టే ప్రాంతానికి కొంతమంది నాయకులు అల్లరి మూకలను వెనకేసుకుని వారి వ్యవహారం బయటకు రాకుండా అక్కడ బి ఆర్ ఎస్ పార్టీ ధర్నా చేయకుండా చేయాలని చూశారన్నారు. తర్వాత అక్కడ విజయవంతంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ చేపట్టిన ధర్నా విజయవంతం కావడంతో కంగుతిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మళ్లీ గ్రామాలలో ఉన్న కొంతమంది అసలు లబ్ధిదారులను రెచ్చగొట్టి మండల కేంద్రాలకు తీసుకువచ్చి మాట్లాడించారు. అసలు మేము మాట్లాడేది ఏమిటి,, మీరు చేస్తున్న ఈ పిచ్చి ప్రేలాపాలు ఏమిటి, మేము చెప్పింది మీ ఇందిరమ్మ కమిటీలను సొంత లాభాల కోసం చేసిన మోసం గురించి, అవినీతి గురించి మాట్లాడితే దానికి సమాధానం చెప్పకుండా లబ్ధిదారులను తీసుకొచ్చి వారితో మాట్లాడించి ఏదో చేయాలనుకున్నారు. మేము ఏం చెబుతున్నాం, మీరు చెప్పినట్లు నిరుపేదలు 40 మంది ఉన్నారు అంటే మిగతా వారందరూ నిరుపేదల కానట్లేనా, ఇల్లంతకుంట మండలంలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లలో జరిగిన పొరపాటు గురించే మాట్లాడుతున్న గ్రామాల వారీగా ఇంకా మిగిలిన నిరుపేదలు చాలామంది ఉన్నారు. వారికి ఎందుకు ఇండ్లు ఇవ్వడం లేదు అని అడుగుతున్నాం. దానికి సమాధానం చెప్పండి అంటే ఓ 40 మంది లబ్ధిదారులకు తీసుకొచ్చారు. మా పార్టీ నుండి వెళ్లి నాయకులు మాట్లాడుతూ గతంలో ఇల్లు ఇవ్వలేదు అంటున్నారు కదా, ఇల్లంతకుంట మండలంలో పొత్తూరు, కందికట్కూరు, ఓగులాపూర్, ఇల్లంతకుంట, పెద్ద లింగాపూర్ గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి ఏ పార్టీలతో సంబంధం లేకుండా అందజేసినం కదా, ఇంకా కొన్ని ఇవ్వాల్సి ఉండే ఇవ్వలేకపోయాం, ఇల్లు పూర్తిగా ఇవ్వలేమని ప్రజలు మీరు ఇచ్చిన 420 దొంగ వాగ్దానాలు, 6 గ్యారంటీలు నమ్మి మీకు అధికారం ఇచ్చారు. అలాంటప్పుడు మీరు అర్హులైన వారందరికీ ఇవ్వాలి కదా అది ఇవ్వకుండా ప్రతిపక్షం ప్రశ్నిస్తే ఆ కార్యక్రమాలకు అడ్డుపడడం ఎందుకు, ఇల్లంతకుంట మండల కేంద్రంలో 40 మంది లబ్ధిదారులను తీసుకొచ్చి మాట్లాడించారు కదా నిజమైన అర్హత కలవారు ఎంతమంది, నిరుపేదలు ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారో బి ఆర్ ఎస్ పార్టీ తరఫున పిలుపునిచ్చి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి చూపించమంటారా. ఇక ముందైనా ఇలాంటి పిచ్చి కార్యక్రమాలు మానుకొని చేసిన పొరపాటు దిద్దుకుని అసలైన నిరుపేదలందరికీ మాత్రమే ఇండ్లు కేటాయించాలని లేనిపక్షంలో మండలంలో ఇల్లు లేని నిరుపేదల కుటుంబాల పక్షాన పోరాడి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేవరకు వారి వెంట ఉండి మండల బిఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తుందని ఈ పాత్రికేయ సమావేశ పూర్వకంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రైలర్ మాత్రమే సినిమా ముందు ముందు ఉంటుందని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఎండి సాదుల్, మాజీ ఎంపీటీసీలు గొట్టిపర్తి పరశురాములు, శ్రావణపల్లి వనజ - అనిల్, సీనియర్ నాయకులు రాగటి రమేష్, గుర్రం తిరుపతిరెడ్డి, బుర్ర దేవయ్య, రాగటి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువవుతున్న త్రిషమ్మ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 28 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా: గత అసెంబ్లీ ఎన్నికలలో, తండ్రికి తగ్గ తనయురాలుగా తండ్రి తో పాటు ఎన్నికల ప్రచారం చేసి అందోల్ నియోజకవర్గం యువత గుండెల్లో ఒక యువ నాయకురాలిగా ఎంతో పేరు అభిమానం సంపాదించుకుంది, అయితే వివాహమైనప్పటినుంచి, కొంతకాలంగా అందోల్ నియోజకవర్గ యువతకు అందుబాటులో లేకపోవడం కనీసం ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో, అందోల్ యువత కొంత నిరాశకు గురైన విషయం పాఠకులకు తెలిసిన విషయమే,అందోల్ నియోజకవర్గనికి ఇక త్రిషమ్మ దూరమైనట్లేనా, అనే శీర్షికన పేపర్లో కూడా వచ్చింది, అయితే అప్పుడు ఆందోల్ యువతకు ఎందుకు దూరంగా ఉందో, తెలియదు గాని, ప్రస్తుతం అయితే నియోజకవర్గంలో ఎప్పుడు ఎవరికి ఆపద వచ్చినా, నేను మీకు తోడుంటానని, ఆమె అందుబాటులో లేకపోయినా ఆపద వచ్చినవారికి తన కార్యకర్తలతో, ఆర్థిక సహాయం అందిస్తోంది, తాజాగా అందోల్ నియోజకవర్గం పుల్కల్, గ్రామానికి చెందిన, మణెమ్మ , అనారోగ్యం కారణంగా సంగారెడ్డి లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తనయురాలు , త్రిషమ్మ,వారిని పరామర్శించి, అన్ని విధాల నేను మీకు తోడుంటానని, హామీ ఇచ్చి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలియజేశారు, ఇప్పుడు త్రిషమ్మ, కార్యకర్తలకు అందుబాటులో ఉండడంతో అందోల్ నియోజకవర్గం యువత ఎంతో సంతోషిస్తున్నారు.....

## పంచాయతీ కార్యదర్శులకు గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై శిక్షణ

## జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 28 :** ప్రభుత్వ పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం, ప్రజా ఫిర్యాదులు,పెన్షన్ల మంత్రిత్వ శాఖ,డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సమాచార హక్కు-గ్రామసభ కోసం సామర్థ్య నిర్మాణంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ భాగస్వామ్యంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంచిర్యాల శిక్షణ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులకు 2 రోజులు శిక్షణ ఇవ్వడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు తెలిపారు. మెరుగైన స్థానిక పాలన కోసం,సమాచార హక్కు చట్టం,స్వచ్ఛందంగా సమాచారం వెల్లడించడం ద్వారా పారదర్శకత,గ్రామసభ బలోపేతం, మహిళా-స్నేహ పూర్వక గ్రామ పంచాయతీలను ప్రోత్సహించడం,మహిళా సాధికారత,బాలల సంరక్షణకు సంబంధిత ముఖ్యమై చట్టాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. 2 రోజుల శిక్షణలో సమాచార హక్కు చట్టం-2005, పంచాయతీ కార్యదర్శి పాత్ర,మహిళా గ్రామసభలు,మహిళా ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న సమస్యలపై తీసుకోవలసిన చర్యలు వంటి పలు అంశాలపై వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, రీసోర్స్ పర్సన్స్ ఎండి. అజ్మత్ అలీ,వి.శ్రీనివాస్,జి.శ్రీనివాస్,ఎస్.సతీష్ కూమార్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం ప్రభుత్వ కార్యాలయాలు అభివృద్ధికి ఆమడ దూరం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి, ( జూన్ 28 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: అందోల్ నియోజకవర్గం పరిధిలోని అల్లాదుర్గం మండల ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలకు, వెళ్లే దారేది అంటూ, వచ్చి పోయేవారు అడుగుతున్న వైనం ఇది, అల్లాదుర్గం తహసిల్దార్ కార్యాలయం, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం, పశు వైద్య కార్యాలయాలు ఒకే చోట ఉన్నాయి, ఇవి నిర్మించి 20 ఏళ్లు గడుస్తున్నా, అద్దె భవనాల్లో ఉన్నట్లు, చాలీచాలని దారులతో, కనీస సౌకర్యాలు కూడా లేక సతమతమవుతున్నామని, ఉద్యోగులు,వివిధ అవసరాల నిమిత్తం, వచ్చి పోయే మండల వాసులు,అంటున్నారు, ఈ కార్యాలయాలకు అవసరం నిమిత్తం వచ్చే ప్రజలకు దారి తెలియక ఇబ్బందులకు గురవుతున్న కొందరైతే, వారి వారి వాహనాలపై వచ్చే వారికి పార్కింగ్ స్థలం లేకపోవడంతో, ఇరకాటంగా ఉండడంతో, చాలా ఇబ్బందులు పడుతున్నట్లు వారు వాపోయారు, ఎదురుగా ఒక కారు వస్తే ఇంకో కారు వెళ్ల లేని పరిస్థితి దాపురించింది, అని వాపోతున్నారు, ప్రభుత్వ కార్యాలయాలకు జిల్లాస్థాయి ఉన్నత అధికారులు వచ్చే దారి సరిగా లేకపోతే, ప్రజా పాలన ఎట్లా కొనసాగుతుందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అల్లాదుర్గం మండల ప్రభుత్వ కార్యాలయాలు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, కార్యాలయ ఆవరణలో పట్టుమని పది కర్లు పట్టే స్థలం లేకపోవడం, ప్రజాపాలన అలసత్వమో,అధికారుల నిర్లక్ష్యమో,తెలియదు,కానీ కార్యాలయాలకు వచ్చి పోయే దారి సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు, ప్రభుత్వ సూచిక బోర్డునైన, రోడ్డు పక్కన ఏర్పాటు చేయాలని ప్రజలు అంటున్నారు, ఇకనైనా సంబంధిత అధికారులు,ప్రజా పాలకులు, నాయకులు స్పందించి, ఇక్కడ ఏర్పడ్డ ఇబ్బందులను తొలగించేందుకు, కృషి చేయాలని, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి, కనీస సౌకర్యాలు సమకూర్చాలని, మండల వాసులు కోరుతున్నారు...

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పి.వి జయంతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 28:**మందమర్రి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను మందమర్రి మార్కెట్ సంజయ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మొదట యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నూరు నియోజక యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ నీరటి వెంకటేష్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్ లు మాట్లాడుతూ పీవీ నరసింహారావు భారతరత్న అవార్డు గ్రహీత, తొలి తెలుగు ప్రధాని తెలంగాణ నుండి కూడా మొట్టమొదటి ప్రధాని మంత్రిగా సేవలందించిన బహుభాషా కోవిదుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రమేష్, చోటు, సూరజ్ కిరణ్, సతీష్, బాచి, చింటూ, శంకర్, రాజ్ కుమార్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# బోనాల పండుగను పురస్కరించుకొని శాంతి కమిటీ సమావేశం




**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 28 :** ఆషాఢం బోనాల జాతరకు ఆలయ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని తొట్టెల, ఫలహారం బండ్ల ఊరేగింపులలో ఎలాంటి అవంచానియా సంఘటనలు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై బాలానగర్ పోలీసులు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులతో శాంతి సమావేశం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ స%శీ%స్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బొనాల పండుగ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని అమ్మవారి స్ఫూర్తితో అందరూ శాంతియుతంగా బోనాల జాతరను జరుపకోవాలని ఏసీపీ నరేష్ రెడ్డి పేర్కొన్నారు.

ఆలయ కమిటీ సభ్యులకు నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు, ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. నిర్వాహకులు ప్రతిఒక్కరు మీసేవ ద్వారా తాగు అనుమతులు తీసుకోవాల్సిందిగా కోరారు.

మాదక ద్రవ్యాలకు అడ్డుకట్ట, మహిళల భద్రత, ట్రాఫిక్ సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఉండే నిర్వాహకులు తగిన సహకారం అందించాలన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించి శాంతి భద్రతలకు విగాథం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా పటేల్ రెడ్డి, హాజీ మియా, నర్సింహులు, పిఎస్ఐలు వెంకటేశం, వినోద్, ఏఎస్ఐ హనుమయ్య, ఇతర సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు, బోనాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థుల కొరకు మౌళిక సదుపాయాల కల్పన

## రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ అయేషా మస్రత్ ఖానం





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 28 :** ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ అయేషా మస్రత్ ఖానం అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సులేమాన్, టి.జి.ఎం.ఐ.డి.సి.ఈ.ఈ. నరసింహరావు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రభుత్వ వైద్య కళాశాలలలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలని,త్వరలో విద్యాబోధన కొరకు ప్రొఫెసర్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడంతో పాటు ఒప్పంద పద్ధతిన ఇతర పోస్టులలో సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని,జిల్లా కలెక్టర్ పరిధిలో ఉన్న పోస్టులను అవసరం ఉన్న మేరకు భర్తీ చేయాలని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో తలపెట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల,మాతా-శిశు కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రి భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని,వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు.అనంతరం జిల్లా కేంద్రంలో నిర్మాణం కొనసాగుతున్న మాతా-శిశు ఆసుపత్రి,ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించి వార్డులు,తరగతి గదులు, పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com